Saraswata Niketanam,
VETAPALEM

ఆంధ్రపత్రిక


సచిత్రవారపత్రిక



'నాగస్వరం'

31-12-47 ANDHRA PATRIKA ILLUSTRATED WEEKLY వెల 4 అణాలు


వార్తలు - విశేషాలు




మెట్టూరుడాంను గా॥ గాడ్గిల్‌గారు సందర్శించిన దృశ్యం




గా॥ గాడ్గిల్, భక్తవత్సలంగారలు పైకారాడాం మాడల్‌ను పరిశీలిస్తున్న దృశ్యం



సింగారాను గా॥ గాడ్గిల్‌గారు సందర్శించినప్పటి చిత్రం



నౌఖాలీ పరిస్థితుల పరిశీలనకై బయలుదేరిన మహాత్మాగాంధి వెంట ప్యారీలాల్, శ్రీమతి మీరాబెన్ లున్నారు



మదరాసురాష్ట్ర మోటారువర్కర్ల సమావేశము మద్రాసులో శ్రీ వి. వి. గిరిగారి అధ్యక్షతను జరిగినపుడు
సమావేశ సభ్యులందరూ కలిసి తీయించుకొన్న ఛాయాచిత్రం

ఆంధ్రపత్రిక

సంవత్సర చందా రు. 12-0-0
విడిప్రతిక అణాలు 0-4-0

ప్రతిబుధవారమున ప్రకటింపబడును

ఒరు లేయవి యొనరించిన నరవర! యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమధర్మ పథముల కెల్లన్. (మహాభారతము)

సంపుటము 40
సంచిక 16

Founder: K. NAGESWARA RAO.

సర్వజిత్తు సంవత్సర మార్గశీర్ష బహుళ చతుర్థి బుధవారము



మలబారులో మహాప్రసిద్ధుడై, యశఃకాయుడైన మహాకవి కుమారఆశాన్
సిద్ధహస్తులైన శ్రీ దేవీప్రసాదరాయ చౌదరిగారు (ప్రక్కన నిలుచున్నవారు) కాలికట్టులోని ఆశాన్ స్మారకసమితివారికై
తయారుచేసిన రూపప్రతిమ.



ఆంధ్రపత్రిక

1947-వ సం॥ డిసెంబరు నెల 31-వ తేది బుధవారము

రసజ్ఞత

మద్రాసు సంగీత పరిషత్తు, 21వ వార్షిక సభా ప్రారంభోపన్యాసములో శ్రీ శివగంగ రాజావారు, "శ్రోతలను మెప్పించాలనే భావంతో సంగీత కళావిశిష్టాన్నత్యాలను క్షీణింప చేయరాదని, సశాస్త్రీయమైన సంగీతముపై ప్రజలకు అభిరుచిని ఎక్కువ చేయ ప్రయత్నించుటయే సంగీతాభిమానులయు రసికులయు ముఖ్య ధర్మమని" సంగీత శాస్త్రజ్ఞుల బాధ్యతను సమయోచితముగ హెచ్చరించిరి.

"ఏ భూమీంద్రుని చూడబోయిన నీవే పద్యముం జెప్పి, నీవే భావమ్మును చెప్పికోవలయు" నని, మనకవి వృద్ధు డేనాడో వాపోవవలసి వచ్చినది. జీవనోపాధికి జరుగుబాటు కల్గినను, ప్రజ్ఞకు, రసజ్ఞతాభినందనము లేకపోయిన కళాకారులలో కళ వృద్ధి పొందుట కష్టము.

"కవితా మాధురి తా గ్రహించి, ఇది శ్లాఘ్యం బియ్య దశ్లాఘ్యంబు, విశేషంబిట నిర్వికేశ మిట మాధుర్య మ్మిట్లన్, వహ్వా రే కవిరాజా!"—యని రస విమర్శా పూర్వకమైన మెచ్చుకోలు పొందని నాడు, కళోపాసకునకు శాంతి మృగ్యము.

ఈనాడు ఆ రాజకీయ సాంఘిక వ్యవస్థలు జిరించి ప్రజా యుగమున మన మడుగు పెట్టితిమి. అనగా ఆనాడొక్కరిపై మంచికి చెడ్డకును నిలిచిన కళా పోషణాది బాధ్యతలు ప్రజలందరిపైనను సమముగ పడినది. ప్రవాసమూహము ఈ రసజ్ఞతలో మెట్లు మెట్లుగా పైకెగప్రాకి వచ్చినగాని కళలకు సమమైన పోషణ జరుగనేరదను మాట నిజమే. కాని ఈ ఆరోహణము ప్రజలందరికి సుగమము చేయగలుగు పని యంతయు కళోపాసకులపైననే నిలిచి యున్నది.

తంజావూరు ప్రభువులు సంగీత శాస్త్రము నధికముగా పోషించియుండుటచే, రాజానుమతం ప్రజ యన్నట్లు దాక్షిణాత్యులలో సంగీత రసజ్ఞత్వము కొంతమటుకు సార్వజనీనమైనది. ఆంధ్రుల కీనాడంతటి అదృష్టములేదు. కాన ఆంధ్రప్రజలో సంగీత రసజ్ఞత్వమును పెంపొందించు బాధ్యత మరియు గురుతరమై మన సంగీత విద్వాంసులపై నిలిచినది.

సంగీత రసజ్ఞత్వము ప్రతి మానవునికి జన్మసిద్ధమేనని కొంతకాక కొంతమైన అపోహ ప్రబలముగా గలదు. "శిశుర్వేత్తి" యను శ్లోకార్థమును చెప్పుకొని ప్రతివారు సంగీత రసజ్ఞత్వము కలదనుకొని మురిసిపోవుట గలదు. స్వరమాధుర్యమున హాయిని బొందగలుగు రసజ్ఞత్వమే, ఈ శిశుర్వేత్తి పశుర్వేత్తి యన్న రసజ్ఞత్వము. "నాకు సంగీతశాస్త్రం ఏతే తెలియదు గాని మంచి సంగీతమో చెడ్డ సంగీతమో చెప్పగలనని పెక్కురంటూ ఉంటారు. వారు చెప్పేది తమ యిష్టాయిష్టాల ధోరణి తప్ప "రసజ్ఞత్వము" గాదని శ్రీ శ్రీనివాసయ్యంగారు ఈ సంగీత సభలలోనే హెచ్చరించిరి. ఏలపాటలు, చెంచు పిల్లనగ్రోవులు తోలుబొమ్మలాట సంగీతములు, వీనిలోని గానరసము, ప్రకృతి సిద్ధమైన పరువుగలిగియుండినను, కేవలము స్వరమాధుర్యము పైననే యాధారపడియుండుటచే స్వరమాధుర్య విచక్షణామాత్ర రసజ్ఞత్వము కలవారికికూడా మనసున కింపుగలుగజేయును. నాగర అనాగర భేదము లేని, మానవ హృదయంగమమాత్రమైన, ప్రాథమిక స్థాయిలోనే సంగీతకళ నిల్చినప్పటి స్థితి యిది. కళ యీ స్థితిలోనే నిల్చిన అనిర్వచనీయమైన హృద్యమా నందము నిచ్చునది మాత్రముగానే నిల్చును గాని జాతి మనోవికాసమునకు ఆత్మోన్నతికి మార్గగామి గాజాలదు.

ఏ కళయైనను, ఈ పరిస్థితినుండి, నాగర స్థితిలోనికి వృద్ధి పొందవలెనన్న, దానికి సంబంధించిన మీమాంస విజ్ఞానము, ప్రజలందరిలోనూ మెట్టుమెట్టుగానైన పెరిగిన కాని ఆ కళకు వికాసము లేదు. ఇలా పెరగవలెనన్న, ప్రజలందరికీ ఆ కళతో పరిచయము గల్గు అవకాశము అవసరము. ఇది జరిగినగాని ప్రజా యుగమని చెప్పుకొనుటకు అర్హత యుండదు.

మద్రాసు పరిషత్తు 21 ఏళ్లనుండి కృషిచేయుచు, దాక్షిణాత్య సంగీత శాస్త్రమునకు దాక్షిణాత్య ప్రజలలో ఆదరాభిమానములు పెంపుజేసి, రసజ్ఞతను చాలవరకు పైకి తెచ్చినదని సభలో పలువురు చెప్పినమాటలు యథార్థము. తమ కన్నుల ముందర నిట్టి శాస్త్రపరిషత్తులు జరుగుచున్న ప్రజలుకూడ కళా రసజ్ఞత్వములో తమవంతును, గ్రహించి శ్రుత పాండిత్యమునైన పెంపొందించుకొనుటకు వీలు కల్గును ఈ పరిషత్తులతో, తమ ప్రత్యేక శిష్యగణ ప్రోత్సాహముతో సంగీత పండితులే ఇట్టి శాస్త్రరసజ్ఞతా ప్రచారమునకు పూనుకొనుట చాల యవసరమైయున్నది.

జన సామాన్యము కొరకు శాస్త్రీయ స్వాతంత్ర్యమును క్షీణింప చేయరాదను మాట నిజమే. కాని మా సంగీతము మెచ్చుకోగల మనుష్యులే లేరు. కాకులలో కోయిలలవలె నున్నామని ప్రతి సంగీత శాస్త్రజ్ఞుడు నిరసనముతో ఈ ప్రజల కివి చాలవా అని బజారు పాటలు పాడుట, శాస్త్రమునకే కాక తన జాతినికూడ అవమాన మొనర్చుకొని నశించుట యగును.

సోమర్సెట్ మాఘమ్‌నుగురించి సమకాలిక గ్రంథకర్త యొకరిట్లనిరి. "ముందు ప్రజకేది త్వరగా నచ్చుతుందో ఆ పద్ధతిని మాఘమ్ మొదట రచనలు సాగించాడు. ఆ తర్వాత ప్రజ తనను విడక తప్పదని తెలుసుకొన్నాక, తన వెంట ప్రజను ముక్కుకు తాడు పోసినట్లులాక్కుపోయాడు."

ప్రప్రథమమున ప్రజా బాహుళ్యము పట్ల ప్రతి సంగీత శాస్త్రజ్ఞుడును ఈ సహన మనుసరించి, ప్రజలలో తగిన చైతన్యమును శాస్త్రాభిమానమును, కలిగింప ప్రయత్నింపవచ్చును. స్వర మాధుర్యముతో మొదలిడిన ప్రజల రసజ్ఞత్వమును, ఆ హాయి తొలగని స్థితులలోనే, ఉత్తమ సంగీతమునకు అలవాటు పడునంత విరివిగా పరిషత్తులను, సంగీత సభలను జరుపవలెను. సంగీత శాస్త్ర లక్షణ గ్రంథములపై గూడా ప్రజలకు ఆదరణాభిమానములు గల్గినగాని నిజమైన రసజ్ఞత ప్రజలలో కలుగదను సత్యమును ప్రజ మనస్సుకు నాటునట్లు చేయవలెను. అంతేగాని సంగీతమును కేవలము నియమ విరహితముగు గాలిపాటలగా చేయ నవసరము లేదు. ప్రతిభా సిద్ధమయిన కళాసృష్టి ఏ ఒక్కరిచేతనో అయివుండవచ్చును గాని, రసజ్ఞతకవశ్యకమైన లలితకళా శాస్త్ర పరిచయము, మీమాంస జ్ఞానము, బహుజనుల సొత్తుగానయినగాని, జాతి కభ్యుదయ ముండదు.

కాశ్మీర్ సమస్య

కాశ్మీరునుగురించి పాకిస్థాన్-భారత ప్రభుత్వ సంప్రదింపులు దాదాపు భగ్నమైనవి. దురాక్రమణదారులను తన ఆధిపత్యము మీదుగా పోకుండ నిలుపలేనని, పాకిస్థాన్ తెలిపినది. దురాక్రమణదారులను తరిమివేసి, శాంతి స్థాపించిన తరువాతగాని ప్లెబిసైటు మాట తలపెట్ట వీలులేదని భారతప్రభుత్వము స్పష్టము చేసినది. కాశ్మీరునుగురించి ఒప్పందము కుదరనిచో ఉభయ ప్రభుత్వముల సంబంధము తెగిపోవచ్చునని అనుకొనుచున్నారు. అంతేకాదు, ఈ మధ్య జరిగిన ఒడంబడికను అమలు జరుప భారతప్రభుత్వము తిరస్కరించవచ్చునని, ఇతర అంశములనుగురించి జరుపవలసిన రాయబారములకు ఇది నిరోధము కావచ్చునని ఊహింపబడుచున్నది. ఉభయులు ప్రత్యక్ష పోరాటమునకు దిగవచ్చుననుటకుకూడ వ్యాఖ్యాతలు సందేహించుట లేదు. తన ఆర్థిక దుస్థితివల్ల పాకిస్థాన్ పోరాటమునకు దిగ సాహసింపదు. అసలు అవసరము లేదు. పరోక్షముగానుండి ఇ వరకే యుద్ధమును సాగించుచున్నది. దురాక్రమణదారులు తన ప్రదేశము మీదుగా వెళ్లకుండ నిరోధించ అంగీకరింపక పోవుటచే ఈ యుద్ధము ఈ విధముగ సాగవలెననే కోరుచున్నదని వ్యక్తమగుచున్నది. వాస్తవమునకు కాశ్మీరులో దురాక్రమణదారులకు భారత సైన్యములకు జరుగుచున్న యుద్ధము. పాకిస్థాన్ భారతదేశముల యుద్ధమనే చెప్పవలసియున్నది. అందువల్ల ఉభయులకు ఎపుడో యుద్ధము రాగలదని అనుకొనవలసిన పనిలేదు. అది ఇదివరకే ఆరంభమై సాగుచున్నది. జమ్మూ పశ్చిమపంజాబు సరిహద్దున, సాయుధులైన వేలాది దురాక్రమణదారులు దండయాత్రకు సన్నద్ధులగుచున్నట్లు వార్తలు వచ్చినవి. వారు జమ్మూలో ప్రవేశించి, దోచుకొని పోవుచుండ పాకిస్థాన్ సరిహద్దు మీదుగా వారిని కాల్చుటకు, వెంబడించుటకు వీలులేని స్థితిలో భారత సైనికులున్నారు. ఇది దురాక్రమణదారులకు వీలుగ నున్నది. అయితే భారతప్రభుత్వము ఎంతకాలము ఈ స్థితిని సహించి ఊరకొనగలదు అని. పాకిస్థాన్ తన మరుగునుండి బయటపడు వరకు అని చెప్పవచ్చును. అప్పుడు భారత ప్రభుత్వమునకు పని తేలిక.


అలా బయటపడకపోయినను ఈలోపుగ భారత ప్రభుత్వము, మొన్నటి ఒప్పందప్రకారము వస్తుసామగ్రిని, సైన్యమును ఇవ్వకపోయిన పాకిస్థాన్ దిగిరాకతప్పదు. ఒడంబడిక ననుసరించి భారతదేశము వెంటనే రు. 50/- కోట్లు చెల్లించవలెనని పాకిస్థాన్ పత్రికలు తీవ్రప్రచారము చేసి, అదరగొట్టను ప్రకటించుచేదీనికి నిదర్శనము. అసలు కాశ్మీరు ఇదివరకే భారత యూనియన్‌లో చేరినదవి. ఇక దానిని మార్చుటకు వీలులేదని, సంస్థాన ప్రభుత్వ అధిపతి షేక్ అబ్దుల్లా జమ్మూలోని బహిరంగసభలో ఉద్ఘాటించెను. ఇక దాని ప్రసక్తి అక్కరలేనప్పుడు పాకిస్థాన్‌తో సంప్రదింపులు జరుప నవసరమే లేదు. పరిస్థితి తనకు మించి వచ్చినదని గ్రహించినమీదట కాశ్మీరు ఉభయులకు అవసరమైన ప్రాంతముగ పరిగణించవలసినదని పాకిస్థాన్ సూచించవచ్చును.

కళలు సార్వత్రిక సౌజన్యాభివృద్ధికరములు. దేశ, భాష, పరిమితుల కతీతములు. పరస్పర వైరుధ్యముల నంతరించుకొనుటకు చక్కని మార్గములు. మన యభివృద్ధికై సర్వ సంగీతశాస్త్రజ్ఞుల సహాయమును మన పండితులపేక్షించినను తప్పులేదు. నిజమైన కళాభిమానులగుచో వారును మనకు సంతోషముతో తోడ్పడగలరు. సర్వదేశములను స్నేహబంధములచే బంధించి, ప్రపంచము నేక కుటుంబముగా చేయగల సామర్థ్యము, నేటి ప్రపంచ విషయములలో లలితకళలకొక్కవాటికి మాత్రమే గలదు.

నేటి ప్రపంచం:

విదేశమంత్రుల సమావేశ వైఫల్య విషమ ఫలితాలు

గ్రీస్‌లో కమ్యూనిస్టు పోషిత ప్రతిసర్కార్ ఏర్పాటు: చైనాలో అంతర్యుద్ధ ప్రజ్వలన



పండిత నెహ్రూతో సోవియట్ రాయబారి నోవికోవ్ సంప్రతింపులు.

అగ్రరాజ్య విదేశమంత్రుల సమావేశవైఫల్యంతో అగ్రరాజ్యాల విభేదాలు మరింత ప్రస్ఫుటమై ప్రపంచం రెండు కూటాలుగా విడిపోగల ప్రమాదము హెచ్చించనే చెప్పాలి. గతవారం అంతర్జాతీయ రాజకీయ రంగంలో జరిగిన సంఘటనలు ఈ మాటలలోని సత్యాన్ని రుజువుచేస్తున్నవి. గ్రీస్‌లో కమ్యూనిస్టుల ఆధ్వర్యాన నడుపబడుతున్న గొరిల్లా ఉద్యమం, ఒక ప్రతిసర్కారును ఏర్పరచటము, చైనా అంతర్యుద్ధంలో కమ్యూనిస్టుల ఉత్సాహం హెచ్చు పెరిగిపోవటము, చైనాకు సత్వర ఆర్థిక సహాయము చేయవలెనని అమెరికన్ ప్రజాప్రతినిధుల సభలలో రిపబ్లికన్ పక్షసభ్యులు పట్టుదలగా నుండటము అగ్రరాజ్య విదేశమంత్రుల సమావేశ వైఫల్యమువలన గల్గిన తక్షణ ఫలితములే నని చెప్పకతప్పదు. పర్షియా రాజకీయాలలో జరుగుచున్న మార్పులు, ఇండో-చైనా, ఇండోనీసియాలలో ఫ్రెంచి, డచ్ సామ్రాజ్యవాదులు వేస్తున్న క్రొత్త ఎత్తుగడలకు విదేశమంత్రుల సమావేశ వైఫల్యమునకు సంబంధము లేకపోలేదు.

చైనా అంతర్యుద్ధంలో కమ్యూనిస్టుల ఉత్సాహం..

చైనాలో కమ్యూనిస్టులకు, క్యూమింటాంగ్ పక్షము ఆధ్వర్యమున వ్యవహరిస్తున్న జాతీయ ప్రభుత్వమునకు దాదాపు గత 25 ఏండ్లనుండి ఎడతెగని పోరాటము జరుగుచునే యున్నది. ఈ అంతర్యుద్ధములో ఒకొక్కప్పుడొకొక్క పక్షము జయం సాధిస్తున్నట్లు కనబడటము, అతిత్వరలోనే పరిస్థితి తారుమారై పోవటం జరుగుటయు పరిపాటి అయిపోయింది. 1936 వ సం. లో కమ్యూనిస్టు తిరుగుబాటుదారులు సియాన్ వద్ద జనరలిస్సిమో చియాంగ్ కై షేక్‌ను బంధించేరు. చైనాపై అప్పటికి దండెత్తివున్న జపాన్‌ను, కమ్యూనిస్టులు, జాతీయ ప్రభుత్వము సంయుక్తముగా ఎదుర్కొనుటకు అప్పుడొక 'నోటిమాట' ఒడంబడిక కుదుర్చుకొనబడినది గాని, ఆ ఒడంబడిక ఎన్నడూ సాగా అమలు జరుగలేదు. జపాన్ పతనానంతరము పాత వైరుధ్యములు ప్రబల స్వరూపమున తిరిగి తల లెత్తినవి. అప్పటినుండి బాహాటముగ అంతర్యుద్ధము పెద్ద పెట్టున జరుగుచునే యున్నది. యుద్ధానంతర కాలములో కమ్యూనిస్టులు సాధించిన జయములు గణనీయమైనవి. 1937 వ సం. లో కమ్యూనిస్టుల ఆక్రమణ క్రింద ఉత్తర షెన్సీ రాష్ట్రంలో 80 వేల చదరపు మైళ్ల వైశాల్యంగల భూభాగము, 5 లక్షల ప్రజలు, 85 వేల సైన్యము వుండెను. 1944 వ సంవత్సరంలో కమ్యూనిస్టుల ఆక్రమణ క్రింద 3 లక్షల చదరపు మైళ్ల వైశాల్యంగల భూభాగము, 9 కోట్ల ప్రజలు, 3 కోట్ల సైన్యము వుండెను. ఈనాడు మంచూరియాలో ఐదింట నాలుగు భాగములు, జెహోల్, హోపె, షాన్సీ రాష్ట్రములలో అత్యధిక భాగములు, ఛహార్, హోనాన్, అన్హ్వీ, ఉత్తర కియాంగ్సూ రాష్ట్రములలో కొంత భాగములు కమ్యూనిస్టుల ఆక్రమణక్రింద నున్నవి. కమ్యూనిస్టుల క్రిందనున్న భూభాగములలో పరిపాలన కొంతవరకు బాగా జరుగుచున్నమాట వాస్తవమే. దక్షిణ షాంటుంగ్ రాష్ట్రములో ప్రభుత్వ సేనలు విజయము గాంచినవి. కాని, హోనాన్, అన్హ్వీ, హోపే రాష్ట్రములలో కమ్యూనిస్టులు కీలక ప్రదేశముల నాక్రమించుకొని, ఎదురుదాడులు సల్పుటకు సిద్ధపడుచున్నారు. మంచూరియాలో ప్రభుత్వ సేనలు అతి దైన్యావస్థలో నున్నవి. మంచూరియా భూభాగం అత్యధిక భాగం కమ్యూనిస్టుల వశంలో నున్నది. మంచూరియా రాజధానియగు ముక్డెన్ పట్టణముపైకి కమ్యూనిస్టులు ఉధృతముతో ఎత్తివస్తున్నారు. కొద్దికాలము క్రిందటనే ప్రభుత్వ సేనలు అతి కష్టముమీద ఆక్రమించుకొన గల్గిన కిరిన్ పట్టణము ఖాళీచేయవలసి వచ్చున్నది. మంచూరియా రంగంలో కమ్యూనిస్టులు 5, 6 లక్షల సైన్యమును సమాయత్తపరచియుంచి నట్లు తెలుస్తున్నది. చైనా ప్రభుత్వమును తాము పూర్తిగా ఓడించలేమని కమ్యూనిస్టులు గుర్తించినా, ఆర్థికముగా చైనా ప్రభుత్వము త్వరలోనే కూలిపోతుందనీ అప్పుడు తాము ఆక్రమించుకొనవచ్చునని వారు యోచించి వున్నారు. అగ్రరాజ్యాల మధ్య విభేదాలు పెరిగిపోయి, యుద్ధము తప్పనిది అయితే, తృతీయ సంగ్రామము మంచూరియాలో ప్రారంభమగునని కమ్యూనిస్టులు భావిస్తున్నారు. చైనాకమ్యూనిస్టులకు రష్యా ప్రత్యక్షముగా సహాయము చేయుటలేదని చెప్పుటకు వీలులేదు. చైనాకమ్యూనిస్టులకు రష్యా పూర్తిగా సహాయముచేస్తూ జాతీయ ప్రభుత్వం ఎంతోకాలము తట్టుకొనలేదు. అందువలననే చైనాకు అమెరికా సహాయము చేసి చైనాలో కమ్యూనిజం వ్యాప్తిని అరికట్ట వలసివస్తున్నది. అగ్రరాజ్యవిదేశమంత్రుల సమావేశం విఫలమైపోయినవెంటనే చైనాకు సత్వర ఆర్థిక సహాయము విషయమై అమెరికన్ రిపబ్లికన్ పక్షము అతిశ్రద్ధ కనపరుస్తున్నది. చైనా ప్రభుత్వమునకు అమెరికన్ సహాయము ఎల్లప్పుడూ లభిస్తూనే ఉన్నది కాని, ఆ సహాయము సకాలములో తగినంత లభించటంలేదు. ప్రెసిడెంట్ ట్రూమన్, ప్రత్యేక ప్రతినిధిగా చైనాలో పర్యటించివచ్చిన జనరల్ వెడ్‌మేయర్ చైనాకు సత్వరం సహాయం చేయవలెనని స్పష్టపరిచినారు. కాంగ్రెసు సంఘము కొంతకాలము క్రితమే సూచించి వేయబడినా, ఆ సంఘము తరఫున 2 కోట్ల 77 లక్షల డాలర్లు చైనాకు ఇప్పుడు ఇవ్వబడుచున్నవి. ఇదిగాక 1 కోటి 80 లక్షల డాలర్లు ఇప్పుడు ప్రత్యేకముగా యిచ్చుటకు నిర్ణయింపబడినది. జనవరి నెలలో అమెరికన్ శాసనసభలు సమావేశమైనప్పుడు 30 కోట్ల డాలర్ల ఋణం చైనాకు మంజూరు చేయబడును. ఈ మొత్తము నెలకు 2 కోట్ల 70 లక్షల డాలర్ల చొప్పున చైనాకు సరకు రూపంలో యివ్వబడును. ఈ అప్పుతో పాటు కొన్ని షరతులు కూడ అమెరికా పెట్టనున్నది. ఈ షరతులను గూర్చి ట్రూమన్ గాని, మార్షల్ గాని త్వరలోనే ఒక ప్రకటన చేయవచ్చును. చైనా పరిపాలనా యంత్రములో అవినీతిని రూపుమాపి, సమర్థ మొనరించవలెననీ, ప్రభుత్వములో ఇతర అభ్యుదయపక్షములకు కూడ స్థానం యివ్వవలెననీ, ప్రజాస్వామ్య సూత్రములు ఇతోధికముగా ఆదరింపబడవలెననీ, కొన్ని షరతు లుండవచ్చును. కాని చైనాలో కొన్ని వర్తక ప్రయోజనములు సాధింపదలచుచున్నదనీ, ఈ ప్రయోజనములను తేలికగా సాధించుటకే అమెరికా తాను చేయదలచిన సహాయము ఇంత ఆలస్యముగా చేస్తున్నదనీ తెలుస్తున్నది. అమెరికా వాస్తవముగా ప్రజాస్వామ్య పక్షపాతియే అయినచో ఇట్టి షరతులు పెట్టుకుండుట మంచిది.

చైనాలో నూతన రాజ్యాంగము అమలులోనికి వచ్చినది. ఈ రాజ్యాంగ చట్టము ప్రకారము ఏర్పరుపబడిన నూతన శాసనసభ మార్చి నెలలో సమావేశమగును. దేశమంతయూ కల్లోలముగా నుండుటవలన ఈ ఎన్నికలలో ఎక్కువమంది పాల్గొనుటకు అవకాశము లేకపోయినది. యీ నూతన రాజ్యాంగ చట్టములో ప్రజలకు కొన్ని హక్కులు యివ్వబడినవి. ఈ చట్టము మనము ఆశించునంత అభ్యుదయకరముగా లేకున్నను ఇప్పటి విధానముకన్నా చాల మెరుగని చెప్పక తప్పదు.

పర్షియా నూతన ప్రధాని......

పర్షియన్ రాజకీయ రంగంలో గత రెండు వారములనుండి ముఖ్యమైన మార్పులు జరుగుచున్నవి. రష్యాకు పూర్తిగా అనుకూలుడు గాక పోయినా, రష్యాతో సహకరించవలెనను ఘవాం సుల్తానే ప్రధానామాత్య పదవినుండి తొలగింపబడినాడు. ఆయనస్థానే ప్రధానిత్వం వహించిన ఫకీర్ హాక్మత్ కూడ మంత్రివర్గమును ఏర్పరచలేక తన ప్రధానిత్వమునకు రాజీనామా యివ్వవలసి వచ్చినది. 1945 వ సం. లో రెండు పర్యాయములు ప్రధానిగా పనిచేసిన డా. మహమ్మద్ హకీమీ యిప్పుడు ప్రధానమంత్రిగా నున్నారు. పర్షియాలో మంచి నూనె గనులున్నవి. ఆనూనె గనులు అగ్రరాజ్యములదృష్టి నాకర్షించుటతప్పదు కదా! ఈ నూనెగనుల మూలముననే పర్షియా అంతర్జాతీయ రాజకీయవిభేదాలకు కారణమౌతున్నది. ద్వితీయసంగ్రామము ప్రారంభము కాకపూర్వము వరకు పర్షియాలో నూనెబావులు త్రవ్వుటకు ఒక్క బ్రిటన్‌కే కొన్ని సౌకర్యములు ఇవ్వబడినవి. సంగ్రామకాలములో పర్షియాలో అక్షరాజ్యముల పలుకుబడి విస్తరిస్తున్నదను నెపముపై రష్యా కొంతభాగమును, అమెరికా, బ్రిటన్‌లు కొంతభాగమును ఆక్రమించుకున్నవి. రష్యా ఆక్రమణ క్రిందనున్న భాగములో మంచి నూనెగనులున్నవని కనుగొనబడినది. అందువలన ఆ ప్రాంతప్రజలలో రష్యా తీవ్రప్రచారము చేసి, వారు పర్షియన్ ప్రభుత్వముపట్ల అవిధేయతతో ప్రవర్తించునట్లు చేసినది. ఈ విషయమై ఐక్యరాజ్యసమితికి 1945 వ సం.లో డా. మహమ్మద్ హకీమీ ఫిర్యాదుకూడా చేసినాడు. తన ఆక్రమణలోవున్న భూభాగములో నూనెగనుల సౌకర్యములను సంపాదించుటకు అమెరికా కూడ ప్రయత్నింపకపోలేదు. అగ్రరాజ్యముల ఒడంబడిక ప్రకారము ఆక్రమణ సైన్యములు పర్షియా నుండి వైదొలగకముందే, రష్యన్ ఆక్రమణలో నున్న అజర్‌బైజాన్ రాష్ట్రప్రజలు తిరుగుబాటుచేసి, పర్షియన్ ప్రభుత్వమును త్రోసిరాజని, ప్రతిసర్కారును ఏర్పాటు చేసిరి. ఈ ప్రతిసర్కారుకు రష్యా ప్రోద్బలము, సహాయము లేకపోలేదు. రష్యన్ సేనలు అజర్‌బైజాన్‌నుండి వైదొలగకముందే రష్యన్లు ప్రధాని ఘవాం సుల్తానే మీద బలవంతపెట్టి తమకు ప్రత్యేకముగా నూనెగనుల సౌకర్యము లిచ్చునట్లు ఒక ఒడంబడిక చేసికొన్నారు. తరువాత కొన్నాళ్ళకు రష్యన్లు అజర్‌బైజాన్ ప్రతిసర్కారుకు సహాయము చేయుట విరమించుట, ఆ ప్రాంతము పర్షియన్ ప్రభుత్వముతో తిరిగి కలుపుకొనుట జరిగినది. పర్షియన్ ప్రధానితో తాము చేసుకున్న ఆ ఒడంబడికను పర్షియన్ శాసనసభచే ఆమోదింపజేయవలసిందని రష్యన్లు అప్పటినుండి పర్షియన్ ప్రభుత్వమును కోరుతునే వున్నారు; కాని ఆ ఒడంబడికలో నిర్ణయించిన గడువు పూర్తి యగుటచే యీ మధ్య కొంత గట్టిగాకూడా చేసినారు. ఆ ఒడంబడికను శాసనసభలో ఆమోదింప జేయవలెనని ప్రధాని ఘవం ఏమంత శ్రద్ధగా పనిచేయలేదు; పైగా తాను ఒత్తిడికిలోనై ఆ ఒడంబడికకు అంగీకరించితినని చెప్పినాడు. రష్యాకుగాని, అమెరికాకుగాని, మరే ఇతర దేశమునకుగాని నూనె సౌకర్యములు యివ్వకూడదని పర్షియన్ శాసనసభ ఈ మధ్యనే ఒక శాసనం చేసినది. దానితో రష్యన్ల ఆశలు నిరాశలై పోయినవి. కాని ప్రధాని ఘవం పరిస్థితి మాత్రము బాగుపడలేదు. ఘవం చాకచక్యము గలవాడే కాని రష్యాకు అనుకూలుడని శాసనసభ్యుల అభిప్రాయము. రష్యాకు అనుకూలముగా వున్నా లేకపోయినా, రష్యాతో సహకరించక తప్పదని ఘవం గుర్తించాడు. అది సరియైన విధానమే. కాని, ఘవం పార్టీలో చీలికలు ఏర్పడి ఘవంలో అవిశ్వాసం ప్రకటింపబడినందున ఆయన రాజీనామా నిచ్చినాడు. ఇదిగాక ఘవంపై ఇతర నేరారోపణలు కూడ వున్నవి. అందుచే అమెరికాకు ప్రయాణమై వెళ్ళనున్న ఆయనను అరెస్టు చేశారు. కాని ఆయన రహస్యంగా పారిపోయినట్లు తెలుస్తున్నది. ఘవం తరువాత ప్రధానిగా అదే పక్షమునకు చెందిన ఫకీర్ హాక్మత్ మంత్రివర్గము నేర్పరచలేక ఒక రోజు మాత్రమే అధికారములో నుండి రాజీనామా నిచ్చినాడు. అటు తరువాత డా. మహమ్మద్ హకీమీ శాసనసభలో అధికసంఖ్యాకుల విశ్వాసము పొంది ప్రధాని అయినాడు.

అమెరికాతో పర్షియా చేసుకున్న సైనిక ఒడంబడిక ఈ మధ్యనే ప్రకటింపబడినది. ఈ ఒడంబడిక ప్రకారం అమెరికన్ సైనికాధికారులు పర్షియన్ సేనలకు శిక్షణ నిస్తారు. ఈ ఒడంబడికను రద్దుచేయాలని పర్షియన్ శాసనసభ తీర్మానించినట్లు ఇంతలోనే వార్తలు వస్తున్నవి. అజర్‌బైజాన్ రాష్ట్రములో తిరిగి అశాంతి వ్యాపిస్తున్నట్లు కూడ వార్తలు వస్తున్నవి. అగ్రరాజ్యముల మధ్య విభేదాలు హెచ్చు పెరిగిన కొద్దీ పర్షియాను తమవైపునకే ఆకర్షించుకొనుటకు ఉభయపక్షములూ తీవ్రముగా ప్రయత్నించగలవు. పర్షియా ఆ ధాటిని తట్టుకోగలంత బలవత్తర దేశము కాకపోవటం వలన ఏదో ఒక పక్షమున చేరిపోక తప్పదు. ఇప్పటి పరిస్థితులను బట్టి అమెరికా వైపునకే పర్షియా మొగ్గుచున్నది.

దూరప్రాచ్యంలో సామ్రాజ్య వాదుల కుతంత్రాలు...

అగ్రరాజ్యముల మధ్య విభేదములు స్పష్టపడుచున్న కొద్దీ, డచ్, ఫ్రెంచి సామ్రాజ్య

[21 వ పేజీ చూడుడు]

నవల

నారాయణభట్టు

✽

శ్రీ నోరి నరసింహశాస్త్రి

31

వేపల్లెనుండి మోక్షము

సోమిదేవికి ప్రొద్దుపోవుటలేదు. తలచుకొనిన కొలదియు దిగులు హెచ్చసాగెను. బహుకాలముగా నుపాసించిన దుర్గాదేవి హృదయములో దృఢవాసము చేసికొనసాగెను. దుర్గాసప్తశతిలో ననేకమంత్రము లామెకు హృదయస్థలములు. మనస్సులో నిరంతర మామెకు నామంత్రానలోడన మేమనశ్శాంతి కూర్చుచుండెను.

ఆమెకు ద్విజులు దూరులైపోయినప్పటి నుండియు సరియగు తిథుల లెక్కపోయినది. చంద్రసంచారముచే హెచ్చుతగ్గుగా తిథు లూహించుచుండెను. వారగణన మాత్రము పోలేదు.

తెల్లవారినచో మంగళవారము! చంద్రసంచారమునుబట్టి యది త్రయోదశియో, చతుర్దశియో కావచ్చును. తెల్లవారుజామున సోమిదేవికి కృష్ణచతుర్దశియైయుండు నని స్ఫురణ కలిగెను. అది మహాపర్వ మగుటచే నామె వెంటనే దుర్గాస్మరణముతో శయ్యనుండి లేచినది. ప్రాతఃకృత్యములైన వెంటనే స్నాన మొనర్చి శుచిగా ధౌతవస్త్రము ధరించెను. ఆహారమున కిచ్చుచున్న యావునేతితో దీపారాధన చేసెను. నిజగురువులగు నారాయణభట్టారకుల ధ్యానించెను. గణపతిస్మరణ చేసెను. ఆ దీపశిఖయందు సర్వమంగలాదేవత నావాహన చేసెను. సంభవమైన ద్రవ్యములతో పూజచేసి తుదకు బంధమోక్షణమంత్రజపపరాయణ యయ్యెను. శుభమ యది చూచి శుచియై తల్లిని అనుకరించి జపపరాయణ యయ్యెను. ఉదయ మిట్లు పూజించి జపముచేసి లలితారహస్యనామస్తోత్ర పారాయణముతో సోమిదేవి ముగించెను. మరల మధ్యాహ్నమట్లే చేసెను. రాత్రివరకు నుపవసించి సాయంత్ర మట్లే చేసెను. శుభమయు పాలు త్రాగి యట్లే పూజించెను. ఆ రాత్రి సోమిదేవి హృదయమున నున్న భారమంతయు తీసివేసి నట్లయ్యెను. బంధమోక్షణమగువరకు నట్లే నిత్యమును ఉదయపూజ చేయ నిశ్చయించెను.

మరునాడమావాస్య! బుధవారము. సోమిదేవియు శుభమయు ఉదయపూజ పూర్తిచేసిరి. మధ్యాహ్నభోజన మయ్యెను. అంతట శుభమ దుగ్గవ్వను పలుకరింప బోయెను.

శుభమయా వ్రజాంగనతో ముగ్ధమోహనముగా ప్రసంగించుచుండెను. ఆగోపిక వివివిని చుట్టుప్రక్కల నెవ్వరు లేకుంట చూచి కన్నీళ్లు కార్చసాగెను.

"అవ్వా, కన్నీళ్లు కార్చుచుంటివి; తాత కొట్టినాడా?"

శుభమ యట్లనగానే దుగ్గవ్వ పట్టలేక బావురుమని యేడ్చుచు శుభమను దగ్గరకు తీసికొని కౌగలించుకొని మరిమరి ముద్దుపెట్టుకొనసాగెను. ఆమె ప్రేమబంధమునుండి మెల్లగా తప్పించుకొన యత్నించుచు శుభమ మరలమరల ప్రశ్నింపసాగెను.

వైశాఖపూర్ణిమకు నిన్నెక్కడో బలి యిత్తురటమ్మా! ఈ రాత్రియో, రేపటి రాత్రియో నిన్నిక్కడినుండి తీసికొనిపోదురటమ్మా!— నిన్నువదలి ఎట్లుండగలను తల్లీ!—ఇతరులకు ఈ సంగతి చెప్పినచో నా పెనిమిటియే నా పీకె నొక్కి పారవేయును, తల్లీ! ఎవరికి చెప్పవుగా అమ్మా!"

దుగ్గవ్వ యీమాటలు చెప్పగా నిబ్బరముగా విని వెళ్లి శుభమ అంతయు తల్లికి నివేదించెను. వెంటనే పెరుగు కావలెనను వంకతో సోమిదేవి దుగ్గవ్వ యొద్దకు పోయెను. ఆమెతో మంచిమాటలు చెప్పియేమి, ధనాశ పెట్టియేమి, దుగ్గవ్వను వశ మొనర్చుకొనెను.

ఆ రాత్రి జాము ప్రొద్దుపోయినసమయమున వారికి మార్గ చూపెదనని! పాఖటను దారిచూపెదననియు, వారివెంటనే తానుకూడ వచ్చి జీవితశేషము గడపెదననియు ఆ చీకటిలో ఆ అరణ్యప్రదేశములో మూడు క్రోశములదూరము నడిచి రాగలిగినచో నొక సంపన్న బ్రాహ్మణుని యింటికి చేర్తుననియు నాపై రాజభటుల సాహాయ్యము లభింపవచ్చుననియు దుగ్గవ్వ చెప్పెను. సోమిదేవి యందు కంగీకరించెను.

సోమిదేవిని శుభమను తెచ్చిన యందల మిన్నాళ్లును కనుపడలేదు. ఆ సాయంత్రమున కది మరల వారున్న సావడియొద్ద నుండెను. అది చూచి యీ రాత్రియే చోరుఖతమ్మ బయలుదేర దీయదలచినట్లు సోమిదేవి యూహించి దుగ్గవ్వకు తెలిపెను. ఆ సాయంత్రమునుండి సోమిదేవిని శుభమను పారిపోకుండ కనిపెట్టు కంతు దుగ్గవ్వ తనపై వేసికొనెను. అందుచే నామె యీ ప్రదేశము వదలలేదు.

అది అమావాస్యరాత్రి! పల్లెలోనుండి పాలు పెరుగు వచ్చెను. అందులో మాదక ద్రవ్యము లుండు నని సోమిదేవి పారబోసి రహస్యముగా దుగ్గవ్వచే పాలు తెప్పించుకొని శుభమతో నారగించెను. వారిద్దరు శయనించి నిద్ర నటించిరి. దుగ్గవ్వ జాగరూకురాలై రక్షణకువచ్చు నితరుల నిషేధించి వాకిట గొళ్లెము పెట్టి కూర్చుండెను. ఆమె భర్త పెద్దగొల్ల యైనందున నామె నెవ్వరు ప్రశ్నింపలేదు.

జామురాత్రి దాటినది. వేపల్లె పూర్తిగా మాటు మడిగినది. దుగ్గవ్వ బయటి గొళ్లెము నెమ్మదిగా తీసినది. వెంటనే సోమిదేవి దుర్గాస్మరణ చేయుచు శుభమతో కలిసి నిశ్శబ్దముగా లేచి దుగ్గవ్వను వెంటనంటెను.

అమావాస్యరాత్రి. అరణ్యమార్గము ముగ్గురు స్త్రీలు దొంగలపల్లెనుండి బయలుదేరుట. మరల వారి చేతులలో నెప్పుడు పడినను ప్రాణములపై నాశయుండదు. అంతియకాక, ఆ పల్లెకుతూర్పున సమీపమున పులిగడ్డ గలదు. పులిగడ్డ యొక కృష్ణలంక. అందు పులులు నివసించు నను ప్రతీతి కలదు. కొంతకాలమునుండి యందుండి పులి యొకటి కృష్ణపాయ దాటి వేపల్లె పరిసరారణ్యమున కారాడుచుండెను. అయినను ప్రాణములు బిగబట్టుకొని వారు ముగ్గురు సాగిపోయిరి.

ఆ యర్ధరాత్రమున సోమిదేవిని శుభమను అందలములో నెక్కించుకొని పోవుటకు వచ్చిరి. వారు పాలలో కలిపిన మందుచే నప్పటికి తల్లియు కూతును ఒడలు మరచియుందురని వారు నిశ్చయాభిప్రాయముతో నుండిరి. అట్లే యీ యందలమున దొంగలమ్మరి యొద్దకు బోయి యొడలు తెలియని సోమిదేవిని అక్కడనే వదలి శుభమను సులభముగా నిర్ణీతస్థానమును జేర్పవలెనని వారి యుద్దేశము.

వారు పోయి చూడగా వాకిట దుగ్గవ్వ లేదు. సావడికి గొళ్లెము తీసి యుండెను. లోపల సోమిదేవియు శుభమయు లేరు. వారికి ఆశ్చర్యమయ్యెను. వారెచ్చటికేని వెళ్లియుందురా? ఎట్లు? ఆ పాలు త్రావినవారు అంత శీఘ్రముగా లేవజాలరే! పాలు త్రావలేదేమో! అయినను వారు త్వరలో తిరిగివత్తురని కొంతతడవు నిరీక్షించిరి.

ఎంత తడవుకును వారు రాకపోగా వేపల్లె యంతయు వెదకిరి. ఎక్కడను కనపడలేదు. అంతట చుట్టుప్రక్కల పరిసరారణ్య మంతయు వెదకిరి. ఏమియు జాడ పొడకట్టలేదు.

ఆ రాత్రి జాము ప్రొద్దుపోయిన తర్వాత వేపల్లెకు దక్షిణభాగమున పెద్దపులి బొబ్బ వేసిన దని కొందరు చెప్పిరి. అప్పుడే ఆ వైపునుండియే భయపడిన వారి కేకలుకూడ స్పష్టముగా వింటి మని మరికొందరు చెప్పిరి. అవి స్త్రీలకంఠములను బోలియుండె నని యొక గొల్లపడుచు పలికెను.

అంతట వారు దివిటీలు వేసికొని బరిసెలు ఈటెలు ధరించి పులి బొబ్బవేసిన దిక్కుగా దూరముపోయి వెదకిరి. వెదుకగా వెదుకగా నొకచోట పులి యాహారము నెరవేసికొనిపోయిన గుర్తులు, మాంసము, నెత్తురను సమీపముననే నికపించెను. ఆ పులియడుగుల నెత్తురు జాడలను బట్టి కృష్ణవేణివైపు వెళ్లినట్లు స్పష్టపడెను. ఆ ముగ్గురు మాత్రము కనుపింపలేదు. వారి కళేబరములైనను కనుపింపలేదు. ఎన్ని పులులు వచ్చినవో!

ఆ ముగ్గురును మత్తు వదలకముందు ఆవలకు పోగా పులినోట పడియుందు రని వేతలందరు నేకగ్రీవముగా నిశ్చయించిరి. దుగ్గవ్వ పెనిమిటియే ఆ గంగిరెద్దులవాడు! అతడు పొందిన దుఃఖమునకు మేరలేదు. ఎక్కడివారమో వచ్చి యిక్కడచేరితిమి. ఒక్కకుమార్తెయు మరణించెను. ఇప్పుడు భార్యకూడ పులినోట బడెను. చేతులార భార్యదేహము మట్టిచేసికొనుటకైనను దొరకలే దని యాతడు మరిమరి విలపించెను. పట్టుబట్టలు పెట్టి యాదరించిన తల్లిని కూతును హరించిన తనకెట్లు శుభములు కలుగును! కులములో ఇక తనకు పెద్దరిక మెందుకు!

అతనితోపాటు వేపల్లెలో నందరు విలపించిరి. కొందరు గోపికలు మాత్రము సూచనగా నాతడు తలపెట్టిన ఈ దుర్మార్గము ఎరుగుదురు. వారు మాత్రము, "బ్రహ్మహత్య తలపెట్టినవానికి మేలెట్లు కలుగును!—ఇందుకల్ల మనకందర కేమి మూడగలదో గదా!" యని భయపడసాగిరి.

32

పండితవాదము

చీనాదేశమునుండి వచ్చినా నని సారంగధర సంఘారామములో విడిసి యొకానొక మహాపండితుడు వాదమునకు రమ్మని పత్రములు పండితులకు పంపి పట్టణమంతటను ప్రచురించెను గదా! ఆ పండితుని పేరు 'టయోలిక్' అతడు బుద్ధధర్మములో నిధి యని ప్రసిద్ధి నొందినవాడు. అతడు భరతఖండమునకు వచ్చి యప్పటికి మూడువందల సంవత్సరము లయ్యెనట. అంతకు పూర్వము అతనికి ఎన్నేళ్ళుండెనో ఎవరికిని తెలియదు. అట్టి ప్రశ్న లా మహానుభావు నెవ్వ రడుగుదురు? ఎవరైన నొకరు సాహసించి యడిగినను ఒక్క చిరునవ్వుతో మాత్రమె ప్రత్యుత్తర మిచ్చి యట్టివారిని నిర్వాక్కులగ జేయును.

భరతఖండమునకు వచ్చినప్పటి నుండియు నెన్నియో భారత భాష లభ్యసించి సమస్త శాస్త్రములు నేర్చి భరతదేశములోని పండితులకు మించిపోయె నని ప్రతీతి కలదు. అతడు భారతపండితులతో మూడు వందల సంవత్సరముల నుండి చేయుచున్న వాదములలో జయించిన జయపత్రములే అతడు ప్రధానముగా వెంట నుంచుకొను గ్రంథజాలములు. అందులో నెవ్వరు నెప్పుడు కని విని యెరుగని యనేకభరతపండితులయు ప్రభువులయు నామములును స్వహస్తలిఖితపత్రములును గలవు. సంస్కృత మాతనికి ధారాళముగా మాటాడ గలదు. ఉచ్చారణ కొంచెము క్రొత్తగా నుండును గాని త్వరలో నలవాటుపడినచో గ్రహించుకొనగలరు.

అట్టి మహాత్మునితో అథర్వణాచార్యులొక్కడే వాదించుట కంగీకరించి ప్రతిపత్రిక పంపియుండెను. అథర్వణుడు జైన సిద్ధాంతములను సూక్ష్మతరముగ స్యాద్వాదమును చక్కగా నవగతము చేసికొనెను. మరియు బౌద్ధుల ప్రధానవాదమగు క్షణికవాదమును దాని లోపములను సంపూర్ణముగా గ్రహించెను. పూర్వులు చేసిన పూర్వపక్షములే కాక స్వబుద్ధిచే నింకరి కొన్ని యూహించియు అవసరమునకు సిద్ధము చేసికొనియుంచెను. చదివిన చదువంతయు నిరంతరము నాతని జిహ్వాగ్రమున వశ్యమైయున్నందున మరల నతడు కోశములు తిరుగవేయవలసిన యవసరము లేదు. ఎవరైనను ఏదైన నెక్కడ నున్నదో అడిగినచో చూపుటకు కోశములలో పెట్టుకొనిన గుర్తులు మాత్రము ఒకసారి సరిచేసికొనెను.

కాని, చీనా పండితుడు కేవల పండితుడేకాక గొప్ప మంత్రసిద్ధుడు. అతనియెదుట వాదింప సమకట్టినవారిని తన మంత్రమహిమచే ముందు ముగ్ధులనుజేసి అసందర్భప్రలాపములు ప్రేలునట్లు చేయు ననియు నందుచే నతనికి జయము సులభసాధ్య మనియు పట్టణ మంతటను ప్రతీతి ప్రబలెను. అవసరమైనచో వాక్స్తంభనము చేయగలడట! లేనిచో నందరు మహాపండితుల నెట్లు జయించెను!

ఏమి చేయవలెను? రాజమహేంద్రవరము వచ్చిన వారములోపలనే అథర్వణాచార్యుల పేరు ఈ ప్రతిపత్రికచే పురమంతట మ్రోగిపోయెను. రాజసేవ చేయువారిలో కరణము లెక్కువభాగము జైనాభిమానులు. పెద్ద యుద్యోగులుగూడ జైనులే. పలువురు వైశ్యులును జైనాభిమానులు కలరు. పట్టణములో పలుకుబడి గలవారిలో జైనులు అనేకు లుండిరి. అందుచే అథర్వణుని కింతంత నరాని గౌరవము అకస్మాత్తుగా వచ్చినది.

బౌద్ధాభిమాను లెక్కువభాగము కాయకష్టముచే జీవించువారు, నిరక్షరులు. జైనులట్లుగాక అక్షరాస్యులు. అందుచే వారి కభిమానమెక్కువ. తుచ్ఛమగు నుపాసనల బలముగల యీ చీనావానితో వాదము పెట్టుకొనిన నేవి ప్రమాదము మన యథర్వణునకు సంభవించునో యని యాదరముకొలదియు భయపడి యది చెప్పసాగిరి.

అథర్వణాచార్యు లాలోచించెను. పూర్వచరిత్రలు పరిశీలించెను. బౌద్ధులకు, జైనులకు వివాదములు జరుగుట యిప్పటిదికాదు. బౌద్ధులెప్పుడును శివ యుపాసనచే జైన పండితులను బాధపెట్టుచుండిరి. పూర్వము కళింగదేశమున 'సంఘశ్రీ'యను బౌద్ధపండితుడు జైనాలయమున రథోత్సవ మాపించివైచెను. సంఘశ్రీని జైనపండితు లెందరో వాదమున నెదుర్కొని పరాస్తులైరి. అంతలో భట్టాకలంకు డక్కడికి వచ్చెను. ఆత డారునెలలు 'సంఘశ్రీ'తో నిరంతరము వాదించియు గెలువలేక పోయెను. అంతట నాతడు చక్రేశ్వరీ దేవిని ధ్యానించి పంచనమస్కార మంత్రము జపించెను. వెంటనే యామె సంఘశ్రీరహస్యము తెలిపెను. 'తెరలో కలశలో తారాదేవిని సంఘశ్రీ యావాహన చేసి యుండెను. తారాదేవియే యిన్నాళ్లు వాదముచేసెను. చెప్పినది మరల చెప్పుమన్న తారాదేవి మరల మాటాడదు." ఈ రహస్య మెరిగి మరునాడు భట్టాకలంకుడు మరల చెప్పుమనెను. తెరచాటున నిశ్శబ్దమయ్యెను. వెంటనే భట్టకలంకుడు ఆ తెర చించి తారాదేవిని ప్రతిష్ఠించిన కలశ తన్నివేసి సంఘశ్రీని పరాభవించినాడు. ఇట్లే పంచనమస్కారమంత్ర మెన్నియేని పర్యాయములు జైనులకు రక్షగా నుండి జయము చేకూర్చినది.

"ధర్మిణో యే ఽత్ర వర్తంతే
జ్ఞాతశ్రీ జిన సద్గిరః
నిత్యం పరోప కారాయ
సంతు తే పరమార్థతః"
"ఓం..............నమః"

ఇత్యాదిగా పంచనమస్కార మంత్రము అథర్వణాచార్యులు జపింప ప్రారంభించెను.

"ణమో అరిహంతాణం ణమో సిద్ధాణం
ణమో ఆయరియాణం ణమో ఉవజ్ఝాయాణం"

ఇట్లు నిరంతరము ధ్యానింప నారంభించెను.

ఈ జైన బౌద్ధ పండితవాదమునకు వాదస్థలము నిర్ణయము చేసికొనుటకే ముందు కొంతకాలము పట్టెను. చీనాపండితుడు వాదసభ సారంగధర సంఘారామముననే భిక్షువుల సమక్షముననే జరుగవలెనని కోరెను. అందుపై నథర్వణుడు నయు క్తికముగా వాద మెప్పుడును తటస్థప్రదేశములో జరుగవలెనని నిర్దేశించెను.

(22 వ పేజీ చూడుడు)

ప్రతిభా జీవితాలు :

వైకౌంట్ నఫీల్డ్

డేవిడ్ కర్నక్



బీద కుటుంబంలో పుట్టి, స్వయం కృషివల్ల అమిత ధనోపార్జన చేసి, ఆ ధనాన్ని తమ భోగవిలాసాదులకోరకుగాక ప్రజా సామాన్య అభ్యున్నతికొరకు, దానధర్మాలకు వినియోగిస్తూ, తాము నిరాడంబరంగా జీవించే గౌరవనీయులు మనకు అరుదుగా కనిపిస్తుంటారు. బ్రిటన్‌లో ప్రఖ్యాత పారిశ్రామిక వేత్త వైకౌంట్ నఫీల్డు ఇటువంటి వారిలో ఒకడు.

పుట్టుక: చదువు

వైకౌంట్ నఫీల్డ్ అసలుపేరు విలియం రిచర్డ్ మోరిస్. తండ్రి ఫ్రెడరిక్ మోరిస్. తల్లి ఎమిలీన్ మోరిస్. విలియం మోరిస్ 1877 వ సం. లో వర్‌సెస్టర్‌లో జన్మించాడు. ఆక్స్‌ఫర్డ్ సమీపాన వున్న హెడింగ్‌టన్ అనే గ్రామంలో తన తాతగారి యింట్లో పెరిగాడు. అక్కడకు దగ్గరగా వున్న కౌలీ అనే గ్రామంలోని పాఠశాలలో ఆయన చదువుకున్నాడు. ఆ ప్రాథమిక పాఠశాలలో తప్ప మరింకెక్కడా ఆయన చదువుకోనే లేదు. అయితే, తల్లిదండ్రులు బాగా చదువుకున్నవా రవటంవలన, ఆయనకు తండ్రి అప్పుడప్పుడు కొంచెం చదువు చెపుతుండేవాడు.

16 ఏండ్ల వయస్సులో 1893 వ సం.లో, 4 పౌన్ల మూలధనంతో ఆక్స్‌ఫర్డ్‌లో మోరిస్ ఒక సైకిల్‌షాప్ పెట్టాడు. అప్పుడు మోరిస్ సైకిల్ పందాలలో ఎక్కువగా పాల్గొంటుండేవాడు. ఆయన సొంతంగా సైకిళ్ళు తయారు చేయటం కూడా అప్పుడే ప్రారంభించాడు. ఆ రోజులలో పందాలలో ఆయన గెలిచిన బహుమానాలు కౌలీలో ఆయనకార్యాలయంలో ఈ నాటికీ కనపడుతూంటవి. 20 వ శతాబ్దం ప్రారంభంలో ఆయన సైకిల్ పందాలు మానివేశాడు. 1902 సం.లో మోటార్ సైకిళ్ళు తయారు చేయడం ప్రారంభించాడు. 1910 వ సం.వరకు ఆయన ఈపనే చేస్తుండేవాడు.

మోటార్ కార్ల ఉత్పత్తి

అందరికీ అందుబాటులో వుండే ధరలకు మోటారు కార్లను ఉత్పత్తి చేయా లని ఆయన 1910 వ సం. నుండి ఆలోచిస్తున్నాడు. 1912 వ సం. వరకు కృషిచేసి, అప్పటికి తాను మోటార్ కారు ఆకారాన్ని నిర్ణయించ గలిగాడు. 1914 వ సం. లో ప్రథమ ప్రపంచయుద్ధం ప్రారంభ మయ్యేటప్పటికి ఆయన 400 కార్లను మాత్రమే తయారు చేశాడు. అయితే, ఈ ప్రయత్నం సఫల మవుతుందని మాత్రం దృఢపడి పోయింది. 165 పౌనులకు అమ్మటకు వీలుండేటంత చౌకగా మోటార్లను తయారు చేయా లని అప్పుడాయన సంకల్పించుకున్నాడు. కాని యుద్ధం ప్రారంభ మవటం వలన ఆ ప్రయత్నం విరమించి యుద్ధ సామగ్రి తయారు చేయవలసి వచ్చింది. తన చిన్న ఫ్యాక్టరీలో మైన్-విధ్వంసక సామగ్రి తయారుచేసి యిస్తూ, ఆయన యుద్ధకాలంలో తోడ్పడినాడు. 1918 వ సం.లో యుద్ధం ముగిసిన తర్వాత మోటార్ కార్ల ఉత్పత్తి ప్రారంభించి, 1920 వ సం. వరకు 2 వేల కార్లను ఆయన ఉత్పత్తి చేశాడు. అప్పుడు ప్రపంచ మంతటా ఆర్థికమాంద్యం వ్యాపించటంవలన మోరిస్ నష్టపడతా డని అందరూ భావించారు. కాని మోరిస్ చలించలేదు. తన కారు ధర 100 పౌనులు తగ్గించాడు. మోటారుకారు నిర్మాణ విధానంలో విప్లవాత్మకమైన మార్పులు చేసి, పెద్ద ఎత్తున మోటార్లు ఉత్పత్తి చేయటం ఆ కాలంలోనే ఈయన ప్రారంభించాడు.

విజయం

తక్కిన ఫ్యాక్టరీ లన్నీ మూసివేయబడుతున్నప్పుడే మోరిస్ ఫ్యాక్టరీ వృద్ధిపొందింది. ఆయన విజయం ప్రపంచమంతటా వేనోళ్ళ శ్లాఘింపబడినది. 1926 వ సం. లో ఆయనఫ్యాక్టరీని 1 కోటి 10 లక్షల పౌనులకు (1 పౌను=13 1/3 రూ.లు) కొంటామని అమెరికన్ కంపెనీ ఒకటి బేరం అడిగింది. ఫ్యాక్టరీ అమ్మటానికి మోరిస్ అంగీకరించలేదు. చిన్నతనంలో తనూ, తన తండ్రీ చదువుకున్న ఆ కౌలీ గ్రామంలోనే ఆయన తన ఫ్యాక్టరీ నిర్మించాడు. ఈనాడు ఈ ఫ్యాక్టరీ 214 ఎకరాలు వ్యాపించి వున్నది. వివిధ భాగాలను సమకూర్చి, మోటారుగా అమర్చే శాల 6 ఫర్లాంగులు పొడుగు వుంటుంది ఇందులో నాలుగు వేలమంది పనిచేస్తూ, వారానికి 3 వేల కార్లు తయారుచేస్తారు. ఈయన 'మోరిస్' కారుపేరు విననివా రుండ రనే చెప్పాలి.

వైద్యవిద్యపై వ్యామోహం : దాతృత్వం

సర్జన్ చదువు చదవాలని మోరిస్ చిన్నప్పుడు ఉబలాట పడుతూండే వాడు. కాని బీదవాడవటం వలన ఆయన వైద్యవిద్య అభ్యసించలేకపోయాడు. మోటారు పారిశ్రామిక వేత్తగా పేరుగాంచి, అమిత ధనం ఆర్జించినప్పటికి కూడా ఆయన చిన్నతనంలో తాను పడిన పాట్లు మరచిపోలేదు. వైద్యం నేర్చుకోవా లని అభిలషించి, ఎందరో నిరాశులైపోతుంటా రని ఆయన గ్రహించాడు. వైద్య విధానాలలో పరిశోధనలకు వైద్యశాలలు కట్టుటకు, విద్యార్థులకు సహాయము చేయుటకు ఆయన ఇంత వరకు $2\frac{1}{2}$ కోట్ల పౌనులు ధర్మం చేశాడు.

బ్రిటన్‌లోని ప్రముఖ పారిశ్రామిక వేత్తలార్డులలో వైకౌంట్ నఫీల్డ్ ఒకడు. కాని ఆయన అతిసామన్యంగా జీవనం చేస్తాడు. కౌలీలోని ఆయన కార్యాలయం చాల నిరాడంబరంగా వుంటుంది.

మోరిస్ 1912 వ సం.లో వివాహం చేసుకున్నాడు. ఆయనకు రెండే సరదా లున్నవి: ఒకటి, కష్టపడి పనిచేయుటయు; రెండు, గోల్ఫు ఆడటము. అయితే, కష్టపడి పని చేయటంలో అగ్రగణ్యు డని ఆయన పేరు గాంచాడు. కాని గోల్ఫు ఆడటం మాత్రం అంతబాగా చేతగాదు.

మోరిస్ స్వతః చదువుకున్న చదువు చాల తక్కువే. అంకెలు తన బుర్రలో ఇమడవని ఆయన చెపుతుంటాడు. కాని, సాంకేతిక నిర్మాణ రహస్యాలు ఇట్టే చూసినవి అట్టే నేర్చుకొని గ్రహించుకోగల శక్తికి ఆయనను చెప్పి మరొకనిని చెప్పాలి.

ఈమధ్యనే ఆయన తన 70 వ జన్మదినోత్సవం జరిపాడు. "కృషియే మానవుని కర్తవ్యము. కష్టించి పనిచేస్తున్న సమయములోనే మానవుడు అత్యంత సౌఖ్యము ననుభవిస్తుంటాడు." అని ఆయన ఆ సందర్భములో అన్నాడు.

కార్మికులపట్ల ఆదరణ

"స్వయంకృషివలన వృద్ధిలోనికి వచ్చిన ఏ పారిశ్రామికుడూ, తన కుటుంబంలో పనిచేస్తున్న వేలకొలది కార్మికుల శ్రేయస్సు నభిలషించియైనా, ఒక్కమారుగా ఆ సంస్థతో తన సంబంధం తెగతెంపు చేసుకో కూడదు" అని ఆయన అంటాడు. ఆయన ఫ్యాక్టరీలలో పని చేసే కార్మికులకు అన్ని సౌకర్యాలూ కల్పించాడు. పరిశ్రమలో పాల్గొన్న కార్మికులకు పరిశ్రమ గడించిన లాభాలలో భాగంవుండి తీరాలని మోరిస్ అభిప్రాయం. తన కంపెనీలో 10 లక్షల వాటాలను ధర్మసత్రంకింద వేరుపరచి, ఆ వాటాలపై వచ్చే లాభాన్ని కార్మికులకు ఆయన పంచిపెడుతాడు.

1929 వ సం. లో మోరిస్‌కు 'సర్' బిరుదు యిచ్చారు. 1934 వ సం.లో ఆయన 'బారన్' బిరుదు స్వీకరించి, కౌలీకి 30 మైళ్ళు దూరంలో వున్న నఫీల్డ్ గ్రామంపేరిట 'బారన్ నఫీల్డ్' అని బిరుదు వహించాడు. 1938 వ సం.లో ఆయనకు వైకౌంట్ నఫీల్డ్ బిరుదం యివ్వబడినది. ఆయన స్నేహితులు, కార్మికులు ఆయనను ఇప్పటికీ "డబ్ల్యు. ఆర్. యం." (విలియం రిచర్డ్ మోరిస్) అని పిలుస్తుంటారు.

మార్షల్ రాజకీయ వ్యూహము

లూయీ ఫిషర్


ఇప్పటికప్పుడే ఒక ఏడాదినుంచీ, జార్జి సి. మార్షల్ అమెరికా రాజ్యాంగ కార్యదర్శిగా ఉన్నాడు. అతని రాజనీతి ఏమిటో గ్రహించేందుకు ఆస్కార ముంది. ఫ్రాంసును ప్రజాస్వామ్యముగా నిలపటమే ఆ రాజనీతిలో ప్రథమోద్దేశము.

అమెరికా రాజ్యాంగశాఖకు ఆధిపత్యం స్వీకరించిన వెంటనే, మొట్టమొదటిసారి, మార్షల్ నలుగురువిదేశాంగమంత్రుల సమావేశానికివెళ్లాడు. అక్కడ ఫ్రెంచి విదేశాంగ మంత్రిబిడాల్టు పరిచయం కల్గింది. బిడాల్టు యువకుడు, స్ఫురద్రూపి, సునిశితమనస్కుడు. ఆపరిచయ ఫలితంగా మార్షలు ఫ్రాంసుతో విముగ్ధు డయాడు.

మాస్కో సమావేశంలో, తమపట్ల రష్యనుల చర్యలు చూడగా ఫ్రెంచివారికి బాధకల్గింది. విందులలో సోవియట్లిచ్చిన టోస్టులు (సభా నైవేద్యాలు) "విజయులైన అమెరికన్ బ్రిటిష్ రష్యన్ సైన్యాలకు, చాలా బాధ లనుభవించిన ఫ్రెంచి ప్రజకు,మా అభినందనాలు" అన్న ధోరణిలో నడిచాయి. ఫ్రెంచివారికి సభా ఆసనాలు దిగువ వరసలలో మూలగా ఉండేవి. ఫోటోగ్రాఫులో, ఫ్రెంచివారి బొమ్మలు, మూల అంచులకు చేరేవి. స్టాలిన్ బిడాల్టును రెండు మాట్లు కలుసుకొన్నాడు. కానీ, మాటలలోనైనా ఏమీ జరిగించకుండానే జాగ్రత్త పడ్డాడు.

దీనితో, మార్షల్ బెవిన్‌లు సార్ ప్రాంతాన్ని ఫ్రాంసులో ఆర్థిక భాగంగా చేర్చుకోటానికి సమ్మతి పడ్డారు.

సమావేశాంతంలో, విదేశమంత్రులకు విందులెక్కువయ్యాయి. మాస్కో, అమెరికన్ విదేశాంగ కార్యాలయంలో జరిగిన విందులో, బిడాల్టు టోస్టు చెప్పాల్సి వచ్చింది. అప్పటికే మాస్కోతో చీకాకు పడివున్నాడు. "స్వతంత్ర విశ్వాసులైన వారందరికీ నా అభినందనా లని" ఒక్క మాటతో టోస్టు చెప్పి ఊర్కొన్నాడు. రష్యనులకీ అభినందనంలో పాలులేదనే ప్రతివారూ అర్థం చేసుకొన్నారు.



అప్పటినుంచీ, ఫ్రాంసు అమెరికా నుంచి అధికంగా ఆర్థిక, వస్తు, ద్రవ్య సహాయం పొందింది. లండన్ సమావేశంలో మాల్టావ్ అడ్డుగోలు విధానాన్ని చీల్చవలసిం దని, బిడాల్టును హెచ్చరించి ప్రోత్సహించాడు మార్షల్. స్వదేశంలో కమ్యూనిస్టు అల్లరులు కూడా రక్తం ఉడుకెత్తించాయో యేమో, బిడాల్టు ఈ కృత్యం మహా ఉద్రేకంతో సాగించాడు.

జర్మనీలోని ఆంగ్లో-అమెరికన్ ధర్మకర్తృత్వ దేశభాగాలలో ఫ్రెంచి ధర్మకర్తృత్వ భూభాగాన్ని కూడా కలుపుకొందామని మార్షల్ చాల ఆతృత చూపిస్తున్నాడు. ఫ్రెంచి కమ్యూనిస్టులను జయించగలిగిడే ఇటాలియన్ రాజ్యాంగానికి కూడా సాయం చెయ్యగలవాళ్ళవుతారు. పశ్చిమ యూరప్‌కు స్థావరం చిక్కించే ప్రయత్నంలో చాలామటుకు కృతకృత్యు లౌతారు.

భాగ్యవంతమైన రూర్ ప్రాంత పరిశ్రమలు అంతర్జాతీయం చెయ్యాలనే ఫ్రాంసు ఎప్పుడూ వాదిస్తూ వచ్చింది. ఇంగ్లండు అమెరికాలలో బలీయ వర్గాలు అప్పుడిందుకు ప్రతికూలించాయి. జర్మనులు కూడా ఒప్పుకోలేదు. కాని, మార్షల్ అసిస్టెంటు, రిపబ్లికన్ పక్షం తరఫువాడైన జాన్‌ఫాస్టర్‌డల్స్, ఈ మాటనే బలపరచాడు. అమెరికన్ ప్రాతినిధ్యం వారిలో, డల్స్ పక్షాన్న వాదిస్తూన్న వారికి ఇప్పుడు ఈ విషయంలో మార్షల్ సమ్మతి సహకారాలు కూడా లభించాయి. రూర్ విషయం, లిమాన్‌బ్లమ్ తోనూ, డిగాల్లితోనూ కూడా, పారిస్ వెళ్ళినప్పుడు డల్స్ సంప్రతించాడు.

రూర్ ప్రాంతాన్ని అంతర్జాతీయ మొనర్చితే పశ్చిమసోవియటేతర యూరప్ కంతకూ ఉక్కు, బొగ్గు కూడా కావలసినంత సరఫరా అయి అఖండభాగానికి ఐకమత్యముకుదిరే మంచి దోహదం కల్గుతుంది. విడివిడి దేశాలకు సహాయం చెయ్యబూనుకుంటే మార్షల్ ప్రణాళిక ఫలవంతం కాజాల దని, వాషింగ్టన్‌లోని మేధావులు కొందరిప్పుడిప్పుడే గుర్తిస్తున్నారు. దేశాలు ఏక ఆర్థికఖండంగా ముందు సమకూడిరావాలి.


ఈ మొదటి మెట్టు గడిస్తే, మార్షల్ ప్రణాళిక దేశాలు, తక్కిన ప్రపంచమందంతటాకూడా ఇల్లా సమిష్టి వ్యవస్థలుగా కూడి రావలసిన అవసరం తప్పక గుర్తిస్తాయి. ఇల్లాగే ఆగ్నేయ ఆసియాదేశ భాగాలన్నీ ఏకమయి భారత దేశ

20-వ పేజీ చూడుడు

భారత రాజకీయాలు :

కాశ్మీర్ లో భారత సేనలు

సేనానాయకులుగా భారతీయులనే



ఇండియాకు రష్యన్ రాయబారి యం. నోవికోవ్. చిత్రంలో నోవికోవ్, సతీమణీ, పుత్రుడున్నూ, ఆయనకు స్వాగతమిచ్చిన భారతీయ విదేశవ్యవహార కార్యదర్శి, సాక్సినా, ఆయన ఉద్యోగులూ ఉన్నారు.

కాశ్మీర్ కదనరంగంలో స్తబ్ధత........

కాశ్మీర్‌లో భారతసేన లిప్పటి కొక నెలకు పైగా దుండగులతో పోరాడుతున్నవి. శ్రీనగర్ వరకు చొచ్చుకుని వచ్చిన దుండగులు యిప్పుడు శ్రీనగర్‌కు 60,70 మైళ్ళదూరమువరకు తరిమి వేయబడినారు. ఇంకొక 20, 30 మైళ్ళదూరము తరుమబడినచో, దుండగులు కాశ్మీర్ సరిహద్దుల కావల వుండిపోగలరు. అప్పుడు సరిహద్దు పొడుగునా సరియైన గస్తీచర్యలు జరుగుచుండిన కాశ్మీరుకు దుండగుల భయము తొలగును. కాని, దుండగులను వెనుకకు తిరుముటలో చాల రోజులనుండి భారతసైన్యములు సాధించినది చాల తక్కువ యని ఒప్పుకొనకతప్పదు. మీర్‌పూర్, కొట్లీ, నీవ్‌షేరా ప్రాంతములలో యుద్ధము 20 రోజుల నుండి జరుగుచున్నది. భారతసైన్యముల పురోగమనకారణముగ ఇక్కడ మందగించిపోయినది. ఈ ప్రాంతము కొండలమయము; ఇప్పుడు శీతాకాలపుచలి మిక్కుటముగ నున్నదను కారణములు ఈ స్తబ్ధతను సమర్థింపజాలవు. దుండగులతో పోరాడుచున్నది ఆ కొండప్రాంతములకు, చలికి అలవాటు పడిన భారత సైనికులే కదా. దుండగులకు పాకిస్తాన్ సహాయమున్నదనియే గాక, దుండగులలో చాలమంది పాకిస్తాన్ సైనికులే నన్న విషయ మిప్పుడు స్పష్టపడినది. కాని దుండగులకు విమానసహాయము లేదు; ప్రజా సహకారము లేదు. ఇట్టి సమయమున భారత సేనలు అధిక సంఖ్యాబలముతో పాకిస్తాన్ సరిహద్దు వరకు తేలికగా వ్యాపించవచ్చును; కాని అది జరుగకుండుట ఆశ్చర్యకరముగా నున్నది. దుండగు లిప్పుడు తమ యుద్ధవిధానమునుకూడ మార్చినారు. ఇంతవరకు చిన్న చిన్న గుంపులుగా, దొంగచాటుగా వచ్చుచుండి, సూటియుద్ధమునకు అవకాశ మీయనివారు ఇప్పుడు వేల సంఖ్యలో చేరుగా యుద్ధమునకు తలపడుతున్నారు. అట్టి వారిని విమానదళముల సహాయముతో నాశనము చేయుట సులభము. స్వతంత్ర భారత జాతీయ సేనల ప్రథమ రక్షణచర్య ఇంత మందముగ జరుగుచుండుట భవిష్యత్తుకు శుభసూచకము కాదు.

కాశ్మీర్ సమస్యా పరిష్కారమునకు పాకిస్తాన్ అడ్డంకులు కల్పించుచునేయున్నది. దుండగు లుపసంహరింపబడినతర్వాత, భారతసేనలను కూడ ఉపసంహరించి, ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యమున రిఫరెండం జరిపించవలెనని పాకిస్తాన్ పత్రికలు అధికారపూర్వకముగ కోరుచున్నవి. దుండగులు పాకిస్తాన్ సైనికులే నని రుజువైపోయినది కాబట్టి, ఆ విషయ మంగీకరించుటకు పాకిస్తాన్ ఇప్పుడు సిద్ధముగనే వుండి వుండవచ్చును. కాశ్మీర్‌ను గురించి ఏ సూచన చేయుటకైనను పాకిస్తాన్‌కు ఏమి అధికారమున్నది! కాశ్మీర్ భారత యూనియన్‌లో చేరుటను పాకిస్తాన్ గుర్తించనంత మాత్రమున కాశ్మీర్ భారతయూనియన్‌లో లేనట్లు కాదు. కాశ్మీర్‌ను చేర్చుకొనునప్పుడు భారత ప్రభుత్వము సూచించిన షరతులు తప్పక అమలు జరుపబడగలవు; ప్రశాంతత నెలకొల్పబడగానే ప్రజాభిప్రాయము తెలుసుకొనుటకై రిఫరెండం ఏర్పాటు చేయబడును. ఈ రిఫరెండం ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యముననే జరుగనక్కరలేదు. తటస్థులుగా నుండి పరిశీలన చేయగల పెద్ద మనుష్యులు ఈ రెండు దేశములలోను లేకపోలేదు. కాశ్మీర్ విషయమై భారత ప్రభుత్వం పాకిస్తానతో వ్యవహారము జరపకూడదని తనతోనే వ్యవహారము జరపవలెనని దుండగుల నాయకుడు చేసిన ప్రకటన ఒక విధముగ సమంజసముగనే వున్నది. దుండగులను తరిమివేసినచో వ్యవహారము తేలిపోవును కదా!

ఆంగ్లభాషకు పదచ్యుతి............

పాట్నా విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసం చేస్తూ, భారతప్రభుత్వ విద్యాశాఖమంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ భవిష్యద్భారత జాతీయభాషను గురించి ముచ్చటించాడు. గత 150 ఏండ్లనుండి ఆంగ్లభాష మన దేశంలో పాతుకపోయి వున్నది. ఆధునిక విజ్ఞానాన్ని ఆంగ్లభాషయే మన కందించినది. భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాతకూడ ఆంగ్లము రాజభాషగా నుండుట చాలమందికి అసంతృప్తికరముగ నుండుట సహజమే. కాని ఆ స్థాన మాక్రమించుకొనవలసిన భాష, అందుకు తగినంతగా అభివృద్ధిజెంది వుండకముందే, తొందరపడి ఆంగ్లమును త్రోసిపుచ్చిన ప్రభుత్వ వ్యవహారము లేగాక, విజ్ఞానాభివృద్ధికూడ స్తంభించిపోవును. కాబట్టి రాజభాషగా మనము నిర్ణయించిన భాష అతి స్వల్పకాలమున 5 ఏండ్లలో దేశమందంతటా వ్యాపించునట్లు తీవ్రముగ కృషిచేసి, ఆరవ సంవత్సరములో ఆంగ్లమునకు ఉద్వాసన చెప్పవలెనని ఆజాద్ సూచించిన విధానము అంగీకార యోగ్యముగా నున్నది.

ఉర్దూ, దేవనాగరి లిపులలో వ్రాయబడు హిందుస్థానీ భాష భారతదేశమునకు రాజభాషగా నుండవలెనని గాంధీజీ అనాదినుండి ఆదేశించుచున్నారు. భారతదేశముపైకి మహమ్మదీయులు దండెత్తివచ్చి, ఆక్రమించుకుని పరిపాలన సాగించిన రోజులలో వారి భాషయగు పర్షియన్ భాష భారతదేశ భాషయగు హిందీతో సంకరమై, అప్పటి ప్రభువులగు మహమ్మదీయుల ఆన ప్రకారము పర్షియన్ లిపిలో వ్రాయబడి, ఉరుదూ భాషయని పిలువబడెను. విదేశీయులతో సంపర్కములు ఎక్కువగా నున్నప్పుడు భాషలో విదేశపదములు ఎక్కువగా మిళితమైపోవటం సహజమే గాని, మన భాషను ఆ విదేశీలిపిలోనే వ్రాయాలనటం మన పూర్వపు దౌర్భాగ్యమును స్మృతికి తెచ్చుటకు చిహ్నముగా తప్ప మరెందుకూ సమర్థనీయము కాదు. భారత దేశంలోని ముస్లింలు ప్రతీపధోరణి నవలంబించి, భారతమాత భుజస్కంధములనే ఛేదించివేసిన తరువాత, తాము భారతీయులము కాము, విదేశీయులమని నిర్ణయించుకొనిన తరువాత, ఉరుదూ లిపిని భారతదేశంలో ఆదరించవలెననటం, మహాత్ముల కేమోగాని, సామాన్య మానవులకు వ్యసనకరమే. అందువలననే కొన్ని రాష్ట్రీయులు దేవనాగరి లిపిలో వ్రాయబడు హిందీని మాత్రమే రాజభాషగా అంగీకరించినవి. ఈ భాష సంస్కృతమునకు, తద్వారా ఇతర భారత భాషలకు దగ్గర బంధువు అగుటవలన త్వరలోనే ప్రజాసామాన్యములో వ్యాప్తి జెందగలదు. దీనినే రాజభాషగా ఆదరించుట సముచితము.

గత ఒకటిన్నర శతాబ్దములనుండి విద్యాగంధము భారతదేశములో నత్తగుల్లవేగమున వ్యాపించినది. నూటికి 85 మంది ప్రజలు నిరక్షరాస్యులై వున్న దేశములో ప్రజాసామ్య ప్రచారము, ఆచరణ సంతృప్తికరముగా జరుగనేరవు. నిరక్షరాస్య నిర్మూలన. మన దేశంలో ఇంతవరకు ఊహామాత్రముగానే ఉండిపోయినది; ఆ ఊహలను క్రియారూపమున ప్రవర్తింపజేయవలసిన సమయ మిప్పుడేతెంచినది. విద్యావ్యాప్తికి ముఖ్యముగా కావలసినది ఉపాధ్యాయులు. మన దేశములో తగినంతమంది ఉపాధ్యాయు లిప్పుడు లేరు. అందువలన విద్యావంతులందరు, తమ యోపినంత, విద్యావ్యాప్తికి కృషిచేయుట అత్యవసరము. బడియీడు దాటిన యువతీ యువకులకు, వృద్ధులకు విద్య బోధించుట అత్యవసరము. ఇందుకు విశ్వవిద్యాలయములు, విద్యార్థులు పూనుకొనుట, వారికి ప్రభుత్వము అన్నివిధముల సహకారము చేయుట కనీస ధర్మములు. విద్యా బోధన విధానములలో పరిశోధన జరుపుటకు, రాష్ట్రీయులకు ఆదర్శ ఉపాధ్యాయులను సరఫరా చేయుటకు ఒక కేంద్ర విద్యాసంస్థ ఢిల్లీలో స్థాపింపబడినది. ఈ సంస్థ వయోజన విద్యా విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించునని ఆశించుచున్నాము.

భారతీయ సైన్యమునకు భారతీయులే సేనానాయకులు

1947 వ సం. ఆగస్టు 15 వ తేదీన భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పుడు భారత సైన్యాధిపతులలో నూటికి పదిమందికూడ భారతీయులు లేరు. భారత సైనికులు రణరంగములో వెనుకంజ వేయ నెరుగని శూరులని ప్రపంచమేనాటినుంచియో శ్లాఘిస్తూనే వున్నది. కాని మన బ్రిటిష్ పాలకులు సేనానాయకత్వము తాము వహించి, భారత సైన్యమును తమ స్వలాభము కొరకు ఉపయోగించుకుంటూ, బాధ్యతగల నాయకత్వపు పదవులకు భారతీయులను దూరముగా నుంచెడివారు. అందువలన ఆగస్టు 15 వ తేదీనాటికి మన సైన్యములో నాయకత్వపు పదవులన్నియు బ్రిటిష్ ఉద్యోగులచే ఆక్రమింపబడివుండెను. మన సైన్యములో మామూలుగా 10 వేలమంది బ్రిటిష్ ఉద్యోగు లుండెడివారు; ఆగస్టు 15 వ తేదీనాటికి ఆ సంఖ్య 1,200 కు పడిపోయినది; 1948 వ సం. జనవరి 1 వ తేదీకి 300 కు మించి బ్రిటిష్ ఉద్యోగులు భారత సైన్యములో నుండరు. 1948 వ సం. ఏప్రిల్ నెలనుండి భారతీయ సైన్య సర్వసైన్యాధిపతిగా భారతీయుడే నియమింపబడును. అలాగుననే అంతకన్న తక్కువ హోదాలన్నీ భారతీయుల పరమగును. నౌకాధ్యక్షుడు, వైమానికదళాధిపతి పదవులు మాత్రము బ్రిటిష్ ఉద్యోగులే మరి కొంతకాలము నిర్వహిస్తారు.




అఖిలభారత మహిళాసభలో పాల్గొనుటకు అధినివేశ ఆరోగ్యశాఖామంత్రిణి రాజకుమారి అమృతకౌర్ చెన్నపురి వచ్చినపుడు విమానాశ్రయంవద్ద పట్టణ మహిళలు వారికి గొప్ప స్వాగతం ఇచ్చారు.

మందగమనము నియమించుటకు నిర్ణయం

భారత సైన్యమునకు అంగబలము, ఆయుధ బలము సమృద్ధిగానున్నవి. కాని సేనా నాయకత్వము వహించు ఉద్యోగులకు మరికొంత శిక్షణ నిప్పించుట సాంకేతిక కార్య కర్తలగు సైనికుల, నాయకుల సంఖ్యను వృద్ధిపరచుటకు, దానికి తగిన శిక్షణ నిప్పించుట, వైమానిక, నౌకా శాఖలలో సైనికుల, నాయకుల సంఖ్యను శిక్షణను వృద్ధిచేయుట అత్యవసరము. వైమానిక నౌకాశాఖలలో బాధ్యతాయుతమగు పదవులను సమర్థతతో నిర్వహించజాలిన భారతీయులు లేరు. ఇంతవరకు తక్కువ హోదాలలో పని చేస్తున్న భారతీయులు తాము చేస్తున్న పనికి సమర్థులే కావచ్చును గాని, వారికి అంతకన్న ఎక్కువ బాధ్యత యిచ్చుటకు పూర్వము మరి కొంతశిక్షణ యివ్వవలెను. భారత దేశమునకు రాజప్రతినిధిగా రాక పూర్వము మౌంట్ బాటన్ ప్రభువువంటి యుద్ధ తంత్రజ్ఞుడు మరొక పెద్ద పదవికి అర్హత సంపాదించుటకు శిక్షణ పొందుచుండెనన్న మన సేనానాయకులకు శిక్షణ ఎంత అవసరమో బోధపడగలదు. నౌకాశాఖలో శిక్షణపొంది వచ్చుటకు 600 మంది భారతీయులు బ్రిటన్ పంపబడుట ముదావహము. వైమానికులు, సాంకేతిక కార్యకర్తలు కూడా నిట్లే విదేశములలో సుశిక్షితులై వచ్చుట మంచిది. ఇంతేగాక, పెద్దపెద్ద పదవులకు తగిన శిక్షణ నిచ్చుటకు విదేశ నిపుణుల సహాయముతో, భారత దేశములో కొన్ని శిక్షణ కేంద్రములు ఏర్పాటు చేయవలెను. సామాన్య ఉద్యోగులను తర్ఫీదు చేయుటకు రాష్ట్రములందంతటా కేంద్రము లుండవలెను. వైమానిక, నౌకా శాఖలలో భారతీయులు, ముఖ్యముగా విద్యార్థులు విరివిగా చేర్చుకొనబడవలెను. స్వతంత్ర భారత దేశమునకు బలవత్తరసేన ఏర్పడుటకు మొదట కొన్ని ఏండ్లు చాల ఎక్కువ ఖర్చు చేయక తప్పదు; ఈ ఖర్చు ఎంత జరిగినా, బలవత్తరమైన సేన ఎంత త్వరగా ఏర్పడిన అంత మంచిది.

'వామపక్ష' స్థాపన యనుపేర కమ్యూనిస్టుల కొత్త ఎత్తులు

భారత రాజకీయ రంగంలో కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడును గమ్మత్తైన ఆడబిడ్డపాత్ర అతి చాకచక్యముతో నిర్వహిస్తున్నది; కాంగ్రెసు 'ఔ' నన్నది 'కాదనట'మే కమ్యూనిస్టుల ఏకైక విధానము. 1942వ సం. లో 'క్విట్ ఇండియా' సమరములో వీరు ప్రభుత్వమునకు తోడ్పడిరి; కాంగ్రెస్ దేశ విభజన కూడ దన్నప్పుడు వీరు 'స్వయం నిర్ణయ' సూత్రమని పేరు జెప్పి ముస్లింలీగ్ తో చేతులు కలిపిరి; దేశ విభజనను కాంగ్రెస్ ఆమోదించినప్పుడు తీవ్రముగా విమర్శించినది కమ్యూనిస్టులే. ప్రజా ప్రభుత్వములకు సంపూర్ణసహకారము చేస్తామని వీరు సభ్యత వాగ్దానాలు విరివిగా చేస్తుంటారు; కాని ఆ సహకార మెట్టిదో రాష్ట్ర ప్రభుత్వములు ముఖ్యముగా మద్రాసు రాష్ట్రము, బాగుగా ఎరుగును. దేశములోని వామ పక్షములు, కాంగ్రెస్ లోని వామపక్షీయులు, ముస్లింలీగ్, విద్యార్థి, కార్మిక సంఘములు మొదలగు పక్షములన్నియు కలిసి ఒక 'ప్రజాస్వామ్య వామపక్షము'ను స్థాపించవలె నని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యవర్గం ఈమధ్యనే ఒక సూచన చేసెను. ఈ నూతన వామపక్ష ప్రధానోద్దేశ్యము బ్రిటన్, అమెరికాలతో తెగతెంపులు, రష్యతో మైత్రి జరుగవలె ననియే. సంపూర్ణస్వాతంత్ర్యము, వివిధభాషాప్రయుక్త ప్రాంతములకు స్వయంనిర్ణయాధికారము, అల్పసంఖ్యాకులకు రక్షణ, జమీందారీలను రద్దుపరచి సేద్యగానికే భూస్వామ్యము నొసగుట, కార్మికుల హక్కులు, జాతీయసైన్యము మొదలైన వీరి యితర ఆశయములు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వములు నెరవేర్చుచునే యున్నవి. బ్రిటన్, అమెరికాలతో గాని, రష్యతో గాని చేతులుకలిపి, వారి విధానములకు గంగిరెద్దువలె ఊకొట్టుచుండుట భారతదేశ గౌరవప్రతిష్ఠలకు తగని పని. రష్య, బ్రిటన్, అమెరికాలకు మధ్య తటస్థవైఖరి నవలంబిస్తూ, ప్రపంచప్రజాక్షేమమునకు ఏ విధానము లెప్పుడెప్పుడు శ్రేయస్కరములని తోచిన అప్పుడా రీతిగా వ్యవహరించవలెనని పండిట్ నెహ్రూ చెప్పినదే సముచితమైన మార్గము. కాంగ్రెస్ ఆశయములు, ఆర్థిక విధానములు త్వరలోనే తెలియ జేయబడనున్న ఈ సమయమున దేశములో మరొకనూతన పక్షమును స్థాపింప జూచుట సమర్థనీయము కాదు.



భారతప్రభుత్వఖజానాశాఖామంత్రి, మద్రాసులో సౌత్ ఇండియా ఛేంబరు ఆఫ్ కామర్సు సభలో ఉపన్యసించినప్పుడు తీసిన చిత్రం.

పరిశ్రమలను నిర్వహిస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వాలపై పన్ను


ఖజానాశాఖమంత్రి సూచన

స్వతంత్ర భారతదేశము సత్వరమే ఆర్థికముగా అభ్యున్నతి నొందవలె నని భారతప్రభుత్వము, భారతప్రజలుకూడ వాంఛిస్తున్నారు. కాని భవిష్యత్ భారతదేశ ఆర్థికవ్యవస్థా స్వరూపమును గురించి ప్రజలలో ఏకాభిప్రాయము లేదు; ప్రభుత్వము నిర్ణయముచేసి యుండనూ లేదు. కాంగ్రెస్ ఆశయములను పునః నిర్వచించుటకు, కాంగ్రెస్ ఆర్థిక కార్యక్రమ ప్రణాళికను ఏర్పరచుటకు ఎ. ఐ. సి. సి. చే నియమింపబడిన ఉపసంఘము లిప్పుడు తమ కర్తవ్యమును నిర్వర్తించుచున్నవి. కీలకపరిశ్రమలను, పారిశ్రామికాభివృద్ధికి, ప్రజాశ్రేయోభివృద్ధికి అవసరమగు ముఖ్య పరిశ్రమలను ప్రభుత్వమే నిర్వహించుననీ, తక్కిన యితరపరిశ్రమ లన్నిటిపై ప్రభుత్వపు అజమాయిషీ వుండి తీరునని నాయకులు పలుమార్లు ప్రకటించియే యున్నారు. కాని, ఈవిషయమై అధికారపూర్వకముగా ప్రభుత్వ ప్రకటన యేమీ ఇంతవరకు వెలువడి యుండలేదు. ఈమధ్య ఢిల్లీలో జరిగిన అఖిల భారత పారిశ్రామిక మహాసభ యిట్టి సూత్రముల పైననే ఆర్థికవిధానమును ఏర్పరచవలె నని ప్రభుత్వమునకు సిఫార్సు చేసినది. మరికొంతకాలము వరకు భారత దేశములో ప్రైవేటు కంపెనీలు అన్నిరకముల పరిశ్రమలను నిర్వహించుటకు సర్వ సౌకర్యములు కలిపించి, 'క్రమేణా సోషలిజం' అను విధానము ననుసరించవలె నని ఖజానాశాఖ మంత్రిగారు మాత్రము అభిప్రాయ పడుతున్నారు. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రములను ప్రైవేటు కంపెనీలు స్థాపించుటకు అవకాశ మిస్తూ ఈమధ్య కేంద్రశాసనసభలో చేయబడిన శాసనము ఈ ధోరణి ననుసరించినదే. ఇకముందు స్థాపింపబడనున్న సర్వజన శ్రేయస్కర పరిశ్రమలను ప్రభుత్వమే స్థాపించి, నిర్వహింపవలె ననువారికీ, ఆ పరిశ్రమలనుకూడా ప్రైవేటు కంపెనీలు స్థాపించుటకు అవకాశ మియ్యవలె ననువారికీ త్వరలోనే సంఘర్షణ రావచ్చును. ఈ దృష్టితో జూచిన, ఈమధ్య పన్నులభారము, పన్నుల విధానములనుగూర్చి ఖజానాశాఖమంత్రిగారు మద్రాసులో చేసిన ప్రకటన చాల ముఖ్యమైన దని చెప్పకతప్పదు.

ఈ సంవత్సరపు బడ్జెట్ మార్చి నెలలో అప్పటి కేంద్రశాసనసభలో ప్రతిపాదించబడినప్పటినుండి పారిశ్రామికవేత్తలు, వర్తకప్రముఖులు అందరూ ఈ బడ్జెట్ లో పన్నులభారము చాల హెచ్చుగానున్నదనియు, లాభమునంతను పన్నుక్రింద ప్రభుత్వమునకే చెల్లించిన పారిశ్రామికాభివృద్ధికి అవకాశమే వుండదనియు విమర్శింప మొదలిడిరి. స్వతంత్ర భారత దేశపు ప్రథమ బడ్జెట్ ప్రతిపాదిస్తూ, ఖజానామంత్రి షణ్ముఖంచెట్టిగారు ఈ విషయమై జరుగుచున్న ఆందోళనను తాము గుర్తించితి మనియు, రానున్న మార్చినెలలోగా ఈవిషయమై ప్రత్యేక పరిశీలన జరిపించి, అవసరమగు మార్పులు చేతు మనియు చెప్పినారు. కాని పారిశ్రామిక అధికోత్పత్తికి పన్నులభారమొక ఆటంకము కాదనియే పలువుర అభిప్రాయము. మొన్న ఢిల్లీలో జరిగిన పారిశ్రామిక మహాసభలో అధికోత్పత్తికిగల ఆటంకములనుగూర్చియు, వానిని సవరణ చేయుటనుగూర్చియు దీర్ఘకాలము చర్చలు జరిగి, కొన్ని నిర్ణయములు చేయబడినవి. కాని పన్నులు ఉత్పత్తికి ఆటంకముగానున్నవను విషయం ఆ సభలో చర్చకు రానేలేదు. కాందిశీకులకు పునరావాసము కల్పించుటకు, అధికాహారోత్పత్తికి రాష్ట్రప్రభుత్వములు తలపెట్టుచున్న బ్రహ్మాండమగు ప్రాజెక్టులు నిర్మించుటకు, ఇతర కీలకపరిశ్రమలను స్థాపించుటకు ప్రభుత్వమునకు ధనము లేనున్న ఈ సమయములో బడ్జెట్ లోటును భర్తీచేయకపోవుటయేగాక, పన్నుల నింకను తగ్గించవలెననుట సాహసమే!


భారత ప్రభుత్వమునకు చెల్లించవలసిన పన్నులలో, ముఖ్యముగా ఆదాయపు పన్నులో సగభాగము ఎగవేయబడుచున్న దని మంత్రిగారు చెప్పిరి. అదిగాక, వ్యాపారస్థులవద్ద పన్నుల

(17 వ పేజీ చూడుడు)



జమీందారీల రద్దు, ఇతరభూమి అమరిక విధానసంస్కరణలను గురించి చర్చించేందుకు ఇటీవల ఢిల్లీలో డా॥ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతను రాష్ట్ర రెవిన్యూమంత్రుల సమావేశం జరిగింది. ఆ సందర్భంలో తీసిన ఛాయాచిత్రం.

సాహిత్య మీమాంస:



జైలు సాహిత్యం

శ్రీ బెల్లంకొండ చంద్రమౌళిశాస్త్రి

"తమసో మా జ్యోతిర్గమయ" ఇది అమృతమైన భారతీయ ఆర్షవాణి. దీన్ని మానవజాతి యావత్తూ తన మేధాశిరస్సుమీద ధరించి అనంతకాలంనించీ మోసుకుని పోతూఉంది;—కఠిన కుటిల మృత్యుకరాళ తమిస్రాగోళంలో కూడా అమృతజ్యోతిని చూపించే దివ్యసందేశమే ఇది!—పారంపరీణంగా వచ్చే చరిత్రను ముఖ్యంగా రెండే రెండు దృష్టులతో చూడటం అవసరమనిపిస్తోంది. కాని మనం ఏదో ఒక లక్ష్యంతోనే చదువుతోంటాం! అది ఎల్లాగంటే: దాని బరువు భారంవల్ల తల కుంగిపోవడమూ కద్దు. పరధ్యానంగా ఉన్నప్పుడు శిరస్సే లేనంత తేలికగా ఉండడమూ ఉన్నదే;—ఏతావతా, ఎప్పుడూ ఒకటే చూపైంది! పక్షిలాగా ఎటుబడితే అటుచూసే చూపులోనే ఉంది ఉత్తరదక్షిణ ధ్రువాల కలయిక కనకాలం! దీన్నే ఇంకోవిధంగా ఉపలక్షిస్తే చరిత్ర చదివేప్పుడు అది కథలాగా—కలలాగా దాటుకుపోవటం ఒకటే—అంతర్వాహినిగా నాటినుంచీ నేటిదాకా కూలంకషంగా ప్రవహిస్తోన్న అమృతాశ ఒకటిన్నీ తప్పక మనకు గోచరిస్తాయి! ఈ రెండో పద్ధతిలోనే ఉంది అభ్యుదయం, దీన్నే విరాళిలో ఆశ అంటున్నారు నేటి మన కొందరు పెద్దలు!—ఇది ఇల్లా ఉండగా కళ్లు మూసుకునీ—తెరిచీ చూసే ప్రకృతి ఒకటుంది! ఆ ప్రకృతినే కవి అనీ—తత్స్థితే కావ్యమనీ హృదయంగల ప్రతీ వ్యక్తీ నిశ్వసించిన పరిమళోద్గారం! అల్లాటిదానికి "నిరుపహతిస్థలంబు, రమణీప్రియదూతిక తెచ్చియిచ్చు కప్పురవిడె, మాత్మకింపయిన భోజనము........."ఇంకా ఏవేవో ఢిల్లీభోగాలు కావాలంటున్నారు పెద్దన్నగారు. దాన్ని పూర్వపక్షం చేయడమే మా ఉద్దేశం కాదుగాని ఇన్ని హంగులూ ఉన్నవాడికి రాచరికమే!! తాను రాజైతే మంత్రులూ, సామంతులూ, ఎంతో సిబ్బందీ గావాలి, రాజుగారి భాండాగారాభివృద్ధికివలె ఈయన కవిత్వానికిన్నీ!—నిజానికి పెద్దన్నగారి హయాంవరకూ ఈపథాన్నే సాగింది రథం. ఆ రథనేమిస్వనాల్లో రథికుడైన కవిరాజును వీథివెంట దండాలూ దస్కాలూ పెడుతూ అన్నమూ, బట్టా అని ఆక్రోశించే అభాగ్యజీవుల పేదగొంతుకలు బధిర శంఖారావాలై - ఆ రథచక్రాల కిందపడి గుప్పెడు ప్రాణాలీన్ని కొండెక్కించుకున్న అనాధజీవుల దరిద్ర శవాలు రుధిరజ్యోతి ర్వీక్షణాలై, పోగా....ప్రపంచం అట్టుడికి, మాడి, పొగచూరి, నేటి ఈ అస్వతంత్ర పతాకానికి చుట్టూ జేరి తాళం వేస్తూ నగ్ననాట్యం చేస్తోంది అర్థం ప్రాణం ఆచార్యస్వాధీనం చేసి!! ఇంతకంటే చెలి ఇంకేముంది?—బ్రతుకంతా బందిఖానా ఐన మనకు స్వేచ్ఛాగానం గావటం ఎప్పటికైనా అవసరమే నన్న సంగతి అంతా ఒప్పుకుంటారు. నోరు తెరచి మాట్లాడ్డం నేరం! నాలుగ్గోడల మధ్యకూ నడిపించారు! మానవుడి ఇతర విషయపరిజ్ఞానంలాగే వాఙ్మయం గూడా అతను గురికావలసివచ్చిన వేదనా - దుఃఖాలలోంచే బహిర్గమించింది!. దానికి చరిత్ర ఫీపున తన్ని హెచ్చరిస్తోంది. "మృత్యోర్మా అమృతం గమయ" అని,—పొంగే స్వతంత్రగీతిక నింకించుకో లేకపోయాం—పెద్దన్నగా రన్న నిరుపహతిస్థలం వుందిగా! అదే జైలు!!......

విలువగలిగిన సాహిత్యం, దాని మూల కీలకం ఆనందాన్నిచ్చే స్థానాన్ని దుఃఖంలోనూ కష్టంలోనూ మాత్రమే కలిగి ఉంటుందిగాని, సౌధాల్లోనూ—సౌఖ్యాల్లోనూ ఉంటం అసాధ్యమే ఔతుంది!—కనక ప్రాప్తించిన ఈ జైలుకన్నా ఇక అవకాశం లేనే లేదు. దీన్నే ఇంకో రింకో రకంగా అనుకోండి. అఖిల భూమీ ఆకళించుకుంది, తెంపు లేకుండా విశ్వజనీనంగా ప్రవహించే జీవధార ఒకటేగా!! దేశకాల పాత్రాతిక్రమమైంది.

మనం స్వతంత్రులంగా ఉన్ననాడు నేటి స్వతంత్రులు, అస్వతంత్రులూ — అనాగరకులూనూ!

అనాదినాడు సామ్రాజ్య స్థాపకుల్లో—శక స్థాపనల్లో మన దొక ప్రముఖభూమిక; అసలు ఈ సామ్రాజ్య దాహం - వాదం నీచమైనదే! ఒకప్పుడు హిమచలోత్తుంగ శృంగాలకు ఎగరవేస్తుంది-ఒకసారి పాతాళగోళంలోకి కుదిస్తుంది!... ఆనాడుగూడా హిరణ్యాక్షు దాహం గలవాళ్ళం కాకపోయినా మనం దాని విసురుకు పతనమవక తప్పిందిగాదు! మన కీ సంగతి జ్ఞాపకం ఉంది. ఈ తృష్ణ దేశాలకు తీరితే నే గాని ప్రపంచానికి శాంతి రాదు. ఈ దిగంబర సత్యాన్ని మనమే ముందు కనిపెట్టాం. దీన్ని గురించి గాంధీజీ ఆవేదన వినండి:

"మనమంతా అంధకారంలో చిక్కుకుని ఉన్నాం. ఒక భారతదేశమేగాదు ప్రపంచమంతా చీకట్లో మునిగి ఉంది. భారతదేశానికి శాంతి కావాలి. ప్రపంచమున్నూ శాంతిని కోరుతోంది" అని.—సరే బాగానే ఉంది. కాని, నేడు మన మెక్కడున్నాం? నేటి స్వేచ్ఛాగాయకులు ఘూకఘోరతిమిరకంఠ కారాగారంలో ఉన్నచోట!!—ఇప్పుడు మన కర్తవ్యం? చెప్పదల్చుకుంది గుండెకు సూటిగా చెప్పటం, చేయదల్చుకుంది రొమ్ము విరుచుకు చేయటం!— ఈ రెండూ దేనికి దారితీస్తై? జైలుగల్లీకి - కాదా చలో ఢిల్లీకి!—

ఇక్కడికిక్కడే ఓ చిన్న మచ్చుముక్క: ముల్కరాజ్ ఆనంద్ ఇంగ్లండునించీ ఇండియా (ఇంటికి) వస్తోంటే అక్కడివారు సమ్మానించారు. ఆ సభలో ఆయన, 'భారతదేశ రాజకీయ పరిస్థితులు దుర్భరంగా ఉన్నై. దానివల్ల అభ్యుదయరచయితలూ - కళా ప్రవీణులూ అభివృద్ధికాటంకాలైన సాంప్రదాయాలకింద, రాజకీయ 'నిర్బంధ' విధానం మధ్య ఉక్కిరిబిక్కిరి అయినారు. నా వరకు నాకు ఇంగ్లీషులో తప్ప మరి ఏ యితర భారతీయభాషలోనూ రాయటానికి వీలైందికాదు! ఏమంటే నేం జెప్పదల్చుకుంది చెప్పటానికి వీలే ఉండదు!" అన్నాడు.

ప్రాపంచిక సౌఖ్య-తృప్తి; వీటిలోంచే వాఙ్మయం సామాన్యంగా వృద్ధిపొందలేదు. ఎంచేతంటే అవి గొప్పవాణ్ణిగూడా నాశనంచేసి తీర్తాయి! కాని, ఇల్లా నాశనం చెయ్యబట్టమే గొప్పవాఙ్మయసృష్టికి దారితీస్తుంది. సాటువలు చూపుతా:—

ఒకసారి, అంటే 17 వ శతాబ్ది ప్రథమపాదంలో బెడ్‌ఫర్డుషైర్‌లోని ఎలిస్టో అనే స్థలంలో పాపం నిరుపేదవాడు పాత్రసామగ్రికి మాట్లు వేసేవృత్తిలో జీవించేవాడు 'జాన్‌బనియన్' అనే అతను—ఇతగాడికి స్వర్గనరకాలు కల్పితాలు కావనే నమ్మక ముండేది. ఉంటమే గాదు, ఈ విధమైన ధర్మోద్బోధ చేసేవాడు; ఈ ద్రోహానిగ్గాను ప్రభుత్వం అతణ్ణి జైలులో పెట్టింది. ఇదీ ఒకందుకు మంచిదే అనుకున్నాడు అతను. ఉపాధికేటూ తడుముకోనక్ఖర్లేదు. అవసరంగా - అనవసరంగా చిత్తవృత్తిని కళ్ళెలపరిచే సంయోగ వియోగాది ఆకులత లేదు. ఈ అవకాశాన్ని నా మూలప్రకృతి గర్భగుడి నిర్మాణానికి వినియోగించి ప్రేమజ్యోతిని వెలిగించాలనుకున్నాడు. 'ఆగా జైలు'లో జగద్విఖ్యాతమైన 'పిల్‌గ్రిమ్స్ ప్రోగ్రెస్' అనే గ్రంథాన్ని రాసేశాడు:-అదే 17 వ శతాబ్దంలో 'హ్యూగో గ్రోటియస్' అనే 'హాలెండు' దేశస్థుడు. వకీలూ, వేదాంతీనీ; అతనికిన్నీ ఆ దేశంలో నాడున్న ప్రజాస్వాతంత్ర్యాన్ని పురస్కరించుకుని ఆ జన్మాంత శిక్ష విధించబడ్డది. కాని, ఎల్లాగో రెండేళ్ళు ఖైదు ననుభవించాక తప్పించుకు పారిపోయాడు. ఆ రెండు సంవత్సరాలూ అతను సారస్వత, వేదాంత సాంబంధికరచనలు చేస్తోండేవాడు. ఈ విషయమై ప్రస్తావిస్తూ 'బెంజామిన్ డిజ్రేలీ' అనే 19 వ శతాబ్దపు సుప్రసిద్ధ ఆంగ్ల రాజకీయవేత్త ఇల్లా అన్నాడు, "ద్వీపాంతరవాసం పంపబడిన మామూలు మనుష్యులు దాంట్లోంచీ బైటికి వస్తే భావికాలాన్ని గూర్చి నిరాశ పడతారు. వాఙ్మయారాధకులు మాత్రం అక్కడ గడపిన రోజులే తమ జీవితంలో మధురాతి మధురాలైన రోజులుగా ఎంచుకుంటారు"అని;—ఇల్లాగే ఫ్రాన్సులోనూ 18వ శతాబ్దంలో మతవిషయంలో నూతన భావాలు వెదజల్లిన నేరానికి 'వాల్టైర్' అనే కవి జైలులో పెట్టబడి— దేశభ్రష్టుడుగాకూడా చెయ్యబడ్డాడు. ఇతడు జైల్లో ఉన్నప్పుడు పద్యాలూ—గద్యాలూగా అపూర్వగ్రంథసంచయాన్ని సృష్టించాడు. ఆనాటి పూర్వాచారపారీణులంతా ఇతన్ని ద్వేషించేవారు. ఇతను సత్యవిమర్శ చేస్తోండడంవల్ల ఇప్పటికీన్నీ 'జనీవా' కు సమీపంగా వున్న 'ఫెర్నీ' నగరంలో ఇతని శిథిల గృహాన్ని చూట్టానికి జనం యాత్రకువస్తార్!;—స్పెయిన్‌లోనున్నూ 'సెర్వాంటెస్' అనే గ్రంథకర్తను బందీనిచేస్తే అక్కడే 'డాన్‌క్విక్సోట్' అనే చక్కని నవల రాశాడు. ఇక అజేయమైన 'రెడ్‌ఆర్మీ' ని నిర్మించి సోవియట్ రాజ్య సంస్థాపనకు ఇతోధికంగా తోడ్పడ్డ 'ట్రాట్స్కీ' 20వ శతాబ్ది ప్రప్రథమ పాదంలోవాడు. ఇతనిమీద సోషలిస్టు కుట్రదారు, అనేఅభియోగం వేసి దేశభ్రష్టుణ్ణి చేసింది నేటి స్టాలిన్‌గారి రష్యా ప్రభుత్వం. ఇతను మొదట్నించీ ప్రజోద్యమాలు లేవదీస్తూ శ్రమించిన వ్యక్తే; ఆఖరికి 1927 లో ట్రాట్స్కీనీ, అతని అనుయాయులనూ రష్యానించీ 'అల్మా అటా' అనే భయంకర మలేరియా ప్రదేశానికి వెళ్లగొట్టారు. వక్తవ్యాంశం: అక్కడ వుండీగూడా వ్యాసాలూ—గ్రంథాలూ రాసి తన ప్రచారం సాగించుకున్నాడు. ఇదంతా గతం మరచిన విదేశీయుల దండకవితే;—నేడు వీరే స్థితిలో ఉన్నారు? అని కాలపురుషుడు మనల్ని ప్రశ్నిస్తున్నాడు. అస్వతంత్ర దేశాల్లో మగ్గిపోయే మానవులకు సానుభూతి జాపేస్థితిలో మే మొక్కళ్లమే ఉన్నాం! అని సమాధానించగలం—

ఆనాడు ప్రపంచ కారాగారం సృష్టించిన సాహిత్యంలో ఏదో అజ్ఞాతదోషానికి ప్రత్యామ్నాయంగా తండ్రి విధించిన అత్తవారిల్లు విడి ఖైదు శిక్షలో 'భారవి' మహాకవి రాసిన కిరాతార్జునీయమూ - కంచర్ల గోపన్న భద్రాచల రామాలయ నిర్మాణం. అన్నదానాదులు ఇది ప్రజాద్రవ్యం అదీ ఉద్దేశంతో ప్రజాభిమత కార్యాలకు వినియోగించినందుగ్గాను 'గోలకొండజైలు'లో వెయ్యబడి పాడుకున్న పాటలూ పద్యాలూ! - చిన్నతనంలోనే నిర్హేతుకంగా సవతితల్లి చేత చెఱలో తోయించబడ్డ బహుసాధువైన 'నాసిరుద్దీన్ మహమూదు' ఖురాన్ పరిశుప్రతులు రాయడమూ మినహాయిస్తే సర్వం సంపూర్ణం అనడానికి తగిన హోదాను ఒక్క భారతదేశమే నిలపాల్సి ఉండెను. మన కా లోటు కలుగనీయని పుణ్యజనులకు కృతజ్ఞులం అవుదాం. మనం కృతజ్ఞత చూపినందుకు మన ముందుతరాలవారు మన నెలాగూ సహించరు!!

నిజానికి అవసరమైన భావోద్వేగమూ—ఆవేశమూ లేనప్పుడు సాహిత్యసృష్టికి జరిగే ప్రయత్నం గూడా లోపిస్తుంది. దుఃఖమూ—ఒత్తిడీ హృదయంలో దాగివున్న శౌర్యం తీవ్రమైన భావోద్రేక రూపంగా పైకివచ్చి మంచి సాహిత్యాన్ని సృష్టిస్తుంది. మనవేదాది వాఙ్మయాన్ని బట్టి చూస్తే మన జీవితం ఒక పెద్ద ఖైదుఖానా: దీన్నీ సంకెళ్ళనూ పగలగొట్టుకు బైటపడదామని ఆత్మ సతత ప్రయత్నం; అసులభమైన—వ్యాకుల పూరితమైన ఆక్రందనం ప్రపంచంలోని కళాత్మకమైన సృష్టిలో మనకు కనబడుతుంది—వినబడుతుంది; కవిత్వమూ—వేదాంతమూ—సారస్వతమూ—మతసిద్ధాంతాలూ, వీటి రూపేణా వైజ్ఞానికుడు గూడా తన మార్గంలో మానవుడి బరువును తగ్గించడానికై ఉత్తమతమమైన వస్తువులను సృష్టించటానికి ప్రయత్నిస్తాడు. అందరికంటే తక్కువగా నటించాల్సిన రాజకీయవేత్తకూడా తన రాజకీయ పంథాలలో ఒక విధమైన సౌందర్యం గొప్పతనం చూపటానికి యత్నిస్తూన్నట్టు మనం గ్రహించగలం! జైలు స్వాభావిక స్థితికి ఎంత వ్యతికరంగా కనబడుతున్నట్టు మనం తెల్సుకుంటామో—చూస్తామో, ప్రభుత్వంచేత సంఘంనించీ దూరంగా ఉంచటంకోసం స్థాపించబడ్డది జైలు!, 'జెఫ్రె మిషెల్' అనే అతను 'జైలు' అంటే మనుష్యుల్ని సజీవులుగా పాతిపెట్టే గోరీ" అన్నాడు.

[16 వ పేజీ చూడుడు]



భారత ప్రభుత్వ, ఆరోగ్యశాఖా మంత్రిణి, శ్రీమతి రాజకుమారి అమృత కౌరుకు, మద్రాసులో అఖిలభారత మహిళాసంఘ సమావేశ వలంటీరు దళాలు స్వాగతమిస్తున్న దృశ్యం.

నెరసిన వెంట్రుకలఔషధము

రంగు పూయనక్కరలేదు. ఆయుర్వేద చికిత్స. తెల్లని, రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో, డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచమైయుండిన రూ 2-8-0; మధ్యరకమైయుండిన రూ 3-8-0; పూర్తిగా యుండిన రూ 5-0-0.

గమనింపు:-ఇది మెదడుకు కంటికి మంచి పోషణ విచ్చు ఔషధము.

Kesh Ranjan Aushadhalaya,
M. 63, P.O. Ranigani (Burdwan.)

అంబరాంబుజాలు

విమర్శనాత్మకమైన కల్పనా కథ

శ్రీ పంతుల శ్రీరామశాస్త్రి

రామనారాయణ ఒక రచయిత. లోకంలో అతడు విమర్శించబడినంతగా మా స్నేహితులలో మరెవ్వరూ విమర్శించబడలేదు.

మా పూర్ణయ్య మొదటినించీ శకునపక్షి అనీ (శకుని అనీ) బిరుదు సంపాదించిన మనిషి, హాయిగా ఇంట్లోనూ వీధిలోనూ తింటాలు పెట్టుకుంటూ కుటుంబ ప్రాణ అఖండంగా చేసుకొంటున్నాడు. వాడిగురించి ఎవ్వరికీ ఏ విచారమూ లేదు.

సుబ్బారావు స్కూలుఫయినలుతో చదువు మానేసినా, అదృష్టవశాత్తు రైల్వేలో ఉత్తరాదిలో ఏదో ఉద్యోగం లభించింది. అక్కడ వాడు ఎలా ఉంటున్నాడోకాని, ఇటు వేపు వచ్చినప్పుడల్లా నూటలోనే ఉంటాడు. వాళ్ళ ఆఫీసు గొప్పతనమూ, ఆఫీసర్ల జీతాల వివరాలూ అన్నీ తనకయినట్లుగానే కబుర్లు చెప్తాడు. వాణ్ణి చూసి ఎవర్నూ జాలిపడరు. చాలామంది బంధుమిత్రులు ప్రయోజకుడంటారు. ఆ మాటతో ఏకీభవించనివాళ్ళు సామాన్యంగా మాట్లాడకుండా ఊరుకుంటారు—ఒక్క రామనారాయణ తప్ప.

సంజీవరావుకి స్వంత దుకాణం ఉంది. స్కూలుచదువులో కనబడని తెలివితేటలు దుకాణం గడపడంలో అద్భుతంగా బైట పడ్డాయి. ఇప్పుడున్న ఇలు పడగొట్టించి పెద్ద సిమెంటుమేడ కట్టిస్తాడట వాణ్ణి చూసి ఎవళ్ళయినా ఈర్ష్యపడాలి గాని, జాలి పడ నక్కరలేదు.

ఇక నేను—నాగురించి చెప్పకలసింది చాలా ఉంది. (ప్రతివాడికీ, తనగురించి లోకానికి తెలియజేయవలసింది చాలా ఉన్నట్టే ఉంటుంది)—కాని ఇక్కడ జాగా చాలదు, సమయంకూడా కాదు—నేనూ చాలా ఆశయాలూ, ఆశయాలూ వ్యర్థమై, పొట్టకోసం ఇక స్పెక్టరుగిరీ అనే పడవతో దైనికచర్య అనే నదిని ఈదుకొని వస్తున్నా ననడం చాలును ప్రస్తుతానికి.

ఇంకా ఎందరెందరో ఉన్నారు—రామ్మూర్తి, నరసింహం, కాళిదాసు, రంగారావు, నారాయణశాస్త్రి, వెంకటరమణరావు—అందరూ అన్ని రకాల జీవితమార్గాలనూ అనుసరిస్తున్నారు. అందరిగురించీ లేని ఈ జాలిపడడమూ, విమర్శనా ఒక్క రామనారాయణగురించే ఎందుకు రావాలి?

* * *

రామనారాయణకి తల్లిదండ్రులను పోగొట్టుకొన్న దుఃఖమూ స్వేచ్ఛా రెండూ చిన్నతనంలోనే లభించాయి.

అందుకు ఫలితంగా అతని స్కూలుచదువు స్కూలు ఫయినలు పూర్తికాకుండానే పొంతమయింది.

ఆమాత్రం చదువుతో అతను ప్రయత్నిస్తే ఏదో ఒక పని దొరికి ఉండును. కాని, తనకు దొరకడానికి సావకాశం ఉన్న ఉద్యోగాలమీద అతనికి మోజు లేదు. దొరకనివి ఎల్లానూ దొరకవు. ఇంతకీ అంత అవసరం ఉంటుం టనే కనబడలేదు. తరిమి చెప్పేవాళ్లుకూడా లేకపోయేరు. రాగాపోగా అతడు నిరుద్యోగిగా ఉండిపోయేడు. మొదట్లో ఏ పెద్ద ఉద్దేశమూ లేకపోయినా, రానురాను తాను ఉద్యోగం చెయ్యకపోడానికి ఎన్నెన్నో కారణాలను కల్పించుకొన్నాడు రామనారాయణ. అతడిమీద వచ్చే విమర్శనల్లో అతడు ఉద్యోగం చెయ్యకపోడంకాదు, అందుకు ప్రయత్నించకపోవడం ఒక ముఖ్యాంశము.

"ఎందుకు ప్రయత్నిస్తాడు? అబ్బ ఆ ఉన్న నాలుగురాళ్ళు విపోతేనే గాని బుద్ధిరాదు."

"తానేం చమటోడ్చి గణిస్తే కదూ డబ్బులో ఉండే విలువ తెలియడానికి? చెయ్యికాల్తేకాని ఆకులు పట్టుకోడు. ఇలా ఖర్చు పెట్టతగదు. ఎంతలేసి వాళ్ళనీ కాదంటూ పెద్దపెద్ద కబుర్లు చెప్పినట్టుకాదు. ఆర్జించమనూ—అప్పుడు చూస్తాం అయ్యగారి ప్రజ్ఞ."

"పితృపితామహార్జితమైన భూములు ఇప్పటికే సగంపైగా అమ్మేసేడు. మరొక్క పదేళ్ళ నాడు దమ్మిడీకి గతిలేని బికారి కాకపోతే నేను చెవి కదపా ఇస్తాను"

—ఇది బంధువుల్లో అతణ్ణిగూర్చిన సంభావన వైఖరి.

బంధువుల్లో అతడికి పెద్దస్థానంలేదు. ఎల్లా వస్తుంది? పెద్ద రాబడి లేదు. ఉద్యోగమైనా లేదు. అంతకంటె ఏం కావాలి—అప్రయోజకుడుగా లోకంలో లెక్కకి రావడానికి? కాని, అతడికిమాత్రం తనమీద తనకి చాలా గౌరవం ఉంది. ఆ గౌరవభావం ఇతరులలో లేనప్పుడు దానిని రాబట్టడానికి ప్రయత్నించి లాభం లేదన్న సంగతి అతనికీ తెలుసును.

అందమూ, ఆనందమూ అంటే ఏమిటో తెలుసుకోని బంధువుల సంకుచితత్వాన్నీ, తాను సుఖపడకూడదు, తమకంటె గొప్పవాడు కాకూడదు అన్న అసహనాన్నీ అతడు సహించలేకపోతేడు. ఉపేక్షను, ఉదాసీనత్వాన్ని అమితంగా ప్రదర్శించి వాళ్ల ఒత్తిడి తగ్గించుకో గలిగినందుకు తనను తాను అభినందించుకొన్నాడు.

తాను నిజంగా కాలాన్ని వ్యర్థపుచ్చుతున్నాడా?

లేదే—తాను ఎన్నెన్ని ఉద్గ్రంథాలు చదివి జీర్ణం చేసుకొన్నాడు! ఎంత సూక్ష్మంగా ప్రకృతిపరిశీలనం సాగించాడు. తాను ఏ గుమాస్తాపనో చేసుకుంటూనో, ఉండిన మడిచక్కలు దున్నుకుంటూనో ఉండే మాటైతే, తాను సముపార్జించిన ఈ జ్ఞానమంతా లభించడానికి వీలుంటా? తన రచనల్లో తన విజ్ఞానం అంతా ప్రతిఫలించవద్దూ?

వాళ్ళ కిదంతా అర్థమయితేకదూ! మహా ఏమిటి రాశాడులెద్దూ. ఈమాత్రానికి ఉద్యోగం చెయ్యడం మానుకోడం ఏమిటి? పోనీ అంతగా వ్రాసుకోవాలంటే, ఏదో పని చేస్తూనే గంటో, రెండుగంటలో తోచినప్పుడు వ్రాసుకోకూడదా అంటారు. అలా చేయడానికి ఇదేమీ మనస్సూ హృదయమూ లేని వ్యాయామమూ అని నవ్వుకొనేవాడు రామనారాయణ.

తన రచనలను అప్పటప్పటికి, చూసికూడా తనకు ఇవ్వవలసిన కనీసస్థానాన్ని ఇవ్వకపోవడం పరమఅన్యాయంగా రూపిస్తుంది రామనారాయణకు.

అయితే ఒకనాడు ఈ ధోరణి అంతా మారుతుందనీ, తనను పనీ పాటూ లేనివాడని అన్న వాళ్ళే తనను ఎంతో గొప్పవాడనీ, తన పనిని ప్రపంచంలోని చాలా ముఖ్యమైనపనుల్లో ఒకటి అనీ, అనవలసివస్తుం దని అతడి దృఢవిశ్వాసము.

ఎవరికి తగిన స్నేహితులు వారికి లభిస్తూ ఉంటారు. రామనారాయణ స్నేహితు లందరూ అంతో ఇంతో రచయితృలక్షణాలు కలవాళ్ళే.

బంధువులలో మృగ్యమయిన సౌజన్యమనే సుగుణం అపారంగా గోచరించింది రామనారాయణకు తన స్నేహితులలో.

బంధువులతో మాట్లాడినప్పటివలె స్నేహితులతో ఎంతసేపూ ఇళ్ళూ, వాకిళ్ళూ, భూములు, ఆస్తి, అప్పు—మొదలయిన వాటిగురించి మాట్లాడనక్కరలేదు. సంఘం గురించి, దేశంగురించి, ప్రపంచం, గురించి, మతంగురించి, మానవజాతి గురించీ సోల్లాసంగానూ, సావేశంగానూ చర్చించవచ్చును. తామూ ఎంతో ఉన్నతులయినట్లు పరస్పరం నచ్చచెప్పుకో వచ్చును.

ఇక తన యథాశక్తి స్నేహితులకు కాఫీ ఫలహారాదులు సరఫరా చేసినా, చేయకపోయినా చిక్కులేదు. చేస్తే ఒక లాంఛనం; చేయకపోతే ఒక ప్రత్యేకత.

ముఖ్యంగా స్నేహితు లెన్నడూ తన ఆర్థిక విషయాలను చర్చలోనికి తీసికొని రారు. అంతేకాదు, తాను సిగ్గుపడవలసిన విషయాలే ఉన్నట్లు తోచవు స్నేహితుల మధ్య అతనికి.

స్నేహం చాలా ఉన్నతమయినదిగా తోచింది రామనారాయణకి. అందులో ముఖ్యంగా ఒక రిద్దరితో స్నేహం జన్మజన్మల నుండి వస్తున్నదేమో నన్నంత గాఢంగా హత్తుకొన్నది. చాలా విషయాల్లో అభిప్రాయాలు ఏకమయేయి.

పై విధంగా స్నేహాన్ని గురించి ఊహించిన రోజులను తలచుకొని రామనారాయణ ఇప్పుడే విధంగా ఊహిస్తున్నాడో! కాని, తన సాహచర్యం మూలంగానే తన స్నేహితులు ఈమాత్రం వాళ్ళు కాగలిగేరని ఇప్పటికీ నమ్ముతూంటున్నా డనడానికి సావకాశం చాలా తక్కువ.

* * *

స్నేహం కూడా కొన్నాళ్ళకి నీరసంగానూ భారంగానూ కనిపించింది రామనారాయణకి. బంధువులు సూటిగా పాతబోధ అనే పేరుతో తమలోని విషాన్ని (కర్కశం) వెళ్లగక్కుతారు. స్నేహితుల్లోనూ అది ఉండకపోదు. అంతకంటె కూడా ఎక్కువగా ఉంటుందేమో, తామూ ఒక క్షేత్రంలో కృషిచేయటం చేత! అయితే, ఈ విషయాన్ని వీళ్లు అతి నేర్పుగా అణచి ఉంచుతారు. తమను పొగుడుతున్నట్టే ఉండి, వెనకాతల, తమ మహా తెలివి తేటలకీ, వ్యంగ్యపుం దక్షతకీ తనను అపహాసం చేస్తారు. (చెత్త) పత్రికలలో తమ పేరు అచ్చయి వచ్చినప్పుడల్లా ఊరంతా డప్పు వేసుకొని చాటే పెద్దమనుష్యులు కూడా తననుగురించి గాలికబుర్లు తేలికగా చెప్పడమే. నిన్న మొన్నటి కొక్కలు రాని రచయితలు కూడా తనుకూ ఏవో అభిప్రాయాలూ, ఒక శైలీ ఉన్నట్లుమాట్లాడబోతే రామనారాయణ నవ్వకోకుండా ఉండలేడు. వాళ్ళ కీసెందుకు, వాళ్ళకు ఆరాధ్య దైవతములవంటి మహాపేరుపొందిన రచయితలే తనకంటికి అతిసామాన్యులుగా కనిపిస్తూ ఉంటే—

'ఏమిటి పోనిద్దూ..' లో ఎంతసేపూ భాషా కటాటోపమే కాని అసలులోతూ, మన స్తత్వవిశదీకరణా ఇవేవీ లేవు.

"ఆఁ సరే...గురించా? మన తెలుగులో అసలు ఆ రకం రచన అంటూ ఉంటేకదూ. అందుచేత సరే, తెలుగువాళ్ళలో అంటే నాకేం అభ్యంతరం లేదుకాని, అతణ్ణి ఒక పెద్ద రచయితగా చెప్పకండి.

"...యేనా—ఇంకా అమ్మమ్మ కథలు చెప్తూంటే, సారస్వతం ఇంత అభివృద్ధిపొందిన ఇరవయ్యోశతాబ్దంలోకూడా ఏవో పాతసిద్ధాంతలను పట్టుకొని ఛాందసంగా జిడ్డోడుతూ—ఎందుకూ అది ఇంగ్లీషులోకి అనువదించి చూడండి; అప్పుడు దాని నిజమయిన విలువ బైటపడుతుంది.

—ఇదీ తెలుగు రచయితలగురించి అతడి ధోరణి. అతడి దృష్టికి ఆగే రచయిత అంటే, అసమం ఒక నోబెల్ ప్రైజ్ (Nobel Prize) పొందినవాడో, పది పదిహేను భాషలలోకి అనువదింపబడిన పుస్తకాలు కలవాడో అయి ఉండాలి.

రానురాను అతడికి స్నేహితులుకూడా నచ్చకపోడానికి వాళ్ళల్లో తాను మెచ్చుకోదగినంత ప్రతిభ లేకపోవడమే కాకుండా, తన ప్రజ్ఞావిశేషాలను సరిగా అర్థంచేసుకోలేని గొప్పలోపం ఒకటి ఉండడమే కారణం.

తనతో ముఖాముఖి అనకపోతే నేమి—బంధువులలో ఉన్నటువంటి అభిప్రాయాలే వాళ్ళలోనూ తన గురించి ఉన్నాయి. వాళ్ళంతా దినం గడవకో, సారస్వతంమీద విశ్వాసం లేకో ఏవేవో ఉద్యోగాలను ఆధారంపెట్టుకొని యథాశక్తి ఉపలబ్ధి అన్నట్లుగా సారస్వతసేవ చేస్తున్నారు. అటువంటివాళ్ళు కేవలం సాహిత్యంకోసమే జీవితాన్ని మీదుకట్టిన తనను తేలికగా చూస్తు రంటే వింత ఏముంది?

తానొక రచయితగా గొప్పవాడు కావాలి. తనమూలంగా బాగా ఆర్జించాలి; తను వృథాగా గడిపే ననుకొన్న కాలమంతా ఎంత ఉత్కృష్టమైనదో ప్రపంచానికి తెలిసిరావాలి. ఇప్పుడు తనను ఈసడించిన ప్రపంచమే తనను అప్పుడు బ్రహ్మరథం పట్టుతుంది. అంతవరకూ స్నేహితులూ, బంధువులూ అందరూ కంటకప్రాయులే.

నిజానికి గాయమన్నది ఉంటే, మరేదీ గ్రుచ్చుకోకపోయినా నొప్పిగానే ఉంటుంది. ఆ నొప్పితోనే. అతడు స్నేహాన్నికూడా అతి నేర్పుగా తెంచి తన తలను, కాళ్ళనులోపలకు లాక్కున్నట్లుగా ఉపసంహరించుకొన్నాడు.

ఒంటరిగా నిశ్శబ్దంగా తపస్సు చేయసాగాడు, తన ప్రతిభను లోకంముందు అద్వితీయంగా ప్రదర్శించేటందుకోసం.

అతడి తపఃఫలిత మేమిటో తెలేవరకూ లోకం ఊరుకోగలదా!

"మను పేమిటో రాశేవాడు, ఇప్పు డదీ లేదయ్యా—అంతే, ఇక మరి రాసే దేమిటిలే" అని కొందరూ—

"వ్రాయవచ్చును, కాని అంత స్వల్పంగా రాయడానికి, ఏమిటో కొండను తవ్వి ఎలుకను పట్టడం—నాకేం నచ్చలేదు—" అని మరి కొందరూ—

"సామాను మన అందరిమీదా ఉంటుంది కాబోలు దాడి! నేనుగాని ఏమీ—చేబదులు పుచ్చుకొని మరిచి పోలేదుకదా—చిరస్థాయిగా పుస్తకంలో పేరు ఉండిపోతుంది" అని కొందరు సన్నిహితులూ—

"ఏమి వెఱ్ఱినాటలు! మరొక పదేళ్ళయినా పట్టనా, ఈ డజ్బైపేజీలగ్రంథం తయారుకావడానికి......" అని వారి స్నేహితులూ.

"పదేళ్ళలో రావడం నిశ్చయమే నంటావా? ఏమో నా కదివట్టి గగనారవిందమో ననిపిస్తున్నది" – అని వారి వాతకాంక్షులూ.

"గ్రంథం గురించి అలా అనడానికి వీల్లేదు. ఎప్పటికయినా వచ్చితీరుతుంది. అయితే అందులో ఏవిషయాలుంటాయో, ఇవాళే కావలిస్తే నేను వ్రాసి ఇచ్చేస్తాను" అని కొందరు సాహిత్య జ్యోతిష్కులూ—

"ఏదో రాస్తున్నామంటే బాధ లేదయ్యా. ఆ కబుర్లూ అవీ చూస్తే మిన్ను ముట్టిపోతుంటాయి—"


"అవే అంబరాంబుజాలు—

—ఇదీ అతడి రచనలగురించిన ప్రాసంగిక ధోరణి.

ఇంకా కొందరు అతనితో ప్రత్యేకవ్యక్తిగత కారణాలవల్ల వైమనస్యాలు వచ్చిన ప్రముఖుల చేత అతడే ప్రధానపాత్రగా కలిగిన రెండు మూడు నీతిబోధకము లయిన కథలు విరచించబడ్డాయి—నీతిబోధకములని ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే అవి—"చెరపకురా చెడెదవు—" మొదలయిన వాచకపుస్తకాలలోని కథలవలె—కథంలో మునిగి తేలుతున్నవారు తప్ప, తక్కినవా రెవ్వరూ రచయితలు కావాలని ప్రయత్నించటం పరమ అవివేకం— అనే

(20 వ పేజీ చూడుడు)

యుద్ధానికి పూర్వపు ధరలకన్న తక్కువ



స్విస్ రకం. సరిగా టైంచూపును. ప్రతిదీ 8 ఏళ్లు గ్యారంటి. రాళ్లు అమర్చబడినది.

గుండ్రం లేక చతురం క్రోమియంకేసు	రు. 20/8
.. .. మేలిరకం	రు. 25/-
బిల్ల వరుపు ఆకారం క్రోమియంకేసు	రు. 30/-
.. మేలిరకం	రు. 38/-
రోల్డుగోల్డు (10 సం॥ గ్యారంటి)	రు. 55/-
రెక్టాంగ్యులర్, టానూ, లేక వంపుగలది	
బ్రైట్ క్రోమియం కేసు	రు. 42/-
రోల్డుగోల్డు (10 సం॥ గ్యారంటి)	రు. 60/-
15 రాళ్ళు రోల్డుగోల్డు	రు. 90/-
రోల్డుగోల్డు 15 రాళ్లు.	రు. 75/-


అలారం టైంపీసు

ధర రు. 20/-, రు. 22/- మేలిరకం రు. 28/-


పోస్టేజీ, ప్యాకింగు రు. 0-12-0

UNIVERSAL WATCH Co.,(A.P)
Post Box No. 11401, Calcutta 6.


వ న చ ర



"ఈ దీర్ఘకంఠం–దీన నేత్రం!"
"జిరాఫీ" అనబడే పొడలలొట్టియ.



"సాయంకాలే వనా




భు క్కికి వే



వానరా! సిగతి ఏమి గా!






"ంలితమూలైన


విహార రంగం




...ంతే చంద్రకాయాం" —జలవిహారం.



"పాపుజల పానార్థమై" —గజేంద్రు...




...యత్రిటుంచె" —బాతులమందల ఆకలివేళ.




...దర్భ కబళంబుల లేళ్లకు నిమ్మ" —భర్తృహరి.





చిన్నవాని [illegible]




బాలానందం

★

పిల్లల నవల:

వెర్రోడి బొమ్మ



శ్రీ సత్యనారాయణ శ్రీవాస్తవ

౨౦

పినాకం పట్టుబడగానే ఏడ్చి మొత్తుకొని గోలెత్తిపోయాడు. ఎవరైనా వచ్చి విడిపిస్తారేమో అని మొత్తుపెట్టుకున్నాడు. కాని ఏమీ ప్రయోజనం లేదు; కనుచూపుమేరలో మనిషిమాత్రుడు కనిపించలేదు. ఇళ్లు కూడా లేవు. ఇంతలో చీకటి పడిపోయింది. ఆర్చిఆర్చి పినాకయ్య సొమ్మసిల్లిపోయాడు. ఆయినుపబోనులోని ఊచలు కాళ్లకి గ్రుచ్చుకుపోయి బాధపెట్తోంది; అదిగాక ఆపొలాల్లో, చీకటిలో ఒంటరిగా, ఉండడానికి భయం. చివరికి ఒక మిణుగురుపురుగు ఎగరడం కనిపించింది.

"ఓ పురుగా! నీకు పుణ్యం ఉంటుంది. నన్నీ బాధనించి విడిపించుమూ!" అని మొత్తుపెట్టుకున్నాడు.

"అయ్యో పాపం!" అని ఆపురుగు జాలిగా చూచి "నువ్వీ ఇనుపబోనులో ఎలాగ చిక్కుకున్నావు?" అని అడిగింది.

"ఇక్కడ ద్రాక్షపళ్లు కనిపించాయి. కోసుకుందాం అనుకున్నాను?"

"ఆ ద్రాక్షపళ్లు నీవా?"

"కావులే."

"నివి కానివి తీసుకొమ్మని యెవరు చెప్పారు నీకు?"

"ఆకలేసింది"

"నీది కానిది ఆకలయితే మాత్రం తీసుకోవడం తప్పు కాదూ?"

"నిజమే, నిజమే మరి; ఇంకముందు ఎప్పుడూ అలాగ చెయ్యనులే" అని పినాకయ్య వెక్కి వెక్కి ఏడ్చాడు.

ఇలా మాటలాడుకొంటూవుంటే అడుగులచప్పుడు వినిపించింది. ఆ పొలం కాపు వగర్చుకుంటూ వచ్చాడు. రోజురోజూ తన పొలంలోని కోడిపిల్లల్ని కాజేస్తూవున్న బావురుపిల్లి దొరుకుతుందేమో అని అతని ఆత్రం. బోనులో పడ్డదాన్ని చూద్దామని చేతిలో లాంతరు పైకి ఎత్తేటప్పటికి బావురుపిల్లికి బదులు బుడతపిల్లవాడు కనిపించాడు.

"ఆరి దొంగా! నువ్వట్రా నా కోడిపిల్లలు కాజేస్తూవున్నది!"

"నేను కానండి. ద్రాక్షపళ్లు కోసుకుందామని నే వచ్చాను"

"ద్రాక్షపళ్లు కోస్తే - కోడిపిల్లలు కూడా తీసే వుంటావు. ఉండు నీ పని చెప్తాను. నీకు తగిన పాఠం చెప్పాలి" అని ఆబోను తెఱచి, ఆబొమ్మ మెడ పట్టుకొని లాగి ఒక పాతగొడుగు పెట్టినట్టు చంకలో పెట్టాడు. ఇల్లు చేరగానే పినాకాన్ని నేలనేసి కొట్టి, ఒక కాలు పీకమీద పెట్టి అన్నాడు:

"ఇప్పుడు పొద్దు పోయింది. నీ పని రేపు పడ్తాను. మా కాపలా కుక్క చచ్చింది కనక దాని బదులు రాత్రి కాపలా కాయాలి" అని యీ బొమ్మ మెడలో కుక్కకి వేసే ఇత్తడి మువ్వల పటకా వేసి దానితో అక్కడి రాటకి కట్టేశాడు. అది ఎంత గింజుకున్నా తప్పించుకోవడం కష్టం. ఆ పటకాకి పొడుగైన ఇనపగొలుసు కదలకుండా గోడ దగ్గర కట్టురాడుకి తగిలించి ఉంది.

"ఇక్కడ వర్షం వస్తే నువ్వా చిన్న గూడులోకి పోయి ఆగడ్డిలో పడుకోవచ్చు. నాలుగేళ్లనించి అందులో నేమా జాగిలం పడుకొనేది. తెల్లవార్లూ కనిపెట్టుకుని చూడు. దొంగలెవళ్లు వచ్చినా, మొఱగడం మరచి పోకే" అని గట్టిగా చెప్పి, ఆ కాపు తన యింటిలోకి పోయి, తలుపు గడియ వేసుకున్నాడు.

పాపం. పినాకయ్య ఆకలితోటీ భయంతోటీ కొయ్య అయిపోయాడు. మాటిమాటికీ మెడపటకాలో గొంతుక నొక్కకుండా వేళ్లుపెట్టుకొని వాపోవడం మొదలుపెట్టాడు.

"నేను చేసిన చెడు సహవాసాలకి, పాడుపనులకీ తగ్గట్టు మంచి శాస్తి అయిందిలే. కాని, అందరిలాగే మంచి వాడిగా ఉండి, చదువుకొని, పని చేసుకొని మా నాన్న దగ్గర ఉండి, ఇంటిపట్టున ఉంటే నాకీ గతి ఎందుకు పట్టును? ఒక పొలం కాపు ఇంటి కుక్క నయ్యే అవస్థ పట్టింది కదా! నాకు మళ్లీ కొత్త పుట్టక కలగాలి. ఎందుకు, అంతా మించిపోయిన తర్వాత యిపుడు విచారిస్తే ఏం లాభం?"

ఈ విచారంతో గుండెలోని బరువు కొంత తగ్గినట్టయింది. ఆ చిన్న గూడులోకి పోయి, గడ్డిలో పడుకుంటే నిద్ర పట్టి పోయింది.

౨౧

రెండు గంటలకి పైగా అలాగ నిద్ర పోయాడు. అర్ధరాత్రి అయింది. పెరటిలో ఏవో గుసగుసలు వినిపించాయి. గూటిలోనించి ముక్కు పైకి పెట్టి చూశాడు. నలటి బొచ్చుతో నాలుగు జంతువులు కనిపించాయి. అవి పిల్లులలాగ ఉన్నాయి గాని పిల్లులు కావు; బావురు పిల్లులు. వాటికి గుడ్లన్నా, కోడిపిల్లలన్నా యిష్టం.

అందులో ఒకటి మెల్లిగా గూడు దగ్గరకి వచ్చి—

"ఏం కన్న బావా" అని రహస్యంగా పిలిచింది.

"నాపేరు కన్న బావ కాదు?"

"అయితే నువ్వెవరవు?"

"నేను పినాకయ్యను?"

"నువ్వేం చేస్తున్నావిక్కడ?"

"కాపలా కాస్తున్నాను"

"ఈ గూటిలో ఉండే పాత కుక్క కన్న బావ ఏడీ?"

"ఈ వేళ పొద్దున్న చచ్చిపోయాడు"

"చచ్చిపోయాడా? పాపం, మంచి వాడు సుమా! నీముఖం చూస్తే నువ్వు కూడా మంచి కుక్కవులాగే కనిపిస్తున్నావు"

"క్షమించండి; నేను కుక్కను గాను"

"అయితే నువ్వెవరవు?"

"నేను బొమ్మను"

"నువ్వు కాపలా కాస్తున్నావే?"

"అవును. అదొక శిక్ష నాకు"

"అయితే కన్న బావతోలాగే నీతోటీ ఏర్పాటు చేసుకోవడానికి మా అభ్యంతరం లేదు"

"ఏమి టది?"

"ఏమీ లేదు! మేమీ కోళ్లగూడులోకి వారానికి ఓసారి వస్తూ వుంటాం. వచ్చి ఆ రాత్రి ఎనిమిది కోడిపెట్టలు తీసుకొని పోతాం. మాకు ఏడు. నీకు ఒకటి. దానికి నువ్వు మేం వచ్చినపుడు కాపుని లేపకుండా నిద్ర పోవాలి. అంతే యేర్పాటు".

"కన్న బావ అలా చేసేవాడా?"

ఓ, భేషుగ్గా! నువ్వు కూడా అలాగే చెయ్యి. మరి నిద్రపో. నీకు మంచి కోడిపిల్లనిస్తాంలే. తెలిసిందా?"

"తెలియకేం" అని బుజ్జి తిప్పాడు. అంటే, మీ పని చెప్తాలే అన్నట్టు అనుకున్నాడు. ఇంక భయంలేదనుకొని ఆనాలుగు బావుర పిల్లులూ కోళ్లగూటి దగ్గరికి వెళ్లి, చిన్న తలుపు పళ్లతో పైకి లాగి, ఒక దాని తర్వాత ఒకటి

బాలగేయాలు



శ్రీ చింతా దీక్షితులు

(సంపాదించినవి)

45

చిప్పి చిప్పి గోళ్లు
సింగారాయుడి గోళ్లు
తాతాత గోళ్లు
మండావ రాళ్లు

46

అక్కలి కర్రా
ముక్కలి పీటా
జూరొచ్చి జూరొచ్చి
పదినా పదినా!

47

క్రాముడోయి భీముడోయి
అందిపప్పు దేముడోయి
చెన్నపట్నం చెరుకుముక్క
నీకో ముక్క నాకో ముక్క.

48

అట్లతద్దిపాట:

కోటా బురుజాలమీద—లాల్ బావుటా
ముత్యాల్ మోపాల్ మీద—లాల్ బావుటా
నవుబత్ ఖానాలమీద—లాల్ బావుటా
రాజు అంబారిమీది—లాల్ బావుటా.

49

నెల్లికాయ దొంగ నేరేడు దొంగ
పందిట్లో చిన్న పాపాయి దొంగ

50

వెన్నెల పువ్వలు గల్లు గల్లు
పచ్చిబియ్యం పేలాలు

51

పీటకిందా పిడికెడు బియ్యం
పిల్లాల్లారా రండర్రోయి.

లేఖలు



డీ కంట్రోలు ఫలితాలు

ఆర్యా,

బియ్యము తప్ప మిగతా పప్పుధాన్యములకు కంట్రోలు తొలగించినట్లు ప్రభుత్వము ఉత్తరువులు జారీచేసిన దరిమిలా "పప్పు ధాన్యములకు ధరలు తగ్గిన"వని మద్రాసు వర్తకులు ప్రచారము చేయుచున్నట్లు పత్రికలలో చదివియున్నాము. ఇప్పటివరకు, కందులు, పెసలు, మినుములు మొదలగు పప్పుధాన్యములకు, ధరలు కంట్రోలు తొలగింపబడిన దరిమిలా క్రమముగా హెచ్చుచున్నవేగాని తగ్గుట లేదు. ప్రస్తుతపు ధరలు, కంట్రోలు ఉన్నప్పటి ధరలు ఈ దిగువ వుదహరించిన రీతిగా నున్నవి.

కంట్రోలు	కంట్రోలు తీసివేసిన
ఉన్నప్పుడు రు 1-కి	దరిమిలా రు 1-కి
కందులు- $2\frac{1}{4}$ శేర్లు,	$1\frac{3}{4}$ శేర్లు,
పెసలు- $2\frac{1}{4}$ శేర్లు,	2..."
మినపపప్పు-$1\frac{3}{4}$ శేర్లు	$1\frac{1}{4}$ "

పై నుదహరించిన పట్టీ చూచినచో ధరలు ఎంత హెచ్చినది వేరుగా చెప్పనక్కరలేదు. కందులు, పెసలు, మినుములు విరివిగా ఉత్పత్తియగు మా గుంటూరు, కృష్ణా జిల్లాలలోనే ధరలు హెచ్చినపుడు, మద్రాసు ప్రాంతములో ధరలు ఎట్లు తగ్గినవో ఊహించలేకున్నాము. ఇట్టి అసత్యప్రచారము చేయుటకు మద్రాసు ప్రాంత వర్తకు లెట్లు సాహసించినది తెలియకున్నది. అది ప్రజాశ్రేయస్సుకు భంగముకూడా. కాబట్టి ధరల విషయములో ప్రభుత్వమువారు ఆయా ప్రాంతపు ఆఫీసర్ల ద్వారా గాని, కాంగ్రెసు సంఘములద్వారాగాని తెలుసుకొని ప్రజోపయోగకరమగు పంథాలను అవలంబించి, ఆచరణలో పెట్టవలె నని మద్రాసు ప్రభుత్వమును కోరుచున్నాము.

ద. సత్యప్రసాదరావు,
సత్తెనపల్లి.

* * *

"మద్రాసులోని మైలాపూరు మాదే"

ఆర్యా,

చెన్నపట్నం తెలుగుపట్నం అనే సంగతి అలావుంచి మద్రాసులోని మైలాపూరు కర్త లేకుండా ఆంధ్రశిల్పులదే, అనగా మా ముత్తాతలది. అది మా హక్కు. కారణం యేమంటే, కపాలేశ్వరదేవస్థానం మొన్న 12-11-47 బుధవారం ఆంధ్రులను అఖండ కీర్తికాములుగా చేయుచున్న ఆంధ్ర వారపత్రిక ప్రథమపేజీన సర్వాంగసుందరంగా అలంకరించిన ఆలయగోపురం మా ముత్తాతలు ఆంధ్రశిల్పులు ఆంధ్రశిల్ప పితామహులు మైలాపూరు జగన్నాథాచార్యులు, వరదాచార్యులు అనే శిల్పిసోదరుల చేత నిర్మించబడ్డది. నిర్మాణం పూర్తి అయిన తరువాత నిర్మింపజేసిన ధర్మకర్తచేత ఆ శిల్పులకు మైలాపూరు అగ్రహారం బహుమానంగా యివ్వబడ్డది. అప్పటినుండి వారి యింటి పేరు మైలాపూరువారు. అంతక్రితం మా యింటి పేరు కాళహస్తివారు అని వుండేదట. ఇప్పటికి దాదాపు 250 సంవత్సరాల క్రితం సంగతి మా ముత్తాతల తండ్రి తాతలు పేర్లు జగన్నాథాచార్యులు, వరదాచార్యులు అని వుండేవట. ఆ ప్రస్తావన యిప్పటికి అనవసరం కాబట్టి ముఖ్యంగా చెప్పవలసినవి మనవిచేస్తా. పై గోపుర నిర్మాణ కర్తలకు యిద్దరు కుమార్లు. వీరిలో పెద్దవారిపేరు జగన్నాథాచార్యులు. చిన్నవారిపేరు షణ్ముఖాచార్యులుగార్లు. వీరే ప్రభువుల సభలో అఖండ శిలాశిల్ప ప్రజ్ఞా విశేషంచేత శిల్ప గండపెండేరం పొందారు. భరతనాట్యంలో మహోదిట్ట, తెనుగుకవి, మహారసికులు యీ షణ్ముఖాచార్యులుగారే. తిరుపతి వెంకటేశుని సన్నిధి గోపుర మంటపములు అలివేలు మంగాపురంలో మంగత్తాయారు ఆలయములు గోపురమంటపాదులు ప్రాకారతటాకాది నిర్మాణకర్తలు. ఆ యిద్దరకు ముగ్గురు కుమార్లు. పెద్దవారిపేరు వరదాచార్యులు 2వ వారు ముఖాంద్రాచార్యులు. 3వ వారు సోభనాచలా ఆచార్యలు. యీ ముగ్గురలో 2వ వారి కుమార్లు మే మన్నమాట. మైలాపూరు అగ్రహారం మా ముత్తాతలు సంపాదించింది కాబట్టి ధర్మంగా మైలాపూరు మాదే నంటా నేను. మా వంశపారంపర్యంగా యీ వృత్తేగాని అన్యథా యేవిధంగాను పొటానికి వీల్లేదు. తిరుపతి వెంకటేశసన్నిధి గోపురం మొదలుక్రింద అలిమేలుమంగాపురంలో, అనగా చిరుతానూరు ఆలయ గోపురమంటప ప్రాకార తటాకాది నిర్మాతలు ఆంధ్రశిల్పులు మా తాత షణ్ముఖాచార్యులువారు. దక్షిణదేశంలో ముప్పాతికవంతు ఆంధ్రశిల్పుల నిర్మాణమే నని ఆ లిపి చక్కగా చెప్తుంది. చరిత్రచూస్తే మా వంశంవారి నిర్మాణాలు యెన్నో వున్నై. ఒకప్పుడు దక్షిణశిల్పులకు ఆంధ్రశిల్పులు శిల్ప విజ్ఞానభిక్ష పెట్టారని ఆంధ్రులందరూ గుర్తించుకోవాలి. అలివేలు మంగాపురంలో అనగా తిరుపతిలో యెన్ని వందల సంవత్సరాల క్రితమో ఆంధ్ర ధర్మకర్తలు యిచ్చిన భూమి పుట్ర వగైరాలు యింకా దివ్యంగా మా స్వాధీనంలోనే వున్నవి. చారిత్రక విషయాలు యెన్నో వున్నవి.

మైలాపూరు శివగంగాధరాచార్యులు,
బెజవాడ.

* * * *

ధాన్యపు ధర పెంపకము

ఆర్యా,

కొందతి అలజడి, ఒత్తిడిచే మన రాష్ట్ర ప్రభుత్వము బియ్యము మ 1 కి రూ 2-0-0, ఇతర ధాన్యాముల ధర మ. 1 కి రూ 1-8-0 వంతున పెంచినట్లు ప్రకటించియున్నారు. ఇది వరకటి ధరలకే బీదసాదలు ధాన్యమును కొనలేక నానావిధబాధలు కష్టములు పడుచుండిరి. మరల ధరలను పెంచుటవలన బీదలు చాల ఆందోళన చెందుచున్నారు. ఇట్లు పెంచుట ఏవియుక్తమో, న్యాయమో గోచరించుటలేదు. ఈ అదనపు ధర బీదరైతులకుగాని, సామాన్యరైతులకుగాని ప్రయోజనము లేదు. భూస్వాములు మాత్రము ఎక్కువ లాభమును పొందుదురు. ఈ అదనపుధరలవలన లంచగొండితనము, దొంగవ్యాపారము యెటుల నశించునో, నిర్మూలింపబడునో అగోచరము. ఈ అదనపుధర వ్యయమును ప్రభుత్వమువారు భరించుట సమంజసము. అట్లు చేయకున్న బీదసాదలు నానావిధబాధలు, కష్టములకు గురి అగుదురు.

ధాన్యాదులపై కంట్రోళ్లు రేషనింగు తొలగింపకుండుట సమంజసము, శ్రేయస్కరము. ధాన్యాదులపై కంట్రోళ్ళు తొలగించవలెనని మహాత్మగాంధిగారుకూడ చాల పొరపడుచున్నారు. అట్లు తొలగించిన ధరలు విపరీతముగ పెరిగిపోవును. బీదలకు ధాన్యము దొరకుటయే దుర్లభమగును. కాన కావలసినంత ధాన్యము ఉత్పత్తియగువరకు ధాన్యముపై కంట్రోళ్లు, రేషనింగ్ పద్ధతి రద్దుచేయకూడదు. ప్రమాదకరము.

వి. దొండాసాహేబ్,
కలికిరి.

* * *

ఆంధ్రరాష్ట్రి అర్చకసమస్య

ఆర్యా,

అర్చాస్వరూపియగు శ్రీమన్నారాయణుని భక్తిరూపమున నుపాశించి మోక్షసిద్ధిని బడయుటకు దేవాలయవ్యవస్థ కల్పించబడినది. ఈ వ్యవస్థ నిన్న నేడు కల్పించబడినదికాదు. దేవాలయములు ఆగమశాస్త్రబద్ధములు. ప్రతిష్ఠించువాడు ప్రప్రథమమున నిత్య నైవేద్య దీపారాధనలకు కొంత ఆస్తిని ఇవ్వవలె నని ఆగమములు శాసించుచున్నవి. నిత్యనైవేద్య దీపారాధనలను నిర్వర్తించువాడు అర్చకుడు. ఇందుచే నిత్య నైవేద్యదీపారాధనలకు నిర్దేశింపబడిన ఆస్తులన్నియు అర్చకులకు దానము చేయబడినవి. అయితే ఈ భూములు స్వామివారి పేరులతో నుంటూ వున్నవి. ఇప్పుడు ప్రభుత్వశాసనము వల్ల అర్చకుల భూములు స్వామివారి పేరులతో నుండుటచే స్వామివారి భూములుగా స్థిరీకరించుటకు అవకాశ మేర్పడినది. ఇందుచే అనాదిసిద్ధముగా అర్చకులకు దఖలుపడియున్న హక్కు భుక్తములు అంతరించుటకు సంసిద్ధమైనవి.

ఆంధ్రరాష్ట్రమున షుమారు ఇరువై వేల దేవాలయములు గలవు. ఒక్కొక్క దేవాలయముపై ఆధారపడి జీవించుచున్న అర్చకకుటుంబములు షుమారు అయిదింటికి గలవు. ఒక్కొక్క కుటుంబములో అయిదింటికి తక్కువగాని జనసంఖ్య ఉండునని అంచనా వేసినచో అయిదు లక్షల అర్చక జనసంఖ్య కాగలదు. ఈ అయిదులక్షల అర్చక జనసంఖ్య తినకూడును, నిలువనీడయును, లేక నిరాధారమై పోతున్నది. అయిదు లక్షల అర్చకుల జీవనోపాధికి సంబంధించిన సమస్య ఈ శాసనములో వున్నది. మానవ జీవిత క్లిష్ట సమస్యా పరిష్కారమునందు ప్రపంచానుభవమును సద్వినియోగముచేసి యీ అయిదు లక్షల అర్చకుల జీవనోపాధిని కాపాడి రక్షించ వలసినదిగా మంత్రులకు, శాసనసభ్యులకు వినయపూర్వకమగు విజ్ఞప్తి—

డి. హెచ్. వి. రంగాచార్యులు,
తెనాలి.

మెల్లిగా ప్రవేశించాయి. అవి లోపలకు వెళ్లగానే పెద్ద చప్పుడుతో ఆ చిన్నతలుపు పడిపోయింది. అది మూసేసింది పినాకయ్యే! ఇంకా యెక్కడ పారిపోతారో అని ఒక పెద్ద బండరాయి అడ్డుపెట్టాడు.

అపుడు అచ్చు కాపలా కుక్కలాగ మొరగడం మొదలు పెట్టాడు. బౌవౌ బౌవౌ...బౌవౌ!

ఈ మొఱుగు వినిపించగానే కాపు మంచంమీంచి ఒక గెంతు గెంతి, తుపాకీ పుచ్చుకొని కిటికీలోంచి కేకలేశాడు: "ఏమిటి సంగతి" అని.

"దొంగలు దొంగలు!" పినాకయ్య అరచాడు.

"ఎక్కడ ?"

కోళ్లగూడులో"

"వస్తున్నా."

క్షణంలో కాపు బయటికి వచ్చి, కోళ్ల గూడు తీసి అందులో నాలుగు పావురు పిల్లుల్ని పట్టుకొని ఒక గోనెలో వేశాడు. సంతోషంతో—

"అమ్మయ్య ! ఇన్నాళ్లకి దొరికారు దొంగలు. మిమ్మల్ని నేనే చంపవచ్చు కాని, ఆ పని చేసే తలారి వాడికిస్తే వాడే తగిన శాస్తి చేస్తాడు; నాకెందుకు" అన్నాడు. పినాకయ్య దగ్గరికి వెళ్లి యీ దొంగల్ని పట్టియిచ్చినందుకు బుజ్జగించి ఎంతో మెచ్చుకున్నాడు.

"ఈ దొంగలు నీకెలాగ పట్టుబడ్డారు?" అని అడిగాడు. "కన్నగాడు ఉన్నంత కాలం కని పెట్టనే లేదే?" అన్నాడు. కన్నగాడు చేసిన మోసం చెప్పదా మనుకున్నాడు పినాకం. ఆ కుక్క చచ్చింది. చచ్చినవాళ్లమీద సాధించేది ఏమిటి అని ఊరుకున్నాడు.

"ఈ బావురుపిల్లులు వచ్చినపుడు నిద్రపోతున్నావా, మేల్కొన్నావా?" అని అడిగాడు పొలంకాపు.

"నేను నిద్రపోతూనే వున్నాను. వాళ్ల మాటలవల్ల మెలకువ వచ్చింది. ఒకతె, నేను మొఱగకుండా ఉంటే కోడిపిల్లను నాకు ఇస్తా నని భ్రమ పెట్టింది. నేను కొయ్యబొమ్మనే కావచ్చు. ఎన్నో పాపాలు చేసి ఉండొచ్చు. కాని దొంగలతో లాలూచీ చెయ్యడం, దొంగసరకు తీసుకోవడం నాచేత కాదు."

"మంచిదేలే" అని కాపు బొమ్మ బుజంమీద తట్టి "నీవు చేసిన మేలుకు బదులుగా నిన్ను వదలిపెట్టేస్తున్నా. నీయిష్టం వచ్చిన చోటికి పోవచ్చు" అని పటకా విడిపించి వేశాడు.

ఉత్తమ తరగతి చేతిగడియారములు

వెస్టెండ్ & ఫేవర్ లూబా

3 సం॥ గ్యారంటీ

రు. 140 మొదలు రు. 150 వరకు ఖరీదులలో కలవు.
ఇతర రకములు : 15 జ్యూయల్సు, వెనుకతట్టు ఉక్కు కలవి;
పురుషులకు G. F. $7\frac{3}{4}$ & $8\frac{3}{4}$ రెక్టాంగ్యులర్ & కర్వెక్సు.
రు. 80/- లు.

స్త్రీలకు G. F. $5\frac{1}{4}$ రెక్టాంగ్యులర్, అప్టిక్ గ్లాసు, నవీనమైన తీరు, సుందరమైన సిల్కుపట్టాతో రు. 85/- లు.



'INGERSOLL' U.S.A. అలారం, గడియారములు
స్కూళ్ళలోను ఇండ్లలోను ఉండదగినవి. వెనుకవైపు గంట.
కంచువలె మ్రోగును. బిగ్ బెన్‌మాదిరి పెద్ద బిగ్ బెన్ సైజు.
అనేక రంగులలోనున్నవి. రు. 23/- లు.

'WESTCLOX' పాకెట్ బెన్: 18 సైజు
ఉపాధ్యాయులకు చాల ఉపయోగకరమైనవి. రు. 18/- లు.
పై గడియారములన్నియు 3 సం॥ లు గ్యారంటీ.
వాచి రిపేర్లు మా ప్రత్యేకత. ఒకసారిచూచిన మీకే తెలియును.

ప్రొప్రయిటర్ : ఫజులుల్లా.

రిజ్ వాన్ అండ్ బ్రదర్సు,
217 చైనాబజారురోడ్డు జి. టి. మద్రాసు.

జైలు సాహిత్యం

(10 వ పేజీ తరువాయి)

కాని, మనకు ఉత్తమోత్తమమైన వాఙ్మయం కొన్ని సమయాల్లో ఖైదు కటకటాల్లోంచే పుట్టినట్టు మనం గ్రహించగల్గుతున్నాం.........

ఒక కేసులో విచారింపబడుతూ, 'మన జీవితంలో ఒకప్పుడు మనకు మనం స్వేచ్ఛగా గాక ప్రజాప్రతినిధులుగా ప్రవర్తించాల్సిన తరుణం వస్తోంటుంది' అని ప్రత్యుత్తరించిన మహోదోషానికి ఫలితంగా 'మాండలే'లో విధించబడ్డ జైలులో, 'వైదికనిలయం'- 'గీతారహస్యం' అనే అత్యుత్తమ గ్రంథద్వయాన్ని ప్రపంచానికి సమర్పించాడు 'లోకమాన్య' తిలక్ పండితుడు;—ఇక గాంధీగార్ని చూడండి: 1942 మువ్మెంటులో ఆగాఖాన్ పాలెస్‌లో, 'ఆరోగ్యప్రకాశిక' నూ, 1930-31 లో ఎఱవాడజైల్లో 'గీతావ్యాఖ్య' మరోసారి 'నాసత్యశోధనాలూ' అనే గ్రంథాలతో దేశకాలావచ్ఛేదంగా వేదాంతవైజ్ఞానిక ద్రష్టగా తనను స్థిరపర్చుకోగల్గాడు. గాంధీజీ 'ఆత్మకథ' కూడా కేవలం ఇది జైలులోనే రాయబడకపోయినప్పటికీ జైల్లో ఉన్నప్పుడే ఊహించబడిందని పాఠకులు ఎంతోమంది అనుకుంటారు!; భారత రాజకీయ జీవితం ప్రారంభమై ఇప్పటికి '60' ఏండ్లైంది. ఈ కాలమంతా నాయకులకు జైళ్లలోనే గడిచింది. అందునుబట్టి ఈ సుదీర్ఘమైన కాలంలో వాఙ్మయప్రవాహినీరూపంగా వెలువడ్డది. అందులో నూ చాలా భాగం దైవతకములైన వాటివలె భారతగృహాలలో అనగా హిందువులలో 'రామాయణమూ' ముస్లింలలో 'ఖురానూ'—క్రిస్టియన్లలో 'బైబిలూ' యొక్క స్థానాన్ని ఆక్రమించినాయి. 'జైల్లో వుంటే కొంచెం శాంతీ, కొంచెం విశ్రాంతీ, కలుగుతాయి ఇతర చెడదలులేక బాధలసంగతి కేసు చెప్పవక్కరలేదు. మాకు తెల్సి ఉంటుంది' అంటాడు భారతమాతకు జవాహిరీ వైన పండిత జవహర్‌లాల్ నెహ్రూ జైల్ను గురించి చెబుతో; ఈయనగారూ ఒక సారిగాదు, చాలా తడవలు నిర్బంధింపబడ్డాడు. చాలా పుస్తకాలు రాశాడు కూడా. వాటిలో 'ప్రపంచపరిణామమూ'—'స్వీయచరిత్రా'—'మాతృకను రాసిన ఉత్తరాలూ'—ఇంకోటిలు అదేంగ్రంథమో పేరు ఇంకొనాను తెలియలేదు! కాని ఆపుస్తకం 1942 జైలులోనే రాశా భారతరాజకీయాలకు సంబంధించిందగా. అది అమెరికాలోనూ—లండన్‌లోనూ గలవేత్తలనే విభ్రాంతుల్ని చేసిందిట!! వీరి ఇంకో గ్రంథం 'డిస్కవరీ అఫ్ ఇండియా' ప్రజల్లో అప్పుడే విశేష పరిచయం సంపాయించుకుంది. ఇందాక నాకు తెలీదన్న గ్రంథం ఇదే నేమో నని నా అనుమానం. ఉత్తరోత్తరా రాబోయే వీరి గ్రంథంలోంచీ ఒక వ్యాసాన్ని అమృతబజారు పత్రిక ప్రకటించింది. ఆ వ్యాసం ఒక్కటే చాల్ను అతని అసమమేధానిధిత్వాన్ని ఎత్తి చాటటానికి! ప్రజలనించీ దూరంగా ఉన్నప్పుడుకూడా అతని సుధామేధస్సు సత్యాన్ని ఎలా తిన్నగా స్పృశిస్తుందో స్ఫురిస్తుంది మనకు!! ఇక వీరి కుటుంబాన్ని చూడండి: వీరి సోదరి, 'కృష్ణా హోథీసింగ్' విత్‌నోరీ 'గ్రట్స్' అనే గ్రంథాన్ని చెఱలోనే రచించింది! మరి వీరి ఇంకోతో బుట్టువు 'విజయలక్ష్మీ పండిట్' 'వెలుగు నీడలు' అనే స్వీయకథ ముసాయిదాను రాసి అమెరికాలో వదిలి వచ్చిందట. దీంట్లో ఆమె తన వ్యక్తిగత రాజకీయ జీవితాన్ని చిత్రిందనిన్నీ దీన్ని 'జాన్. డి కంపెనీ' వారు ఈ యేడు ప్రకటిస్తారనిన్నీ తెలుస్తుంది! ఈమె జైల్లో ఉండగానే ఈ రచన చేసింది గాని సెన్సారు అధికారులు దీన్లో కొంత భాగాన్ని కత్తిరించడం వల్ల మళ్ళీ రాయాల్సివచ్చింది. దీని తరువాయిని, ఈమె 'జైలు జీవితం' అన్న మరో గ్రంథమున్నూ నిర్మించింది;—ఇక ఈమె పెనిమిటి, స్వర్గీయుడైన 'ఆర్. ఎన్. పండిట్' 'నైనీ' జైల్లో ఉన్నప్పుడు కల్హణ రచితమైన 'రాజతరంగిణి'ని ఇంగ్లీషులోకి అనువదించాడు;- ఆరు సంవత్సరాలు ఏకాధ్యరంగా కాంగ్రెస్ రథాన్ని నడిపిన ఆలీజనాబ్ 'మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ సాహెబ్' గారున్నూ, '1914-18' లో 'వరల్డ్ అండ్ ఇట్స్ ఎకనామిక్ ప్రోబ్లెమ్' పేరుతో అర్థశాస్త్రాన్ని రచించారు;—ఇక ఒక ముఖ్యమైన ఆరవ సోదరుడు వేపు తిరగండి: 1930లో శ్రీమాన్ రాజగోపాలాచారియర్ ఖైదులో ఉన్నప్పుడు ఆదే స్వాతంత్ర్యప్రకటన నేరానికి చాలమంది యువకులున్నూ ఆయనతో సహబందీకృతులుగా ఉన్నారు. దాంట్లోనే ప్రార్థన సభలూ—చర్చలూ, సిద్ధాంతరాద్ధాంతాలూ జరుపుతోండేవి! ఆ కేవిషయాలకు చెందిన ఈ సంభావణలలో కొన్నింటిని మాత్రం ఒక సత్యాగ్రహ ఖైదీ 'షార్టుహాండ్'లో రాయగల్గాడు. దాన్నే తర్వాత గ్రంథరూపాన 'చాంట్స్ బిహైండ్ బార్స్' నామంతో ఆచారిగారు తెచ్చారు లోకంమీదకి; దీనిమీద సి. ఆర్. గారి స్వంత అభిప్రాయం ఇది: 'ఈ సంభావణలు కాలక్షేపానికి తోడ్పడ్డమే గాకుండా మేము ఖైదులో ఎల్లా కాలం గడిపామో తెల్సుకోడానికిన్నీ కొంతసాయం చేస్తవి' అని. 'వీర సావర్కారు' పేరు తెలియనివారుండరనుకుంటా. ఆయన 'హిందూత్వం' అనే పుస్తకం రాశారు. 'ఆచార్య నరేంద్రదేవ్' బౌద్ధమతాన్ని గూర్చి చాలా పుస్తకాలు చేసినట్టు తెలుస్తోంది!; — 'తోట్గట్లో స్వప్నమూ—అ:ప్రమూ విన న్యాయం కోసం పోట్లాడ్డం కన్నా తన మాతృదేశ స్వాతంత్ర్య కిరీటాన్ని నిలపాలి అనే పవిత్ర ధర్మంకోసరం జీవితాన్ని ధారపోయ్యడం మనుష్యుడై జీవించే ప్రతి వాడికీ అత్యవసరం; అన్న సూత్రికర్తయైన 'మినూ మసానీ' 1932 ఉద్యమంలో 'నాసిక్' లోని శ్రీకృష్ణ జన్మస్థానానికి వెళ్లినప్పుడు ఆ నాలుగోడల నడుమనే అతనూ జయప్రకాశూ కలిసి 'కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ కార్యక్రమా'న్ని తయారుచేశారు. అక్కడ మసానీకి చిక్కిన ఒక్క సంవత్సరం నిర్బంధం అనే విశ్రాంతిలో తనను గురించీ—తన కార్యక్రమాన్ని గురించీ—దేశాన్ని గురించీ చక్కగా ఆలోచించుకునే మహదవకాశం పొందాట్ట! పిమ్మట కూడా మసానీ జైలుకు వెళ్లాడు. అతను చెబుతోంటాడు: "చదువుకోవడానికీ—రాసుకోవడానికీ—ఆత్మసంస్కరణకూ చెఱసాల చక్కని ప్రణయశాల" అని;—హిందీ కవుల్లో 'మైథిలీశరణ్' జైలు కల్లి పుస్తకాలు రాసినట్టు తెలుస్తోంది. దీంట్లో ఇంకా భోగట్టా చెయ్యటం పడింది గాదు.


నా మటుకు నాకు ఒక బహిరంగమైన సవాలును ఖైదు లేవదీస్తున్నది: ఇందులో ఎవరికి లాభించింది?— ఖైదులో పెట్టిన వారికా? ఖైదీకా?? ప్రజలకా???—

మనం సాహిత్యపు విలువలను గూర్చి చర్చించేముందు రచయితలను గురించి మాట్లాడుకుంటే బాగుంటుంది! ఇది ముఖ్యంగా మన భారత రాజకీయవేత్తల కృషి అనీ, దాని స్వరూపం గూడా ఎప్పుడో తప్ప సామాన్యంగా రాజకీయంగానే ఉంటుందనీ, మనకు ముందుగా తట్టుతుంది; ఎందుకంటే గడచిన '60' ఏళ్లనుంచీ మన భావుకులకు మాతృదేశ దాస్య విమోచనకంటే వేరే ఆసక్తికల విషయం కనబడదు. అది యుక్తమే గదా!! అందేత మన గొప్ప మేధావంతులందర్నీ గూడా భారత రాజకీయాలు ఆకర్షించినై. రాజకీయ సమస్యలన్నీ మన జాతీయ పోరాటాన్నుంచే పైకుబికెనై!—

మనం ఇప్పుడు తెలిసినంతమట్టుకూ దాదాపు ప్రపంచాన్ని చూశాం. అందులో భాగమైన మహాభారతాన్నీ తిరిగి వచ్చినట్టే!

ఇక మనకు నిక్కచ్చిగా 'మనం' అనీ, సవరణలా 'మనదీ' అనీ, పొంచుకు వచ్చే 'తెలుగు గడ్డ'ను చూడాలి; అనగా ఆత్మ సందర్శనం చేసుకోవాలన్న మాట. దాంతోగాని విశ్వరూప సందర్శనం పూర్ణమైనట్టు గాదు!— మన ఆంధ్రులు, 'అరంధి శూరులూ—క్రియాశూన్యులూ' అని మనవాళ్లే కొందరు మూతి ముడుచుకోటం ఎరుగుదును! ఇది నిజం అని నేనంగీకరించలేను. ఒకవేళ అటువంటి దుర్గుణం ఏ కించిత్తన్నా ఉన్నదీ అంటే అది మనవాళ్ళకు కొసటని పొద్దుబొడవలేదంటాను! ఎవరైనా సరే—ఎక్కడైనా సరే పరాధీన జాతికి ఉండేగుణమే అది!—గ్రహచారంచాలక వనదేశమే మనకు జైలు అయినందుకూ, లేక 'జైలు' అనే నిర్బంధనిశి కలిగినందుకూ- రచయితలంతా దాన్ని 'కళాశాలలు'గా ఉపయోగించుకున్నట్టయితే మన మిప్పుడు అనుభవిస్తున్న దాని కన్నా ఎక్కువ లాభం తక్కువ కాలంలో పొంది ఉండేవాళ్ళం!! 'హెచ్. జి. వెల్స్' చెప్పినట్టు, "అద్వైతంతో దీనంగా వణికే ఆత్మలకు ప్రస్తుతం మనం కష్టాలలో వున్నా, భావి సుఖవంతంగా వుంటుందని తెల్పుకోటానికి సహాయపడు" అన్న మోస్తరు, మనం లోతుకు దిగకుండానే కనబడే కారణాలవల్ల 'జైలు' భావుకులూ—కర్మవీరులూ ఐన మన నాయకులకు ప్రియమైన గృహమైంది! అంచేతే ఖైదు చాలా లాభకరమైన సాహిత్యాన్ని ఉత్పాదించే స్థావరమైంది! అందువలన దాని అదృష్టం మన అదృష్టమూ పండిందనుకోండి! చాలా ఒత్తిడి గలిగిన సమయాల్లో గొప్పవాళ్ళు తమలో ఉన్న గొప్ప భావలను ప్రకటించగలుగుతారు. వాళ్లు తమ హృదయావేదనను తగ్గించగలిగినంత మాత్రమే గాక మహత్తరమైన మేధావిజయాలను గూడా తమ లేఖినితో సాధించగలుగుతారు. మన ఆంధ్రదేశంలోనూ ఘట్టి ఘట్టి రచయితలే ఖైదుఖానాకు వెళ్లినా ఎంతోమంది గ్రంథ రచన చేసినట్టు తెలియడంలేదు!—తెలియవచ్చినంతవరకూ, ఉత్తమమైన—ఉన్నతమైన గ్రంథాలే వచ్చాయ్!—

స్వాతంత్ర్యనీతు ప్రకటించిన తప్పిదానికి దేశోద్ధారక, విశ్వదాత—ఇకమీకు తెలిసిపోయిందిగదా ఆయ నెవరో! నాగేశ్వరరావు పంతులుగార్ని నిర్బంధించారు. ఈయన మాంఛి ఆధ్యాత్మికసంపత్తిగలవాడు. ఆ చీకటి కొట్లో ఉండే భగవద్గీతకు చక్కని వ్యాఖ్య చేశాడు;—దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగార్ని ఇదే నేరమ్మీద కొట్లో పెడితే దీన్ని తెరిపిగా వినియోగించుకుని, 'పశ్చిమ ప్రజాస్వామిక ప్రభుత్వము—ప్రాచీన ఇటాలియా చరిత్రా' రాశారు;—శివశంకరశాస్త్రిగారు '1932' లో బళ్ళారిసెంట్రల్ జైలులో కొన్నాళ్లుండి తరువాత కడలూరు జైలుకు పంపబడ్డారు;—అడివి బాపిరాజుగారు '1921' లో రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు; కొంటూరు వేంకటేశ్వరరావుగారు '1930' ఆలీపురం (బళ్ళారి) క్యాంపు జైలులో పెట్టబడ్డారు;—కోటగిరి వెంకటకృష్ణారావు బహద్దరు (గంపలగూడెం రాజాగారు) '1921' రాజమండ్రి, '1930' లో వేలూరు జైళ్లకు పంపబడ్డారు;—'మా కొద్దీ తెల్ల దొరతనమూ' అనే పాటరాసిన గరిమెళ్ల సత్యనారాయణగారు '1921' లో జైలులో ఉన్నారు;—వీరెవరూ జైలులో రచనలు చేసినట్టు తెలియటం లేదు. చేసినమట్టుకు ఉదాత్తమైన సాహిత్యం మనకు వచ్చేది;—మానికొండ సత్యనారాయణశాస్త్రి బి. ఏ., బి, ఎల్.గారు '1921-1930 - 1932 - 1942, 43. 44 లలో రాజమహేంద్రవరం, వేలూరు, తంజావూరు, ఆలీపురం (క్యాంపు) జైళ్ళలో వేయబడి, కాళిదాసుగారి మేఘదూతమూ.—రఘువంశంలో కొన్ని సర్గలూ తెలుగుచేశారు. వాల్మీకి రామాయణమున్నూ జైల్లోనే ఆంధ్రీకరించడం మొదలెట్టారట! వీరు యింకా అనేక రాజకీయ, అర్థశాస్త్రగ్రంథాలు కూడా జైలులో ఉండే రచించినట్టు రూఢిగా తెలుస్తోంది;—'1942' మూవ్‌మెంటుతాలూకు జైయిల్లో 'డాక్టర్ పట్టాభి' గారు. '1935-1945' కాంగ్రెస్ హిస్టరీ రాశారు. సజీవచరిత్ర రాసిన పట్టాభిగారి రాతపనితనాన్ని గురించి నేనెంతరాసినా లోపమే! ఏ జైల్లోనోగాని వీరు రాసింది ఇంకో గ్రంథం ఉంది, అది: 'ఫెదర్స్ అండ్ స్టోన్స్' దీంట్లో వారు పావురాలను మెచ్చుకున్న మెచ్చికోలు చాలా హృద్యంగా ఉంది! రెండుముక్కలు ఉదాహరిద్దామనిపిస్తోంది. "టెలిగ్రాఫ్ తీగెలూ టెలిఫోన్ తీగెలూ తెగిపోవచ్చు! 'వైర్లెస్ ట్రాన్స్‌మిటర్స్' పాడైపోవచ్చు! ఏమైనా వాటితో సందేశాలు పంపితే శాత్రవులకురహస్యం తేలిపోవచ్చు! కాని, చక్కగా శిక్షణపొందిన పావురాలు మాత్రం సందేశాల్ని వందలాది మైళ్లు సురక్షితంగా, తప్పకుండా మోసుకుపోతాయి! అని. ఈయన నిజానికి ఆంధ్రుడై పుట్టబట్టేమోగాని లేకుంటే అఖిలభారత జాతీయ మహాసభాధ్యక్షుడు గాదగినవాడు సర్వవిధాలా!—ఇక ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులుగార్ని గమనించండి: '1921' జైలులో ఉన్నారు. వీరి 'మాలపల్లి' ఖైదుకాన్పే! దాని ప్రశస్తి తడమ నక్కర్లేదు. రోశన్న రోకళ్ళా పాడిందేగదా!! '1942' లో వేలూరు జైలుకు డిటెన్యూగా వచ్చి అక్కడ మహాభారతంమీద మహోపన్యాసాలిచ్చారు. ఆజైల్లోనే 'తిక్కన' (నవల) రాస్తోండేవారట. వీరి 'సోదీ'—'బుడబుక్కల పాటూ' పరికలవాళ్లా—బుడబుక్కలవాళ్లా నోళ్లల్లోంచీ సాక్షాత్తూ ఊది పడుతుంటాయి మాంచి జాతీయ భావాల్ని రేపుతూ. తెనుగు నుడికారం వీరి సొత్తవచ్చు! ఇంతకన్నా ఇక్కడ ప్రస్తరించలేను. కాని ఆ వహాయోద్యమంలో అఖిల భారత దేశంలోనూ



దగ్గులు, తుమ్ములూ ప్రమాదకరమైన వ్యాధి క్రిములను వ్యాపింపజేస్తాయి నోటిలో కరుగుతూనే పెప్సుబిళ్ల ఓషధీ సారములను కలిగిస్తుంది. అవి నిశ్వాసతో గూడా ఊపిరితిత్తులలోనికి పోయి అపాయకరములైన విషక్రిములను నాశనంచేసి అంటురోగాల బారినుండి రక్షిస్తాయి. పెప్స మంటను శమింపజేస్తాయి. శ్లేష్మాన్ని పలుచనచేస్తాయి. రక్తం సరిగా ప్రవహించేట్లు చేస్తాయి. పెప్స దగ్గులు, జలుబులు, మొదలైన వ్యాధులకు ఉత్తమ చికిత్సగా ప్రపంచములో ప్రతి వారికి తెలియును.

పెప్సు తీసికొనుము.

PEPS

విషనివారకమగు ఆఘ్రాణ గుళికలు

ఎల్లప్పుడు దగ్గర నుంచుకొనుము

మందువర్తకులందరివద్ద దొరకును.

ఏజెంట్లు: మెసర్సు దాదా అండ్ కంపెనీ,
నైనియప్పనాయక్ వీధి, పి. టి. మద్రాసు.



జైలుగోడపలో 'హరిఃఓం' అని అడుగుపెట్టింది ఈ తెలుగుజోడే! అన్న సంగతిని ఇక్కడ రాయక మిన్నకుండలేను,—తరువాత 'శ్రీ. రాజశేఖర శతావధాని' గారు నేడు పండిత పామర లోకంలో అత్యుత్తమ కావ్యంగా పరిగణింపబడుతోన్న 'రాణా ప్రతాపసింహ చరిత్ర' జైలులోనే రచించినట్లు ఒక పెద్ద గ్రంథంలో రాసి వుంది!;— తెలుగు దేశానికి నడిబొడ్డయిన బెజవాడ కృష్ణ రేవుగడ్డమీద కాంగ్రెసు జెండాను తొలుత ప్రతిష్ఠించిన ధైర్యశాలి-త్యాగి, అయ్యదేవర కాళేశ్వరరావుగారు '1922' లో ఒక సాలూ, '1930'లో ఒక సంవత్సరమూ కారాగారం కౌగిలించినప్పుడు, 'ఫ్రెంచి విప్లవ చరిత్రమూ'—'అమెరికా సంయుక్త రాష్ట్రములు'—'తురుష్క ప్రజాస్వామికమూ'—అనే దివ్యమైన గ్రంథాలు రాసి విజ్ఞాన చంద్రికా గ్రంథమండలిద్వారా మన కందించారు. '1932' జైల్లోనే నుండీ, 'చైనా జాతీయోద్యమం' అన్న గ్రంథాన్నీ, 'చైనా యువజనోద్యమ'మనే మరో చిన్ని గ్రంథాన్ని రాసి ప్రచురించారు. పిదప, '1942' ఆగస్టు తీర్మాన ప్రసాదితమైన జైలులో 'ఈజిప్టు చరిత్ర' అనే గ్రంథం రాశారు. అది ఇంకా అచ్చుకాలేదని విన్నా. 'ఉపనిషత్పాత్రములు' అను గ్రంథాన్ని రాజకీయ, సాంఘికాభిప్రాయాల్ని ఉపనిషత్తుల ప్రమాణాలతో వ్యక్తీకరిస్తూ రాశారు. మహర్షి వినోబా భావేగారె ప్రశంసించిన దీ గ్రంథమంటే నా ప్రశంసతో మీకు పనే ఉండదు;— మరో మహా పురుషుణ్ణి ఉటంకిస్తా: చిత్తగించండి:— '1942' లో 'కరేంగే యా మరేంగే' అంటూ 'బాపూజీ' నడిపిన 'క్విట్ ఇండియా' మహోద్యమప్రస్థానంలో పంజా విప్పి బయల్దేరిన ఆంధ్రకేసరి 'ప్రకాశం' పంతులుగారు జైలు నాల్గుగోడల నడుమ గడిపిన కాలంలో, 'నా జీవితయాత్ర' అనే స్వీయచరిత్రను ఉదాత్తంగా రచించారు. నేడది మన చేతుల్లో మెరుపుల పారాయణ గ్రంథమన్నట్టుగా ఉంది! ప్రకాశంగారు నిక్కచ్చి అంటే నిక్కచ్చే అనుకున్నాంగాని రచనలో గూడా ఇంత నిక్కచ్చి అని తెలియదు! కనకనే రచనకూ—రంగానికీ వచ్చాను. మైనారిటీ అన్నా వెక్కిరిస్తున్నా తలవంచని ధైర్యం దనిపించుకుందుకూ— ఓనలుగురు అధోవాజలు కూడ మనివాకిళ్ళకొస్తే ఇక్కళ్లనుకుంటూ ఏళ్లను ఎగబోసుకుని ఎగిరిపడే దిగజారే రకాలు '75' ఏళ్లు వచ్చినా, '25' ఏండ్ల వాడికంటే ఉత్సాహంతో ముందడుగు వేస్తూ అన్నేళ్ళను చెప్పకునే దుకు సిగ్గుపడే ప్రకాశంగార్ని చూసి ఏమాత్రో ఊహించగలమా మనం! మన మనుకుండే వెంకకాలాల ఆంధ్రజ్యోతిః ప్రకాశమే ఈ 'ప్రకాశం'!;— ఏతావతా: ఇంకా జైలులో పుస్తకాలు రాసిన వారెవరయ్యా అంటే: చెబుతాను. ఇక ఎంతో మందిలేరు అల్లాంటివారు. వారిలో 'గాడాలి అంజనేయులు' గారని. వార్ని ఆంధ్రదేశ మంతా ఎరుగును. వారు '1930' లో నల్ల జెండా కేసులో జైలుకువెళ్ళి '15' మాసాలు శిక్ష ననుభవించారు. '1932-33, 1941-4243-44', సంవత్సరాల్లో రాజమహేంద్రమూ, బళ్ళారి, తిరుచునాపల్లి, వేలూరూ, తంజావూరూ, జైళ్లలో ఉన్నారు. 'కోనలమ్మ చింత'—'జైలులో చందమామ'—మొదలైన ఖండకావ్యాలనూ, 'గ్రామకుటుంబ పరిశ్రమహోద్యములు' అనే అర్థశాస్త్రగ్రంథాన్నీ రాశారు. 'జైల్లో చందమామ' అనే ఖండకావ్యంలో ఒక ఖండాన్ని వినిపిస్తా మీకు జైలు రచనల్లో ఉండే మజాఖామీకూ—మీకే తెలుస్తుంది!......

"చింత శిలాగ్రనివిష్టులయి చిక్కినివికి
నవసిన మృగాక్షి స్వప్నా నవమ్ము దోచు,
కృష్ణపక్షమ్ము! నన్నొకింత మాగ
వాకములతొంగి చూచెదు పక్షమునను;—
... ...
తెల్లమబ్బుల కోటాల తేలిపోవు
నట్టి భవనంతిరిక్షప్రయాణము గన
ఇనుపతలుపుల నడుమ వసించు మాకు
నల్లమూహోత్తరంగాల నూగుచుండె!
... ...
నవ్యతారాపథమ్ముల నడచు నిన్ను
నే కిరీటాధిపతులు బంధించగలరు!
కష్టతరదీర్ఘ యామినుల్ గడచి వేగ
బంధవిముక్తులను చేయఁ లమ్మ మమ్ము!
అంబుదమ్ముల,నీ కృపాపాంగ దృష్టి
పొల్చి రత్నాకరుడు పొంగి పొర్లబడును.
అట్టి నీవేల! స్వానుభోజ్యములకని
నోచుకొనని బంధితుని సంతోషపఱచ!!—
... ...
క్షితిని నీకట్టి మూర్ధాభిషిక్తుడైన
నూలుపో గొక్కటిచ్చి సంతుష్టి జెందు
హర్షముక్తాఫలుల సువర్ణహారములను.
గూర్చి నే నిప్పుడర్పించుకొంటి నీకు"
... ...

చూశారు గదా!!—'1942, 43, 44, సంవత్సరాల్లో వేలూరూ, తంజావూరూ జైళ్లలో డెటెన్యూగా ఉండగా డాక్టరు పట్టాభిగారి, 'గాంధీ— గాంధీజం' ను తెనిగించారు. వీర్ని గురించి ఏ ఒకరిద్దరో తెలియని వారుంటే వారికి నే జెప్పేదేమిటంటే: ఒకానొక కాలంలో నేను కవి సమ్రాట్టులైన విశ్వనాథ సత్యనారాయణగారూ, వీరూ. 'సత్యాంజనేయులు' అనే జంట కవులు అని;—తరువాతి: వెనకటికి 'బాలమంత్రి' అన్నారు లేండి విశ్వనాథ వారు బెజవాడ గోపాలరెడ్డి గార్ని; ఆయనను 'శాంతి నికేతనంపు బిడ్డ' అని మరోహా విశేషణం! అవును. అందుకనే రవీంద్రకవీంద్రుడి 'దేవయాని— చిత్రాంగద' (నాటికలను) తమ మధుర మాతృభాషలోకి అనూదితం చేసి చంపెశాసనుడైన మట్నూరి కృష్ణారావుగారిచేత ఆమోదితం చేయించుకున్నారు. '1943' నాటి జైలు పరిశ్రమ ఫలితంగా; నాకంతి బావున్నాయంటే ఈ రచనలు 'చాలా బాగున్నై!' అంతే నేను చెప్పగలిగినమాట! ఇప్పుడు పుస్తకాలమీద అభిప్రాయాలిచ్చుకుంటూ కూచుంటే పుణ్యకాలం కాస్తా దాటిపోతుంది!—

'1942' లో అహమ్మద్ నగర్ కోట అనే బోనులో భారత నాయకసింహాలను పదిమందిని ఒక్కచోట పెడితే, 'పట్టాభి ఉప్మా'—'జవహర్లాల్ టీ'—'కృపలానీ పూరీ' అని దేశం జేజేలు కురిపించేలా పాక సాహిత్యం సాగించారట—అందరూ తలోవంటకంలో అందె వేసిన హస్తాలుగా!; 'భోజనంబ్రాజనాన్ని వైష్ణవంలో సాహిత్యం అనటం కద్దు' అని నేనొక సభలో నంటేతే ఆ సభాధ్యక్షులు నన్ను సాభిప్రాయంగా సెలవిచ్చారు! సాహిత్యం అంటే వంటే నని ఎంత మందమతైనా అంటాడా!! అనొక చమత్కరింపుగా అలా అన్నా! ఈ వ్యాసంలోనూ తగ్గ ఉదాహరణ దొరికింది. దానికి ఉపోద్ఘాతంగా చెప్పా! అంతే!!;—

పోతే ఈ యేడు మొన్ననే '1947 ఆగస్టు 15 తేదీనాడు భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసిన మహోద్యమానికి నైజాం సర్కారు వారు చాలామందితోపాటు మా ప్రేమ బావపర్తి దుగ్గాప్రసాదరావునూ వరంగల్ సెంట్రల్ జైలులో పెట్టారు. దాంట్లో ఆయన 'రాణీరుద్ర' (నాటకాన్ని) ఇంకా గేయాన్నీ—పద్యాల్నీ అభ్యుదయ వరధాలో రచించాడు. ఇది ఈ వ్యాసం రాశాక దొరికిన తాజావార్త!—

ఇంకా ఎందరు బందిఖానాలకు వెళ్ళారో— ఇంకా ఎందరు సుందర రచనలు చేశారో నేనా వివరాలన్నీ కూర్చనూ లేను—కూర్చనూ లేను;

జైలు జీవితాన్ని గురించి పుస్తకాలు గూడా త్వరలోనే మనం చూడటానికి అంకాశాలున్నాయి! ఇవి ఖైదీలవల్ల గాక బైటివాళ్ళ వల్లనే మనం చూడవచ్చు ప్రస్తుతం అల్లాంటి పుస్తకాల ప్రవాహం వెల్లివిరుస్తోంది. భారత జాతీయ సైన్యానికి సంబంధించిన 'జైహింద్' అనే గ్రంథాలు కొన్ని ఇప్పటికప్పుడే వచ్చాయ్ గూడా; '42 జైలులోని విప్లవసమిధలు' అనెదో గ్రంథం వచ్చిందిసి!—

నాదృష్టిలో 'జైలు' అంటే 'నిర్బంధం' అని.—ఇది చాలా కాలంగా ఉండొచ్చేదా! ప్రబంధాలయుగంలో 'రాజులకొలువు' అనే నిర్బంధంలో కొంత చెత్త సాహిత్యం పైదేరింది. ఆతరువాత బ్రిటిషు కరల 'ప్రాసనిర్బంధనా'ల ద్వారా చాలా సాహిత్యం ఇంద్రజాలం వింది! ఇల్లాటి విషయములట్లాలోనూ పెకలించుకుని ఉజ్వల సాహిత్యం స్వచ్ఛంద నాట్యం ఆడిందని చెప్పక తప్పదు......

పైన నేను పేర్కొన్నదంతా సాహిత్యమే అవుతుందని నేను పూచీ పడలేను. అందుకే మన్య మాత్ర వాఙ్మయం అంటూ వచ్చాను.

వాఙ్మయం అంటే ఏమిటో—సాహిత్యం అంటే ఏమిటో వివరించడానికి మిమ్మల్నింత విసిగించిన మీదట ఇక సబబు కాదనుకుంటా!

ఒక్కముక్కలో చెప్పాలంటే ఉచ్చారణ ఆదిగా వేద వేదాంత పర్యంతమైనదంతా వాఙ్మయమే. దీని వనపోతలో రమ్యంగా మధురంగా దిగిన రసమే సాహిత్యం......

నేను తొలుత ఈ రచన కుపక్రమించేటప్పుడు, 'ఆంధ్రదేశమే నా దృష్టిలో ఉంది, తర్వాత: గాంధీ—జవహర్లాలుల పవిత్ర స్మృతి పూర్వకంగా మహా భారతమున్నా నా హృదయాన్ని వశం చేసుకుంది, ఈ వివరాల యత్నం చేసే గ్రంథశోధనవల్లా—మిత్రుల సలహా సహాయాల వల్లనూ ప్రపంచమున్నూ దీంట్లో కొద్దిపాటి స్థానాన్ని ఆక్రమించింది; గాని, ఇదే సమగ్రమని నేననుకోను—మీరున్నూ అనుకోకూడదని మనవి! ఈ వ్యాసం ఒక్కపని మాత్రం చేసింపనుకుంటా. అది సంక్షిప్తంగా ప్రపంచజైలు సాహిత్యాన్ని సమీక్షచేయడం!

అయితే దీంట్లో నేను చెప్పిన గ్రంథకర్తలంతా ఇంకా ఎన్నో ఉత్తమమైన గ్రంథాలు రచించినవారే; కాని నా ఉద్దేశం జైలులో మాత్రమే రాసినపుస్తకాల నుదాహరించడం; జైలులో ఇంకా సద్రచనలు చేసినవా రున్నారని నా నమ్మకం! ఇప్పుడు నేను చూపిన గ్రంథాల్ని 'జైలురచనలే' అనికథాగా లున్నా, దృష్టిపాతం చేత ఒక్కటే అగా తేడా వచ్చి ఉంటూందా! అని సందేహిస్తున్నా......

కాగా అనేక అంతుతేని ప్రవాహిని అనీ, ఇంత త్వరలో సమాపించడానికి వల్లగాని దనీ మాత్రం నాకు తట్టుతోంది! రచయిత ఐన ఖైదీకి జైలు ఒక 'నవ్య కైలాస'మనీ, వారి కష్టానికి ఖరీదుకట్టకా కట్టలేకా అనుభవించే మనకు ఒక 'నవ్యామృతఫల' మనీ, మాత్రం మన మిప్పుడు గ్రహిస్తేచాలును. 'అసతోమా సద్గమయ' ఇది ఉపనిషదాదేశము—ఉపనిషదుపదేశము—మనది ఉపనిషద్దేశము.

రాష్ట్రాలపై పన్నుల బాధ్యత

(9 వ పేజీ తరువాయి)

లెక్కలకు రాని బ్లాక్ మార్కెట్ డబ్బు చాల ఎక్కువగా నున్నది. ఇట్టివారిపై ప్రత్యేక కఠిన చర్యలు గైకొనటబడులు, పన్నులు హెచ్చుగానే వున్నవని మంత్రిగా రెందుకు భావిస్తున్నారో తెలియదు.

రాష్ట్ర ప్రభుత్వములు పరిశ్రమలను వశపరచుకొనుట, కొత్తపరిశ్రమలను స్థాపించి, నిర్వహించుటపట్లకూడ మంత్రిగారి వైఖరి సమంజసముగ లేదు. స్వతంత్రముగ అప్పులుజేయు అధికారముకూడ రాష్ట్రములకు వుండకూడ దని మంత్రిగారు భావిస్తున్నట్లున్నది. ప్రభుత్వనిర్వహణలో వీలైనన్ని అధికారములు రాష్ట్ర ప్రభుత్వములకు, స్థానిక సంస్థలకు యిచ్చి, దేశక్షేమమునకు అవసరమైన కొన్ని అధికారములు మాత్రమే కేంద్రప్రభుత్వం నిర్వహింపవలె నను నది ప్రముఖులందరు అంగీకరించిన సూత్రము. ఆయా ప్రాంతముల ప్రత్యేకతల కనుగుణంగా స్థానిక ప్రజలు పరిపాలన జరుపుకొనుట ప్రజాస్వామిక సాంప్రదాయము. యుద్ధమువంటి అత్యవసర పరిస్థితులలో తప్ప, ఇతర సమయములందు కేంద్రప్రభుత్వము అన్ని అధికారములు తనకే కావలెననుట ప్రజాస్వామికమునకే విరుద్ధము. ఇతర విషయములలోవలె పరిశ్రమల విషయములోకూడా, అన్నిరాష్ట్రముల విధానములను సమన్వయపరచుటకు కొన్నిసూత్రములను నిర్వచించుట, అప్పుడప్పుడు రాష్ట్ర ప్రతినిధుల సమావేశములు జరుపుచుండుట కన్న కేంద్రప్రభుత్వము ఎక్కువ జోక్యము కలిగించుకొనుట మంచిదికాదు. ఇతర దేశములలో పెద్ద మ్యునిసిపాలిటీలకు అప్పు చేయు అధికార మున్నప్పుడు, మనదేశములో రాష్ట్ర ప్రభుత్వములు అప్పుచేయుట ఎందుకు పనికిరాదు! ఈ మధ్య బెజవాడలో జరిగిన మ్యునిసిపల్ అధ్యక్షుల సమావేశములో తమకే అధికార మివ్వవలెనని తీర్మానముకూడా చేయబడినది. అది ఎట్లున్నను, రాష్ట్ర ప్రభుత్వములు స్వయముగా అప్పుచేయ లేనంత బలహీనములు కానప్పుడు, ఆ అప్పు రాష్ట్ర ప్రభుత్వములకు బదులు కేంద్ర ప్రభుత్వము పుచ్చుకుని రాష్ట్రమునకు తిరిగి అప్పివ్వు వంకరమార్గ మెందుకు! రాష్ట్ర ప్రభుత్వములు అప్పులు జారీ చేసినచో, తన అప్పులు సరిగా అమ్ముడుబోవని భయపడునంత బలహీనముగా మనకేంద్ర ప్రభుత్వమున్నదని ఎవ్వరూ అనలేరు. సర్వాధికారములు తనకే వుండవలెనని ప్రజా ప్రభుత్వము అధికారములోనున్న రాష్ట్రప్రభుత్వములపట్ల అనుమాన గ్రస్తమైవున్న ప్రజా విరుద్ధ కేంద్ర ప్రభుత్వ మనవలసిన మాట.


రాష్ట్ర ప్రభుత్వములు పరిశ్రమలను తామై నిర్వహిస్తున్నప్పుడు, రాష్ట్ర ప్రభుత్వములపై పన్ను విధించుటకు కేంద్రప్రభుత్వమున కధికారం ముండవలెనని చెట్టిగారు అభిప్రాయ పడుతున్నారు. తాము నిర్వహిస్తున్న పరిశ్రమలపై రాష్ట్రములు లాభములు సంపాదించిన అది రాష్ట్ర ఆదాయమును వృద్ధిచేసి, ప్రజా సామాన్యమునకు ఇతోధికసౌకర్యములు కల్గించుటకు గాని, పన్నులు తగ్గించుటకుగాని వినియోగింపబడును. రాష్ట్ర ప్రభుత్వమును, ఒక ప్రైవేట్ కంపెనీతో సమానముగా జూచుట తగనిపని. పరిశ్రములు రాష్ట్ర ప్రభుత్వము నడుపుటవలన కేంద్ర ప్రభుత్వ ఆదాయము తగ్గిపోయిన కేంద్రము రాష్ట్రములకిచ్చు ధనసహాయములో కొంతమొత్తము, అవి పరిశ్రమలద్వారా సంపాదిస్తున్న లాభములను బట్టి, తగ్గించ వచ్చును కదా! చెట్టిగారి సూచనను త్రోసిపుచ్చి పరిశ్రమలను రాష్ట్ర ప్రభుత్వములు వశపరచుకొనుటకు అవకాశములు నూతన రాజ్యాంగ చట్టములో ఇతోధికముగా యివ్వబడవలెను.

దక్షిణ భారతదేశములో పారిశ్రామికాభివృద్ధినిగూర్చి ప్రసంగిస్తూ, ప్రజలు, రాష్ట్ర ప్రభుత్వమూ కలసి ఏ ఏర్పాట్లుచేయ బూనుకున్నను కేంద్ర ముందుకు అంగీకరించునని చెట్టిగారన్నారు. మద్రాసు రాష్ట్రములో పారిశ్రామికముగా వెనుకబడివున్న ఆంధ్ర ప్రాంతము—ముఖ్యముగా రాయలసీమయొక్క, అభివృద్ధికి ప్రత్యేక సౌకర్యములు కలిగించవలెనని రాష్ట్ర ప్రభుత్వము ద్వారా, ప్రజా ప్రతినిధులు ఆందోళన జరుపవలసి యున్నది.

కాశ్మీర్
అన్నిదగ్గులకు అమోఘమైనది
గిరిజా & కో., రాజమండ్రి

భారతలక్ష్మి బ్యాంక్ లిమిటెడ్.,
సెంట్రల్ ఆఫీసు: మద్రాసు 1.
బ్రాంచీలు: బెజవాడ, బొబ్బిలి, కాకినాడ, గుడివాడ, గూడూరు, గవర్నరుపేట, (బెజవాడ) కావలి, మచిలీపట్నం, మద్రాసు, నరసాపూరు, నూజివీడు, రామారావుపేట, (కాకినాడ) రాజోలు.
చేర్మన్, బోర్డు ఆఫ్ డైరక్టర్లు:
బొబ్బిలి రాజా.
మూడు మొదలు తొమ్మిది నెలలవరకు అన్ని బ్రాంచీలలోను సీజన్ డిపాజిట్లు తీసికొనబడును. వడ్డీ $2\frac{3}{4}\%$ మొదలు $3\frac{1}{4}\%$ వరకు యివ్వబడును. వివరములకు వ్రాసి తెలిసికొనవచ్చును.
భోగరాజు వెంకటరత్నం,
మేనేజింగ్ డైరక్టరు.

ఆర్థిక పారిశ్రామిక వ్యాపార విషయాలు



బర్మింగ్‌హాం వద్దనున్న హారిస్‌వాల్ విద్యుచ్ఛక్తి కేంద్రము ఈ మధ్యనే పెద్దది చేయబడి, దానియొక్క విద్యుచ్ఛక్తి ఉత్పత్తిశక్తి రెట్టింపు చేయబడినది. ఈ కేంద్రము మధ్య ఇంగ్లండులోకెల్ల పెద్దకేంద్రము.

వలసదేశాల అభివృద్ధికి బ్రిటిష్‌ప్రభుత్వ దోహదం

ఆర్థిక విపత్తును గడచుటకు డాలరు ప్రాంతములనుండి దిగుమతులను తగ్గించు కొనుట ఎంత అవసరమో, బ్రిటన్‌లో, వలస దేశాలలోను అధికోత్పత్తి జరపటం అంత అవసరమేనని బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించినది. డాలరు ప్రాంతమునుండి (అమెరికానుండి) దిగుమతులను తగ్గించుటకు, బ్రిటనులో అధికోత్పత్తి జరుపుటకు ప్రత్యేకపథకములు తయారుచేయబడి, ఇప్పుడు అమలు జరుపబడుచున్నవి. బ్రిటన్ పరిపాలనక్రింద వుండి, త్వరలో స్వపరిపాలనాధికారం పొందే అవకాశం లేని వలసదేశాలలో కూడ అధికోత్పత్తి జరపవలెనని బ్రిటిష్ ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. బ్రిటిష్ గయానా (దక్షిణ అమెరికా), గాంబియా, గోల్డుకోస్టు, మారిషస్, నైగేరియా, రొడీషియా, టాంగనీకా, హాంకాంగ్, ఫిజి మొదలైన ఈ దేశాలలో ముఖ్యంగా అధికాహారోత్పత్తి జరపటానికి ఎంతైనా అవకాశం వున్నది. ఈ దేశాలలోనే బ్రిటన్‌కు కావలసిన ఆహారపదార్థాలు ఉత్పత్తిచేసుకుంటే, శాంతిసమయంలోగాని, యుద్ధసమయంలోగాని, ఆహారంకొరకు విదేశాలపై, ముఖ్యంగా అమెరికాపై ఆధారపడి వుండనవసరం లేకుండపోతుందని బ్రిటిష్ ప్రభుత్వం భావిస్తున్నది.

వలసదేశాలలో ఆర్థికాభివృద్ధికి సహాయం చేయటానికి రెండు ప్రత్యేకసంస్థలను ఏర్పాటు చేస్తూ, బ్రిటిష్ పార్లమెంటు ఒక శాసనం చేస్తున్నది. ఈ శాసనంప్రకారం వలసదేశాల ఆర్థికాభివృద్ధిసంస్థ, వలసదేశాల అధికాహారోత్పత్తి ప్రోత్సాహకసంస్థ అని రెండు సంస్థలు ఏర్పరుస్తారు. వలసదేశాల ఆర్థికాభివృద్ధిసంస్థ ద్వారా వలసదేశాలకు బ్రిటిష్ ప్రభుత్వం 10 కోట్ల పౌనులు ఋణం యిస్తుంది. వలసదేశాలధికాహారోత్పత్తిప్రోత్సాహకసంస్థ, వలస దేశాల ఆర్థికాభివృద్ధిసంస్థకు అనుబంధసంస్థగా వుంటుంది.

బ్రిటన్‌లో ప్రభుత్వం వశపరచుకున్న పరిశ్రమ లన్నిటినీ ప్రత్యేక ప్రజాసంస్థలద్వారా పరిపాలిస్తున్నట్లే, ఈ వలసదేశాల ఆర్థికాభివృద్ధి సంస్థనుకూడా ఒక ప్రత్యేక ప్రజాసంస్థగా ఏర్పరుస్తారు. ఈ సంస్థ పరిపాలకవర్గంలో ఉత్పత్తిదారులు, పారిశ్రామికవేత్తలు, కార్మికులు, వాణిజ్య ప్రతినిధులు, శాస్త్రనిపుణులు, సాంకేతికనిపుణులు, ప్రభుత్వ ప్రతినిధులు మొదలగు అన్నివర్గాలకు ప్రాతినిధ్యం వుంటుంది.

వలసదేశాలలో ట్రేడ్ యూనియన్ ఉద్యమమును ప్రోత్సహించటంలో ఈ సంస్థ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది. ఆ యా వలసదేశాల నుండి కార్మిక ప్రతినిధులను బ్రిటన్ తీసుకువచ్చి, ట్రేడ్ యూనియన్ల నిర్వహణలో వారికి శిక్షణ నిచ్చి వారు తమదేశములో బలవత్తరమగు ట్రేడ్ యూనియన్ ఉద్యమమును నిర్మించునట్లు ప్రోత్సహించవలెనని ఒక ప్రత్యేక పథకము వేయబడినది. ఇంతేగాక, బ్రిటిష్ కార్మిక ప్రతినిధులు ట్రేడ్ యూనియన్ ఉద్యోగులు కొందరు వలసదేశములకు పోయి ఆయా దేశములలో ట్రేడ్ యూనియన్ ఉద్యమమును సక్రమ విధానములలో నడుపుటకు కూడా కొన్ని ఏర్పాట్లు చేయబడినవి. ట్రేడ్ యూనియన్ ఉద్యమమును ప్రోత్సహించుటకు ఇంతటి శ్రద్ధతో ఇదివరకు ఏ దేశలోను ఏర్పాట్లు చేయబడి వుండలేదు.

నెరిసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు. ఆయుర్వేదచికిత్స. తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో, డబ్బు వాపసుచేయబడును. తెలుపు కొంచమైయుండిన రూ 2-8-0 మధ్యరకమైయుండిన రూ 3-8-0 పూర్తిగాయుండిన రూ 5-0-0.

గమనింపు:-ఇది మెదడుకు కంటికి పుష్టి పోషణ నిచ్చు ఔషధము.

Bharat Kalyan Aushadhalaya.
No. 18, P. O. Katri Sarai, (Gaya)

బ్రిటన్‌లో కొత్త విద్యుచ్ఛక్తి కేంద్రాలు

పారిశ్రామికాభివృద్ధికి, ప్రజల జీవన సౌఖ్యానికి విద్యుచ్ఛక్తి అత్యవసరము. ఒక దేశపు ఆర్థిక సౌభాగ్యమును ఆదేశములోని విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని బట్టి తెలిసికొనవచ్చును. బ్రిటన్‌లో విద్యుచ్ఛక్తిలేని గృహమే లేదని చెప్పవచ్చును. పట్టణములలో వంటతో సహా సర్వకార్యములు విద్యుచ్ఛక్తితోనే జరుగుచుండును. కాని విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని ఇంకను వృద్ధి చేయవలెనని బ్రిటిషు ప్రభుత్వం నిర్ణయించినది. యుద్ధకాలములో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రములు కొన్ని నాశనమై పోయినవి. వాటిని సరియైన స్థితికి తెచ్చి వృద్ధిచేయుటకు, క్రొత్త కేంద్రములను స్థాపించుటకు పథకములు వేయబడినవి. బ్రిటన్‌లో యిప్పుడు 45 విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రములు ఉన్నవి. ఇవిగాక, 18 క్రొత్త కేంద్రములు స్థాపించవలెననీ, పాత కేంద్రముల ఉత్పత్తి శక్తిని వృద్ధి చేయవలెననీ నిర్ణయింపబడినది. ఈ అభివృద్ధి పథకము ద్వారా 60 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి సాలీనా ఉత్పత్తియగును.

1926 వ సం.లో బ్రిటన్‌లో 700 కోట్ల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయబడినది. అప్పటినుంచి ప్రతి సంవత్సరము ఈ ఉత్పత్తి శక్తి వృద్ధిచేస్తున్నారు: 1936 వ సం.లో 2,000 కోట్ల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి, 1946 వ సం.లో 4,100 కోట్ల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయబడెను. రానున్న 10 సంవత్సరములు కూడా ఇదే విధముగా ఉత్పత్తి అధికమగునని తెలుస్తున్నది.

ఆంగ్లో - సోవియట్ వాణిజ్యపు ఒడంబడిక

బ్రిటన్, రష్యాలు ఎట్టకేలకు ఒక వాణిజ్యపు టొడంబడికను చేసుకొనగలిగినవి. ఈ ఒడంబడికకు సంబంధించిన సంప్రదింపులు చాల మాసములనుండి జరుగుచున్నవి. రష్యా 1941 వ సం.లో బ్రిటన్ వద్ద పుచ్చుకున్న ఋణపు వాయిదాలను చెల్లించే విషయంలో రష్యా పెడసరంగా వ్యవహరిస్తున్నదని బ్రిటన్, రష్యన్ నూనె పరిశ్రమకు, కలపసామగ్రి పరిశ్రమకు కావలసిన యంత్ర సామగ్రి సరఫరాచేసే విషయంలో బ్రిటన్ అసంబద్ధవైఖరి నవలంబిస్తున్నదని రష్యా, పరస్పరం నిందించుకున్నవి. కొంత కాలం జరిగిన తర్వాత, ఈ సంప్రతింపులు తిరిగి ప్రారంభింపబడి ఇప్పటికి జయప్రదముగా ముగిసినవి. ఈ ఒడంబడిక వలన రష్యా చెల్లించవలసిన వాయిదాలను గూర్చి పరిష్కారం జరిగినది కాని బ్రిటన్ ఇవ్వవలసిన యంత్రసామగ్రివిషయమేమైనదో తెలియటం లేదు. ఈ ఒడంబడిక ప్రకారం రష్యా బ్రిటన్‌కు రానున్న సంవత్సరంలో 5 లక్షల టన్నుల ఆహారధాన్యం సరఫరా చేస్తుంది. 1948 వ సం. జనవరి నెలనుండి నల్లసముద్రపు రేవులనుండి ఆహార ధాన్యాలు బ్రిటన్‌కు ఎగుమతి చేయబడునని తెలుస్తున్నది. మూడు సంవత్సరాలలో బ్రిటన్‌కు 45 లక్షల టన్నుల ఆహారధాన్యం ఎగుమతి చేయటానికి రష్యా సిద్ధంగావున్నది.


రష్యా - బ్రిటన్‌లు ఈ ఒడంబడిక చేసుకోవటం వలన, తూర్పు యూరప్ రాజ్యాలు అధికంగా పశ్చిమ యూరప్ రాజ్యాలతో సహకరించ వచ్చుననే ఆశలు మరల పొడసూపుతున్నవి. రష్యా ఆహార ధాన్యాలు ఇంతవరకు విదేశాలలో అమ్మబడటం లేదు. అంతర్జాతీయ అవసరాలకు లభిస్తున్న ఆహార పదార్థాలలో ఇప్పటివరకు బ్రిటన్ ఎక్కువ మొత్తమును కొనివేస్తున్నది. ఇప్పుడు బ్రిటన్ ఆహార ధాన్యాలను రష్యానుండి కొంటున్నది కాబట్టి, ఇతర దేశాలకు ఇదివరకటికన్న ఎక్కువమొత్తం ఆహార ధాన్యాలు లభించగలవని ఆశింపబడుతున్నది. రష్యానుండి ఎక్కువమొత్తం ఆహార ధాన్యాలు దిగుమతి కానున్నవి కాబట్టి ఈ వేసవి కాలంనుండి బ్రిటన్‌లో రొట్టె రేషనింగు తొలగిస్తారని ఈ మధ్య భావించారు. కాని రష్యానుండి దిగుమతి కానున్నది గోధుమలుగాక బార్లీ, ఓట్లు, మొక్కజొన్న మొదలైన 'గొడ్లమేత' ధాన్యాలనీ, ఇది ఎక్కువగా దిగుమతి చేసుకోవటం వలన బ్రిటన్‌లో పాలు, మాంసము, కోడిగుడ్లు, పందిమాంసము, మొదలైన వాని ఉత్పత్తి హెచ్చు కాగలదనీ ఇప్పుడు తెలుస్తున్నది. ఆహార ధాన్యాలను బ్రిటన్ ఎక్కువగా రష్యానుండియే దిగుమతి చేసుకుంటున్నది. కాబట్టి యితర విదేశాలతో బ్రిటన్ చేసుకొనబోయే వర్తకపు ఒడంబడికలలో కొన్ని ముఖ్యమైన మార్పులు జరుగవచ్చునని భావిస్తున్నారు. వాస్తవానికి యూగోస్లేవియా, అర్జెంటైనా, కెనడా, అమెరికా దేశాలతో బ్రిటన్ జరుపుచున్న వాణిజ్యపు - సంప్రదింపులు, రష్యన్ సంప్రదింపుల ఫలితం తేలేటంతవరకు, నిశ్చితంగా జరపబడనేలేదు. ఇప్పుడు రష్యాతో ఒడంబడిక కుదిరినది కాబట్టి, ఈ దేశాలతో కూడా త్వరలోనే బ్రిటన్ వాణిజ్యపు డొటంబడికలు చేసుకొనవచ్చును. రష్యాకు బ్రిటిష్ వస్తువులు అమ్మి, రష్యానుండి ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకొనటం వలన, ఆహారధాన్యాలు అమెరికాలో కొనుటకు బ్రిటన్ ఖర్చుచేస్తున్న డాలర్లు ఇకముందు ఆదా అవుతవి.



ఆమె యౌవనరేఖలను యౌవనశక్తిని కలిగియున్నది

నిత్యము, క్రమము తప్పకుండా 'బైల్ బీన్స' సేవిస్తే నీవుకూడా పడుచుదనముగా కనిపించుతూ, యౌవనానందము పొందవచ్చును. నేటిరాత్రినుండియే వాటిని తీసికొనుటకు మొదలుపెట్టుము. పడుకొనబోవునప్పుడు రెండుబిళ్లలు చాలును.

బైలుబీన్సు వనస్పతి ద్రవ్యములతో తయారుకాబడిన శ్రేష్ఠమైన విరేచనౌషధము—ఇది ఆరోగ్యభంగకరములైన పదార్థములను శరీరమునుండి తొలగించివేసి, రక్తమును శుద్ధిచేయును.



మీలో చేతదనం తొణికిసలాడాలన్నా, మీ కళ్లలో తేజస్వనపుతారళ్యము ప్రకాశించాలన్నా, మీ చెక్కిళ్లలో ఆరోగ్యలక్ష్మి వికసించవలెనన్నా మీకు కావలసినది

బైల్ బీన్సు

BILE BEANS

నిద్రపోయేముందు మరువకుడు

ఏజంట్లు: మెసర్సు దాదా అండు కంపెనీ, నైనియప్ప నాయక్ వీధి, మదరాసు.

గొప్పవారితో గుసగుసలు

పింగళి సూరన, తెనాలి రామకృష్ణుడు, భట్టుమూర్తి

కీ॥ శే॥ శ్రీ వారణాసి శ్రీనివాసరావు

[మునుపటి హంపీ విఠలాలయ మంటపంమీదే క్రిందటి సంభాషణ సాగిస్తూ పింగళి సూరన్న భట్టుమూర్తి, తెనాలి రామకృష్ణులు, దగ్గరలో నేనూ]

నే: చిత్తం. అయితే తమ గ్రంథం కథల గుదిలా గుందే?

రా: నావెంట బడ్డావ్! కథల గుదో గదో బాగుందా, లేదా? నేనేం కావ్యం రాస్తున్నాననలేదే? కవిత్వమంటే నా అభిప్రాయ మిదివరకే చెప్పానా? ఆమంత్రి రాయమని పోస్తే రాసా, పాండురంగస్వామి మహత్తు నొక పురాణంగా. దాన్లో నెన్నో ఉపాఖ్యానా లున్నాయ్. అవన్నీ బాగున్నాయనే నే ననుకున్నా—ముఖ్యంగా నిగమశర్మోపాఖ్యానం. నా తత్త్వం మీరంతా బాగా యెరుగరు: ఏదో అంటూ చేస్తాగాని, అది పదిమందికి నచ్చుతుందా లేదా ఈ రంధి పడను. నచ్చితే సంతోషమే లేకపోతే విచారంలేదు.

భ: ఆ సంతోషంమటు కెందుకో అంత నిర్లిప్తతా స్వభావుఁడవు?

రా: మళ్ళీ మొదలా. సంతోషమనే తెగులు, తినే ఉప్పు కారంవల్ల సంభవించింది. (నాతో) నా కవిత్వ విషయం కొంత యిదివరకే చెప్పా గదా నారికేళ చర్చలో.

నే: చిత్తం—తమ పద్యాల్లో మారుమూల పదాలు 'కద్రూజాంగద', 'ప్రాసగువిత్తువంటి', 'ఉతోల్కుచుడు' ఇట్లాటి వెన్నో ఉన్నా యొక గంపెడు. అట్లాటి పదాలు ప్రయోగిస్తారేం? పాక మే అర్థంగాక కొట్టుకుంటూంటే దానికి తోడీ పదాలు కూడానా?

రా: ఒరేవ్, నీకు పొగరుగూడా వుందిరా! నోటి కేదొస్తే అదంటావ్; నీ స్వభావమే అదనుకుంటా, పాపం! ఈ సందేహాన్ని కొబ్బరికాయను బద్దలుకొట్టినపుడే కొంతవరకు తీర్చా. అయినా విపులంజేస్తా విను. మారుమూల పదాలేమిటి? కవి నిఘంటువును దగ్గరబెట్టుకుని యేరి వ్రాయడు వాడి అభిరుచిసిబట్టి వాడు చదివేటప్పుడో వినేప్పుడో కొన్ని మాటలు బాగున్నాయనుకుంటాడు. అవి వాడి జ్ఞానంలో జీర్ణించి కవిత్వం చెప్పేటప్పుడు వస్తాయి వాడికి. వాట్ని వాడుతాడు. అంతేగాని ఇంకా పురెక్కిద్దామని వాడడు. అట్లా వాడితే పద్యం పట్టిస్తుంది. అట్లా పట్టిచ్చే పద్యం నా దొక్కటి చదువూ వింటూ. త్రికరణశుద్ధిగా కూర్చుని చదువుకోక, పేలకిండి మాటల్నేర్చి, అవే లేవు కాబట్టి యీ కవిత్వం బాగుండ్లే దనడం మీకే తగిపోయింది.

నే: అదేమిటండీ, శ్రీహర్షుడు నైషధం వ్రాసి తీసికెళ్తే సరస్వతీదేవర్థం కాలేదని లేచిపోతూ, కొంతకాలం రాత్రుళ్లు మినపసుడుం దని గేదె పెరుగు తాగమన్లా! అట్లా చేసింతర్వాత వళ్ళీ వ్రాపితీసికెళ్తే ఆమె అర్థమౌతుందని ఆమోదించలా!

రా: అరి మీ తెలువు త్తెల్లవారా! అప్పటికి మటుకర్థమై చచ్చిందా తేలిగ్గా! 'నైషధం విద్వదౌషధం' అంటే అర్థం సరిగ్గా నేర్చుకోండి. ఇప్పటికీ శ్రీహర్షుని నైషధం, వ్యాఖ్యాత సహాయంలేకుండా నాకర్థమౌతుం దనే పండితుణ్ణి చూపించు. నీ మినపకుడుం గేదె పెరుగూ హాసుగానే. ఇంకేం, మీరంతా యిప్పుడు కాఫీ హోటళ్లకెళ్లి ప్రొద్దున్నే యిడ్డీలంటున్నారుగా! అందుకనే మీ కవిత్వాలు పేలంపిండిలా గుంటాయ్! మా కవిత్వమేలా మాకర్థం.

నే: ఏదైనా అడిగితే తలవంచుకునేట్లు చేసారండా!

భ: అదీయనకు పూర్వాశ్రమంలో జాడ్యంగాని అత్యద్భుతమైన కవిత్వం చెప్తాడు. అదే యనప్పుచ్చె గిస్తుంది.

రా: హాఁ లాకపోతే నాయనమ్మ లేం జేసారో!

నే: ఏమీచేయలేరు; కోరుంటే తలగాస్తుంది కానీండి! భట్టుమూర్తిగారూ, మీ వసుచరిత్రలో కథేకే దేమండీ?

భ: మెంతానికి యముడవ్! యిప్పుడు నా భరాతం పడుతున్నావ్:

నే: అబ్బే, సందేహనివృత్తికోస మడుగుతున్నా.

భ: కథాశ్చే లేనిమాట వాస్తవం. అదే నా గ్రంథానికున్న అందాల్లో నొకటి.

నే: (-శ్చర్యంతో) అదెట్లాగండీ! కథ తక్కువుండడం ఏ గ్రంథానికైనా అందాల్లో నొకటెట్లా గౌతుందండీ?

భ: అదే గ్రహించాల్సిన విషయం. కథ తక్కువైనంత మాత్రంచేత అందంగా లేదని మా గ్రంథాన్ని చివరల్లా చదవడం మానారా మీరంతా? అట్లాటప్పుడు కథాలోపం ప్రధాన ప్రశంస కాదుకదా?

నే: అర్థమైంది కాని రామకృష్ణయ్యగారిని వికటు లన్నారు, మీరూ అజాతివారే!

భ: వికటత్వ మేమాత్రమైనా లేకపోతే కవేగాడు - అది మితిమీరగూడ దన్నాం గాని.

రా: అదో దప్పి పొడుపు.

నే: సరేగాని, ఆంధ్రకవుల్లో సీసపద్యం బాగా నడిపినవా రెవరండీ?

రా: రామచంద్రా! ఏదో వివాదాంశమే కింకేం కర్మమోయ్, సీకూ? చెప్పండయ్యా చెప్పండి. చివరకి రావడం మంత్రసానతనమయ్యేట్టుంది.

సూ: నేనీ విషయం చక్కగా విచారించలా. ఎక్కణ్ణో తప్ప నేనర్థప్రధానంగా పద్యాలు నడిపా.

రా: అంటే అంతా అర్థాన్ని పాటించకుండా, గమనాన్నే ప్రధానం చేసుకున్నారని ధ్వనా?

సూ: నా సమాధానంలో ఆ అర్థంగాని, నీవు స్వభావంచేత నెప్పుడూ లాగే ధ్వనిగాని లేదోయ్: నాసంగతి నే జెప్పుకున్నానంతే.

రా: నీవుచెప్పవయ్యా భట్టుమూర్తీ, చివరకు నేజెప్తా.

భ: సరే అట్లాగే చెప్పవయ్యా, చివరకు వెక్కిరించడాని కేదో ఉపాయ మన్వేషిస్తూం టుంది నీ మాయమనస్సు; పాపం నీవేంజేస్తావ్. నేసమాధాన మిస్తా విన్నాయనా:-వ్రాసిన గ్రంథంలో ఒక్క సీసపద్యాన్న యినాచక్కగా నడిపించని కవిగాని, గ్రంథంలోనున్న సీసాలన్నిట్లో కనీస మొకటి రెండుపాదాల్నయినా బాగా నడిపించని కవిగాని యెవ్వడూ వుండడు. కాబట్టి నీసందేహంశ మేమౌతుందంటే వ్రాసిన సీసపద్యాలన్నిట్లో నెక్కువసంఖ్యను, వాట్లో నెక్కువ సంఖ్య పాదాల్ని ఎవ్వడు కూర్చాడా అని. దానికి నాకు తోచిందేమిటంటే—శ్రీనాథుడు ముందు, తర్వాత నేను...

రా: ఊహూఁ, (గొంతు సవరించుకుంటూ)

భ: ఉండవయ్యా బాబూ, నీతో చావొచ్చింది—తర్వాత మా రామకృష్ణయ్య.

రా: రామకృష్ణయ్యంటే, ఆయన తర్వాత నీతర్వాత నేనా! నాకు మూడో స్థానమా? ఆ కీర్తిలో అగ్రతాంబూల మాయనకా, ద్వితీయం నీకా, తృతీయం నాకా!

భ: అగ్గీనీ కొంపర బంగారంగానూ, చివరదాకా వినకుండానే యీ అరిపింపు! తర్వాత మా రామకృష్ణయ్య అటాకూర్చాననని. అయితే-

రా: అయితే వచ్చింది: ఏదో వుంది.

భ: అబ్బబ్బా! ఇదేం తొందర! కొంచెనాగవయ్యా! శ్రీనాథుడు నేనూ ఎంతకూర్చినా ఏపాదంలోనో మాసీసం పడిపోతూం టుంది నడకలో. మా రామకృష్ణయ్య మటుకెక్కణ్ణో తప్ప పాద మట్లా పడిపోకుండాకూర్చాడు.

రా: అంటే మీ రేసినన్ని తప్పటడుగు లెయ్యలేదన్నమాట! భేష్, బాగుంది నేనొప్పుకున్నా! నాయనా, మూర్తితో నే నేకీభవించా. ఈవిషయంలో ఇక నీవు నన్నడగక్కర్లేదు. భేష్ మూర్తీ, బాగా చెప్పావోయ్! బలే, బాగుంది.

భ: (చిరునవ్వుతో) అహా, యేం సంబరమయ్యా!

రా: సంబరంగా కేమిటోయ్? నీనోట అట్లాటిమాట రావడంకంటే నా కేం గావాలి?

నే: చిత్తం. చిత్రకవిత్వమెవ్వరిది బాగుంటుందండీ ఆంధ్రంలో?

రా: దీనికి సమాధానం నేం జెప్తా విను. నే జెప్పబోయేదాన్లో నేను చిత్రకవిత్వం చెప్పలేదని కాని, చెప్పలేననికాని యెక్కడా లేదు. అది అరధిగాబెట్టుకుని చెప్పినవాణ్ణి కానన్నమాట గ్రహించు. ఇక విను:-ద్వంద్వకథల చిత్రకళనట్లాగుంచు. దాని తంతువేరు. దాన్ని సీరిద్దరు బాగానే చెప్పారనాలి, దాన్లో సహజత్వాన్ని మావాడెక్కువపాటించినా. ఇక శ్లేష కవిత్వ విషయంలో అగ్రతాంబూలం మా భట్టుమూర్తికివ్వాలి: ఎక్కడా పట్టకుండా ఈయనకు శ్లేష సహజమూ అనుపిస్తుంది. ఆ శ్లేషను యమకాల్లో గమకాల్లో నిమిచ్చి చక్కగా జెప్పాడు.

నే: అయితే, శ్రీభూపుత్రి పద్యానెక్కిరించారేం మీరు.

రా: ఏం జెయ్యమన్నావ్: ఎప్పటిదో తవ్వెత్తుతావ్! మా గోలవేరు, మీగోలవేరు. ఆక్షేపిస్తేగాని మంచినీళ్లు పుట్టేవిగావు మాకు మా కాలంలో. ఆక్షేపణ కింకేం దొరక్క అట్లాగన్నా: అంతా నవ్వుకుని నన్ను చమత్కారివన్నారు.

భ: చమత్కారంగా మాట్లాడేవాడికంటే బోళావాడుండడు నాయనా? రామకృష్ణయ్యా, నాకు మహదానందమైందయ్యా నీవన్నమాట.

రా: నిజం చెప్పడాని కేమిటోయ్ మూర్తి! నే నేదో కాలక్షేపంకోస మంటూ! ఒకటన్నా ఒకటిపడ్తా, ఒకటేసంతోషంతో.

సూ: అందుకనే నెగ్గుకొచ్చావ్, అంతమంది ఘనుల్లో.

నే: చిత్తం. రామకృష్ణయ్యగారూ, ఆ గోలేమిటండీ తమకూ తాతాచార్లగారికీనీ! రామలింగడి కథలంటూ మేమంతా నవ్వుకుంటూ వింటాం చదువుకుంటూ మెప్పడూ!

సూ: }
భ: } (ముసిముసి నవ్వులు నవ్వుతారు)

రామ: అడిగావ్ నాయనా, యింకా ఆ విషయాలడగలేదేమని చూస్తున్నా! వాట్ని చెప్పకుండా పారిపోదామంటే కుదిరింది కాదు. కానీ చెబాపట్టు: తాతాచార్ల వారు రాయలవారి గురువు. నేను రాయలాస్థానంలో కవిని. వారు మహాపండితు లని నాకు గౌరవం. నేను కొంటెవాణ్ణి కవి నని వారికి విపరీత భయం. నే నెప్పుడైనా కొంటెతనానికి తమమీద పద్యం జెబితే నది ఊరిమీదబడి అల్లరౌతుందని వారికహోరాత్ర వ్యగ్రత. దానికారణం నే నెవర్నీ లక్ష్యం చేయకుండా వాండ్లమీద పద్యాలు విసురుతుండడమే!

ఇదంతా కనిపెట్టా డొకతుంటరి. కనిపెట్టి వారి నాటలు పట్టిస్తూండేవాడు. అది వూరిమీద బడ్డాయ్! నా గ్రహచారవశాత్తు ఆ తుంటరి సర్గా నన్నుపోలుండేవాడు అందుకని ఆ అల్లరన్నీ నా మెడకు తగులుకొన్నాయ్! ఆ తుంటరే నీవన్న రామలింగడు. వాడిదీ తెనాలే. ఇంటిపేరు దాచుకొని ఆ విధవ తెనాలిరామలింగణ్ణని వాడుకునే వాడు. వాడూ బ్రాహ్మడే; వైదికి; బ్రహ్మచారి: కొంచెం దొక్కశుద్ధిగల వాడు తెలుగులో సంస్కృతములో పద్యాలు చెప్పేవాడు చూపిస్తే అంటుకుపోయే తెలివితేటలు కలవాడు. వాడి కొచ్చినన్ని కుయుక్తు లెవరికీ రావు. నా శిష్యుణ్ణని చెప్పుకుని తెనాల్నుంచి నా వెంటబడి విజయనగర మొచ్చాడు.

ఆ నగరంలో నే నెక్కడి కెళ్ళినా నా వెంట నుండేవాడు. నే నెట్లా మాట్లాడేది యేంజేసేది అన్నీ చూస్తుండేవాడు. త్వరలోనే సంగతంతా గ్రహించి నాకుమల్లే వేషంవేసి నా పరోక్షంలో నాకుమల్లే ప్రవర్తించడం సాగించాడు. బాగా యెరుగున్న యిట్లాటి వాండ్లు తప్ప మిగిలిన వాండ్లంతా వాణ్ణే నే ననుకునేవారు. అట్లాటివాడేం జేసినా కొంపదీయలేదూ!

ముందు తాతాచార్ల మీద సాగించాడు. తర్వాత ఊరిమీద బడ్డాడు. ఎట్లాగో వాడని కొన్నాళ్ళకు బైటపడ్డది. కొంతకాలానికి వాడిమీద పితూరీ లేని ఘడి యుండేది కాదు. ఛీ విధవా అని వాణ్ణి కొట్టబోతే మా అమ్మ, భార్య అడ్డ మొచ్చేవాండ్లు, 'పోనీండి పాప మంటూ'. ఎందుకంటే, ఆ అపాత్రుడింట్లో అరవచాకిరీ అంతా సర్దుకునేవాడని. ఏం జెయ్యను? ఇంటివాండ్లనా కాదన్లేను! పరాయివాండ్లనా పితూరీ చెయ్యొద్దనలేను. నాకు రోజూ ఆ విధవ చేసే కోతిచేష్టలు సర్దుకోవడమొక మహాకార్యమైంది! ఏం కర్మ మొచ్చిందిరా అని అనుకుని ఊరుకునేవాణ్ణి.

ఇట్లా ఉండగా ఒకనాడేదో—ఆ సంక్రాంతి పండగొచ్చింది. ఏటికి స్నానానికెళ్లాం. నేను స్నానం చేస్తూండగా 'అయ్యా, మీరు ప్రభువులు. నేను వైదీకపాణ్ణి. సంక్రమణపుణ్యకాలం దానానికి యాచిస్తున్నా' అన్నాడు. నవ్వొచ్చి 'యేంకావాలో కోర' మన్నా. 'ఇస్తారా' అన్నాడు. 'ప్రభువైన తర్వాత తప్పుతుందా' అన్నా. 'చిత్తం. వాగ్దానం జ్ఞాపకముంచుకోండి తర్వాత అడుగుతా' నన్నాడు. 'ఓరి గాడిదా, సంక్రాంతి ఘడియ మించితే నాకు దానఫలం దక్కద్దుట్రా' అన్నా. 'వాగ్దానం చేశాను, జ్ఞాపక ముంటుంది, అనండి దానఫల మెక్కడికీ పోదు. నియోగుల్కు మీ కేం తెలుసు, వైదీకపాణ్ణి అంతమాత్ర మెరుగనా' అన్నాడు. వాడి తెలివికి నవ్వుకుని, రహస్య మేమిటో చూద్దా మనుకుని సరే నన్నా.

నే: ఆ, యేమిటోనండీ అది.

రా: వినవోయ్! నేను వాడడిగిందాకా ఆగితే, నీవు నే జెప్పిందాకా ఆగలేవ్?

తర్వాత మధ్యాహ్నం భోజనానంతరం మంచం మీద పడుకుని భుక్తాయాసం తీర్చుకుంటున్నా. రోజూ వచ్చినట్టే వచ్చి కాళ్లదగ్గర కూర్చుని సంవాహక మారంభించాడు. తాంబూలం నములూ, ఏదో శ్లోకం జదువుకుంటూ, వాడు కాళ్లు బట్టే చమ్మదనంచేత శ్లోకాన్ని మరచి 'ఒరే, భడవా రామలింగా, యేం బాగా పిసుకుతున్నావురా కాళ్లు' అన్నా. అనడం తరవాయి ఒరీ బాగా పడ్తూ 'ప్రభువులవారు, ప్రొద్దుటి దాన' మన్నాడు. 'అడగరా, నీవే మడిగినా యిస్తా' నన్నా. అకేటప్పటికి గభాల్న లేచి నమస్కరించి 'స్వామీ రోజూ నూరు తప్పులు కాస్తా మనండి' అన్నాడు.

సూ: }
భ: } (పకలబడి నవ్వడం)
నే: }

రా: మీ నవ్వు చల్లగా వుండా వినండి. యేం జెయ్యనూ? మించి మాటిస్తిని పీకొచ్చిందా! మాట తప్పకూడదు. నా ప్రాణాని కరి కాగూడదు! సరే ననుకుని "ఒరేవ్ మాయలమారీ, నేన్నిజమైన ప్రభువును గాను. నీవు నిసలైన బ్రాహ్మణుడ వౌనా కాదా" అన్నా. చిత్తమన్నాడు. "కాబట్టి మాట తప్పనుగాని, దానన్న కొంచెం నియమిస్తా. నీవు సామాన్యుల పట చేసే చిన్న తప్పుల్ని కాస్తా గాని, పెద్దవాండ్ల మీదికెళ్తే అమ్మగా గ్గొద్దన్నా దేహశుద్ధి చేసి పాతరేయిస్తా" నన్నా. "ఇంకేం, నాకదే ఇంకేం, కావాలని వాకిట్లోకెళ్ళి నాట్య మారంభించాడు ఊరంతా చూచేట్టు. దార్నిపోయేవాండ్లు, ఇరుగు పొరుగువాండ్లూ అంతా గుంపుగూడారు. నే నెవరూ చూడకుండా సైగచేసి తలు పేయించి, యేమిట్రా విధవా అల్లరన్నా. 'ఈ నాటి మొదటి తప్పు క్షమించండి స్వామీ' అన్నాడు. మంచం మీదబడి పొట్ట పగల నవ్వి లోపల భోంచేస్తున్న మా వాండ్లను గాబరాపెట్టా. వాండ్లూ విని భోజనమాని నవ్వడ మారంభించారు పొట్టలు పగిలా.

మేము: (మొదటి తప్పన్నప్పట్నించీ నవ్వుతున్నాండ్ల మింకానవ్వి) ముత్తానికి తగ్గవాడే, మీమీదే ప్రయోగించాడు.

రా: ప్రయోగించడమేమిటి! కొన్నాళ్ళలో పితూరీల బాధపడ్డాక సింహద్వారాన్ని బంధించి దొడ్డి దార్నే రాకపోక లేసుకుంటూ, వాకిట్లో నాకర్నొకణ్ణిపెట్టి ఎవరొచ్చినా యింట్లో లేరని పంపుతోవాళ్లొచ్చిందంటే! ఆ వెధవ, ఆ తుంటరి, రామలింగడు. నా పేరు రామకృష్ణుడు. లేకపోతే నాయనా, ఆరు శాస్త్రాలు చదివినా, కొద్దో గొప్పో వేదం నేర్చుకున్నా, ఏదో పేరు సంపాదించుకున్నా. అట్లాంటి ముండాకొడుక్కి చిలిపిగో లేమిటీ!

సూ: ఇనా, రాయలవారి నూరుతప్పు లివాం! 'నాకు ప్రభువువారు నూరు తప్పులకినా మిచ్చారిచ్చా' రని వాడే వాగుడు!

రా. సరే, అంతట్లో అయిందీ మాయ వెధవ! వీడు చేసే తప్పు లెవ్వకోడాని కింకేకంతా రావడం నేను లేనంతం కొన్నాళ్ళు జరిగేటప్పటికి ఈ కుంత విజయనగరాన్నంతా. కాలిక్కి తినూ. టే భరించలేక కొంతమంది రాయల్తో మొరబెట్టుకున్నారు. పిలవండి రామకృష్ణుణ్ణన్నారు. చూడగానే "ఏమిటయ్యా యీ గోల: ఊరంతా నీవేవేవో అల్లర్లు చేస్తున్నావంటాగు, ఏమిటయ్యా"? అని అడిగారు. నామునస్సెట్లా వుంటుందో విచారించండి! నేను మీతో చెప్పిందంతా చెప్పా. తెగనవ్వి లాక్కురాండి వాణ్ణన్నారు అప్పుడేదో అల్లరి కెళ్తున్నాడు కాబోలు, నా వేషంతో లాక్కొచ్చారు. వాణ్ణి చూడగానే రాయ లాశ్చర్యపడి "అచ్చంగా మీలాగే వున్నాడయ్యా" అని, "ఏమయ్యా బ్రాహ్మడా, ప్రభువులు నాకు నూరు తప్పుల యినా మిచ్చారని చెప్పుకుంటున్నావట, యెప్పుడిచ్చా మన్నారు. వాడు టక్కున్నా మొగంజూసి 'చిత్తమయ్యా లాతమరు? అన్నాడు నేల్దిగాలపడి చూస్తూంటే "అట్లా చూస్తారేం? మీరు ప్రభువులు కారటండీ. —నియోగ ప్రభువులు. ప్రభువులంటేమీరేనని నా భావం కాని సార్వభౌములు కాదన్నాడు. సభకంతా పొట్ట చెక్కలయ్యాయ్. రాయలు నవ్వాగి తర్వాత 'భలే చమత్కారివయ్యా బ్రాహ్మడా మీ గురువు పెట్టిన నియమానికి తోడు ఎవరి ఆసికి గౌరవానికి లోపంలాకుండా అల్లర్లు రోజూ నూరల్లర్లు చేసుకో. ఇప్పట్నుంచీ వాటిని మేమే కాస్తాం. అయితే రామకృష్ణయ్యగారి వేషంతో గనపిస్తే మాటడక్కదని సెలవిచ్చారు. చిత్త మిస్తూడే జుట్టు పగం కత్తిరించు కుంటూ వని కళ్ళాడు. నేను తలబట్టి చూచుకుంటూ యింటి కొచ్చి నాకర్ను మాన్పించి, సింహద్వారం తెరిపించి నిశ్చింతగా నుండడం మొదలెట్టా.

భ: ఉన్నాడా చివరిదాకా మీ దగ్గిర?

రా: లే కెక్కడి కెళ్తాడు. చివరకు నన్ను సాగనంపాడు వెధవ.

భ: (జ్ఞాపకంచేసుకుంటూ) ఉండండుండండి, బాబా. రామకృష్ణయ్యగారూ, మీ రెప్పుడైనా—

"చీపరబాపర తీగల
జేపలబు టలినట్లు చెప్పిన నీ యీ
కాపుకవిత్వపు కూతలు
బాపనికవిరుని చెవికి ప్రమదంబిడునా?"

—అన్న పద్యం చెప్పారా?

రా: (ఆశ్చర్యపడి) ఏమిటీ, ఏంపద్యం, ఇట్లాటి వినవచ్చ్యం నేజెప్తానా. నావాక్కట్లా వోస్తుందా. సందేహం!

భ: వోరా, వాడే చెప్పుండాలి. ఒకరాత్రి మావాంట్లు కొందరొక సభ చేసి నేం జెప్పిన పద్యాల్ను చదివామన్నారు. ఆ సభలో కొక బ్రాహ్మణుడొచ్చి, మీ రే ననుకుని అంతా స్వాగతం జేసి కూర్చుండబెట్టి సభ ఉద్దేశం తెలిపారు. ఒకఘడియ చదివి సభాపతి. మా వాంట్లప్పుడు స్వామీ యెట్లావున్నాయని అడిగారు. కవి అడిగితేనేగాని చెప్పనన్నాడు. అ దాచారమును కని అంతా ఊరుకుంటే నేనే అడిగా. అడిగితే నా కిబహుమాన మిచ్చాడు. అరి దుర్మార్గుడా! రామకృష్ణయ్యగారికి మనకులమంటే యెంత నిరసన అనుకునేవాణ్ణి చాలాకాలం.

రా: కులాలంగ తెంగుతూ! అకొస్తే యే మనేవాణ్ణో యిప్పుడెందుకూ? నేనెటువంటి పద్యం చెప్పలా?

భ: నీబుద్ధి పోనిచ్చావు కావు! దయ్యా! వాణ్ణంటించి దేవుడు తగ్గ శాస్తి చేసాడు నీకు!

రా: చల్లార్చుకోవయ్యా! కడుపుమంట చెల్లాగా! విధికథ జెప్పి ప్రాణం విసిగించవాడు. (అని ఉత్తరీయం పరుచుకు పడుకుంటాడు)

నే: చిత్తం (అని యేదో అడగబోతుంటే)

రా: (లేచి కూర్చుని) వరం బుచ్చుకున్న మూడోనాడు మధ్యాహ్నం సంధ్యావందనవేళ స్వామీ, యీ రోజిప్పటికి నలభై మూడు తెచ్చాలేసా. నలభై మూడోది తెమ్మ వ్రాస్తున్న గ్రంథానికి చేసానన్నాడు. చింపాడోయే మానని యేమిటదంటే నే నవతారికలో అప్పటికి చివర వ్రాసిన పద్యం తర్వాతి—

ఉ. లింగనిషిద్ధకల్యల చెలింగని మేచ ......
....
....
......రామలింగ కవి లింగనికీ ర్తిహసించు
దక్కులక్.

అని వ్రాశానని దాన్ని తీస్తే తిన్ను చంపుకున్నట్టని ఆ తప్పు క్షమించాలని కోరాడు. ఏం జెయ్యను—సరేన్నా. ఇప్పటికీ వుందా భ్రష్టకారి పద్యం నా గ్రంథంలో!


నే: నాంచి మేకంటివాడే దొరికాడు శిష్యుడుగా: తర్వాత, కవిత్వానికి స్త్రీలో...

రా: (అడ్డమొచ్చి) ఊ! అడగూ! కవిత్వానికీ స్త్రీలోలత్వానికీ సంబంధ ముందంటారే ఆ విషయంలో మీ సంగతేమి టని కాదూ నీ వడిగేది? సమాధాన మిది. నా మనస్సుకి ఆగో లేదు. ఇంతకూ మా ఘూర్జటిగా రేమైనా మిగల్చి స్తేగా యెవరి కైనా వుంచడానికి. మా విధవలేకపోను. ఉంటే వాణ్ణంటిస్తును నీ సందేహం తీర్చడానికి. (గభాల్న లేచి) మరిచి పోయినా మీ సంభావన్లో: నా దుడు మన తెనాలి గాడికో పిల్చాడట. వెళ్దాం రండి. నాయనా, వెళ్ళొస్తాం.

నే: ఒక్క మనవి: ఉపాసించి, ఉపాసించి శ్రమగా ఉంది. తమరు మాదయ్యగారి... (ఆపుకుని) చిత్తం కద్దుకొండి. నేనే ఆహ్వానించుకుంటా. దయుంచండి!

ముగ్గురు: మళ్ళీ రొప్పుడు పిలిస్తే వస్తూ డొస్తాం దానికేం నాయనా! నీమాత్రం మనస్సు విచ్చేవ్వరూ మాట్లాడరు.

[సమాప్తం]



సింహళ ప్రధాని సేనానాయకిగారికి మద్రాసు పౌరుల స్వాగతము.

మార్షల్ రాజకీయ వ్యూహము

(7 వ పేజీ తరువాయి)

నాయకత్వాన్ని అగ్నేయ ఆసియా పశ్చిమ భాగాన్ని సృడాలని తాను వాంఛిస్తున్నట్లు ఒక బ్రిటిష్ ఉద్యోగి దుమ్మెత్తి వాసి అన్నాడు. కానీ తన భావంతో ఏకీభవించేవారూ బహు కొద్ది మందే నని కూడా ఆయన నొట కలిపాడు. అయితే అమెరికన్ ముఖ్యోద్యోగులలో చాల మంది ఆయన భావాన్ని హర్షించ నున్నారని ఆయనకు నేను తెలిపాను.

ప్రపంచం, మాండలికసమాఖ్యలుగా కూడి రావలసిన సమయం వచ్చినట్లే కనబడుతూంది. తర్వాత కావలిస్తే ఈ మండలాల, అంతర్భంధన్యా బిగించుకోవచ్చును. ఈ పురోభివృద్ధికే తాను చేయూత నొసగ నున్నానని తన చేతల వల్ల మార్షల్ తెలుపుతున్నాడు.

1946 అక్టోబరులో, బెర్లిన్లో ఉన్న ఉన్నత అమెరికన్ అధికారులంతా జర్మనీ ఐక్యతను సాధించడంలో రష్యాతో పేలికగా ఒపందబడికను రాగల మనే గట్టిగా నమ్మారు. 1947 జనవరిలో, అమెరికన్ రాజ్యాంగ కార్యదర్శిగా అయినప్పుడు మార్షల్ కూడా సోవియట్ ప్రభుత్వంతో, తన ముందువారంతా సామరస్యం కుదుర్చుకో లేపోయినా తాను కుదుర్చుకోగల నని ఆశించాడు. జూన్లో హార్వర్డులో ఇచ్చిన మహోపన్యాసంలో రష్యా ప్రాచ్య యూరప్తో తదుపరి పాలు అందరితో కలసి, యూరప్ పునరుద్ధరణకు తా మెల్లా పూనుకోవాలనిదీ విశదీకరించాడు.

కాని పారిస్ సమావేశంలో, మాలటోవ్ ఎగురు తిరగడంతో, జెకోస్లోవేకియా పోలండుల, పారిస్ ఆర్థిక సమావేశంనుంచి విరమించుకోవలసింగని స్టాలిన్ హెచ్చరించటంతో, అంతకన్నా ముఖ్యంగా, మొన్నటి సమిష్టిరాజ్య సమితిలో, విషిన్స్కి చేసిన దీర్ఘ ప్రసంగాలతో — మార్షల్, (సంపూర్ణంగా రష్యావిషయంలో, హతాశుడు అయినా డనలేముగాని) అమెరికా, ఇంగ్లండు, ఫ్రాంసు, సమిష్టి రాజ్యాలలో, ఏకీభవించటానికి ఇష్టం ఉన్న దేశాలకే తన ప్రణాళిక వర్తింప జేయటానికి సంసిద్ధు డవుతున్నాడు.

ఫ్రాంసు, ఇటలీలలో. రాజకీయ సమస్యలు, (మాస్కోతో సామరస్యం కుదరటం కనుమాపు మేరలో లేదన్న) అమెరికన్ అధికారవర్గాల అభిప్రాయాన్ని బలపరిచాయి. రష్యాతో తక్షణ నాకీ విభేదం తప్పదన్న విషయం, విషాద భరితమైనా, నగ్నసత్యంగా తయారయింది.

అంటే. క్రెమ్లిన్తో అమెరికా ప్రభుత్వం సంప్రదింపులు, రాయబారాలు జరుపుతూ ఉండదని నా భావం కాదు. కాని, మార్షల్ ఇతర ప్రపంచ సమస్యలమీద, ముఖ్యంగా చైనామీద, తన దృష్టి కేంద్రీకరించవచ్చును.

అమెరికన్ రాజనీతికి యూరప్తోటే ఊపిరి సల్పటంలేదు. ఆసియా విషయం తలపోసేందుకు వ్యవధి కనబడటం లేదు. అమెరికన్ రాజ్యాంగవేత్తలలో, నానజాతిలోనే సమస్యలపై చిక్కు ఆసియాఖండంలోనే ఉందిదా అని చూడండి. "నిజమే! కాని మేము యూరప్ను రక్షించాలి" అంటారు. ఆసియా తనకు తనే ఏదో ఆరంభించాలని వాళ్ళ ఆశయము.

ఇల్లా ఆరంభింప గలిగేందుకు, చైనా కడకాలం నేడు. చైనా చాల ఘోరపరిస్థితిలో అంతర్విభాగాలతో, జీర్ణావస్థలో పడి ఉంది. సమిష్టి రాజ్య సమితి చైనా విషయంలో ఏం చెయ్యాల్నో తెలియటం లేదు. 1946 లో మార్షల్ చైనాలో ఉండి స్వయంగా పరిస్థితులు గమనించాడు. కమ్యూనిస్టులను అభ్యుదయ నిరోధకులను తోసేసి, సర్వపక్ష సమ్మేళన మొకటేర్పటమే ఇందుకు విధాన మని అనుకున్నాడు కాని ఆయన కోరినటువంటి కలిమిడి వరాలు చైనా రాజకీయరంగంలోనే లేకపోయాయి.

చైనా విషయంలో ఏదో చెయ్యవలసిందని రిపబ్లికన్ పక్షాలు మార్షల్ నెగదోస్తున్నాయి. అమెరికా గవర్నర్ డ్యూయీ (రిపబ్లికన్ నాయకుడు) కృషికి ప్రతిఫలంగా, చైనా విషయంలో 60 మిలియను డాలర్ల ఖర్చును కూడా,

అంబరాంబుజాలు

(11-వ పేజీ తరువాయి)

అత్యుత్కృష్టమైన నీతిని అవి ప్రబోధిస్తున్నాయి—ఏమో, కాలక్షేపానికి తప్ప పత్రికల్లో కథలంటే శ్రద్ధా, గౌరవమూ చూపే బుద్ధిమంతులు లేకకాని, బాగుపడాలంటే వాటిల్లో అంతటి గొప్ప నీతి, సందేశము గర్భితమై ఉన్నాయి.

వాటిలోని వివరాలు ఏమయితేనేమి, అతని ఆశలూ ఆశయాలూ అంబరాంబుజాలే నని. అతడు అతిదీనుడుగా, నికృష్టుడుగా, అందని పండ్లకు అఱ్ఱులు చాచి నిట్టూర్పున్నట్లుగా చిత్రించ బడ్డాడంటే చాలును.

ఈ రకపు రచనల నన్నిటినీ పూర్వపక్షం చేస్తూ రామనారాయణ తన అస్త్రాన్ని, కొంచెం ఆలస్యంగానయితేనేమి, ప్రయోగించక పోలేదు.

ఇది పదేళ్ళక్రిందటి మాట—

* * * *

నేటి తెలుగు రచయితల్లో రామనారాయణకు ఒకస్థానం లేకపోలేదు.

కాని ప్రపంచధోరణి మాత్రం కేవలం అతడు ఊహించిన రీతి మారినట్లు లేదు. మొదట్లో తన బంధువులూ, స్నేహితులూ తన ప్రత్యేకతనూ, గొప్పతనాన్నీ ఒప్పుకోనట్టే, పెడు తెలుగుదేశం అతివంకుచితంగా తనకు ప్రథమ తాంబూలాన్ని ఇవ్వడానికి ఎన్నో వంకలు చెప్తూ తన లుబ్ధత్వాన్ని ప్రదర్శిస్తున్నది. ఇదే మరో దేశం అయితే తానింతకంటె ఎన్నోరెట్లు గొప్పవాడయి ఉండునని అనుకోకుండా ఉండలేడు. అంతేకాదు; పై భాషలనుంచి, దేశాలనుంచి గాని తనకు కీర్తి వస్తే అప్పుడు ప్రపంచం అంటే తెలుగుదేశం తనకు బ్రహ్మరథం పట్టుతుందని అతని విశ్వాసము. మునుపూ ఇలాగే అనుకొనేవాడు తన బంధువుల గురించీ స్నేహితుల గురించీ—ఇప్పుడు తెలుగు వాళ్ళందరి గురించి ఊహిస్తున్నాడు. సంఖ్యలో విస్తృతిలో భేదముతప్ప ధోరణి ఎప్పటిదే.

అతనికి కావలసే వాళ్ళతో సావకాశం లేకపోలేదు. అతనికి పేరువచ్చినపాటి డబ్బు రాలేదు. ఆ పేరైనా అతని ఆశల, ఆశయాల మానంలో కొలిచినప్పుడు, ఏ కోశానా కాదు. అతని ఆశలు అంబరాంబుజాలే! ఏమీ లేకుండా కబుర్లు చెప్పగానే సరా!

... ...

కబుర్లు చెప్పకపోతే ఒకరోజు మేనా! రచయితలను కొందరొళ్ళను సైతం మహారచయితల గురించీ, మహాత్ముల గురించి హెచ్చుగానో తక్కువగానో కబుర్లు చెప్పటంలేదూ? అల్లాగే అతిడూను. మామూలు మనిషిగా కాక, ఎల్లప్పుడూ అతణ్ణి రచయిత అనే ఒక యంత్రంగా ఎందుకు చూడాలి, అయితే ప్రస్తావన అతనొక రచయిత ననే బుఖా కేసుకుని అదే తానన్నట్లుగ లోకంలో అతడు ప్రవర్తించటమే ఆ రకం చూపుకు కారణమయి ఉంటుంది.


అలా కాకుండా రామనారాయణ సామాన్య మానవుడుగా ప్రపంచంతో హృదయపూర్వకంగా కలిసి మెలిసి ఉన్నట్టయితే, అతని రచనలు ఇప్పటికంటె ఎన్నోరెట్లు సహజంగా, సజీవంగా, సునిశితంగా, సుందరంగా ఉండి ఉండునేమో!

తెలుగు సాహిత్యమనె బంగారానికి ఇంకొక వన్నె వచ్చియుండును!

ఎన్ని వచ్చినా, ఏమయినా అంబరాంబుజాలు అంబరాంబుజాలే! అవి మనం ఎంత ఎత్తుకు వెళ్ళినా ఊహాకునైతం అందీ అందనట్లుగానే ఉంటాయి.

అస్సిరిగా, ఫ్రాంసు, ఇటలీ ఋణాలతో పాటు కలపటం కన్నా ఎక్కువ జరిగిందేమీ లేదు.

సోవియట్ యూరప్లో కొంత ఆర్థిక స్థానం, రూపమాత్రంగానైనా చిక్కబట్టాలి చైనా ఆగవలసి వుంటుంది. ఇకనుంచీ అమెరికన్ ప్రభుత్వము, సంధి పత్రాలకూ, నామమాత్ర విదేశీ సంబంధ బాంధవ్యాలకూ విలువ ఎక్కువ ఇయ్యకుండా, మిత్రదేశాలలో ఆర్థిక రాజకీయ రంగాలలో, ప్రత్యక్షఫలితాలను తెప్పించేందుకే ఎక్కువ కృషి చేస్తుంది.



గ్రంథ పరిచయము

పిల్లలపండుగ

రచన: శ్రీ ఆకురాతి చలమయ్య, శాంతినిలయ గ్రంథమాల, కాకినాడ, వెల రూ 1-4-0

పిల్లలకోసం వ్రాసిన పదమూడు కథల పుస్తకం ఇది. నీతులు బోధించడం వీటి ముఖ్య ఉద్దేశము. ప్రతికథా పద్యంతో ప్రారంభమయి పద్యంతో ముగుస్తుంది. ఈ పద్యాలవల్ల ప్రయోజనమేమీ ఉన్నట్లు తోచదు. పిల్లలకు సారస్వతంలో అభిరుచి కలిగించేందుకు కథలవంటి సాధనం మరొకటి లేదు. అందువల్ల పిల్లల కథలలో నీతిబోధను ప్రత్యక్షంగా సూచించకుండా ఉంటే వారిలో పుస్తకాలు చదువవలెననే అభిలాష అధికమవుతుంది. కొంచెము పెద్దవాళ్లయిన పిల్లలకు ఉపయుక్తంగా ఉండే కథలు పంచతంత్రం మొదలైనవి తెలుగులో ఎన్నో ఉన్నవి. చిన్న పిల్లలకు అందుబాటులో ఉండేవి చాల స్వల్పం. ఈ పుస్తకంలోని కథలను చిన్న పిల్లలకు సులభంగా అర్థమయే శైలిలో వ్రాసిఉంటే ఎంతో ఉపయోగకారిగా ఉండేది. కథలలోని ఘట్టాలను వివరించే చిత్రాలను అక్కడక్కడ చేర్చియుంటే ఇంకా బాగుండేది. కథలుమాత్రం రసవంతంగానే ఉన్నవి.

'రవి'

* * *

ఆమనిపూలు

రచయిత: శ్రీ జంపాల వేంకట నృసింహం, దుగ్గిరాల, గుంటూరు జిల్లా. వెల. రూ. 1-0-0

ఇది ఒక చిన్న ఖండకావ్యం. గ్రంథకర్త ఇటీవలవరకూ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నప్పటికీ కావ్యరచనకుగూడ అవకాశము ఇవ్వగలిగాడు. దీనిలోని ఘట్టాలు ఒక శీర్షిక క్రిందికి రావు. కృష్ణా, గుంటూరు జిల్లాలలోని ఒక వర్ణానికి చెందిన ప్రముఖులనుగురించి చెప్పిన పద్యాలు అధికంగా ఉన్నవి. ఇలాంటి ఆశీస్సులు, స్వాగత గీతాలు, అభినందనాలు మొదలైనవి గ్రంథకర్తలో నిస్సంశయంగా ఉన్న ప్రతిభను చక్కగా వ్యక్తపరచక పోవడమే గాక ఆయా ప్రముఖులను ఎరుగని పాఠకులకు రంజకంగా ఉండవు. మేలుకొలుపు, ప్రబోధము, దాస్యము, కర్తవ్యము అను శీర్షికలు ఎంతో రసవంతంగాను, ప్రబోధకంగాను ఉన్నవి. వీటిని అభ్యుదయ రచనలని చెప్పవచ్చును. స్తుతిపద్యాల ప్రమేయం వదలి ఇలాంటి ఓకాసప్రూరిత మైన రచనలకు గ్రంథకర్త పూనుకుంటాడని మానమ్మిక.

'రవి'

* * *

సుగుణమణి

రచయిత: శ్రీ ఆకురాతి చలమయ్య శాంతినిలయ గ్రంథమాల; కాకినాడ. వెల రూ. 1-4-0

తెలుగులో వచ్చిన నవలలలో చాలవరకు అనుకరణాలుగానో, లేక అనువాదాలుగానో ఉంటున్నవి. ఈ విషయంలో సిద్ధహస్తులు బంగాలీవారు. పాశ్చాత్య రచనలను జీర్ణించుకొని దేశకాలపాత్రాలకు ఉచితంగా అనేక నవలలు వ్రాశారు. ఈ రచనలను చూసే మురిసిపడి ఆనేకులు ఆంధ్రంలోకి అనువదిస్తున్నారు. వీటిలో ఒకటి ఈ సుగుణమణి.

కథానాయకుడు ఒక పెద్ద న్యాయవాది. అప్పుడే జబ్బుచేసి నయమవుతుంది. త్వరగా బలం పట్టేందుకు కొద్దిగా బ్రాందీ తీసుకోమని బుద్ధిమంతుడైన డాక్టరొకడు సలహా ఇస్తాడు. నెమ్మిచాలతో ఆరంభమై బుడ్డిలోకి క్రమంగా దిగుతుంది. దీనితోపాటు తక్కిన వ్యసనాలు కూడ అలవడినాయి. కథలలో ఈ లాంటి నాయకుడికి భార్య గుణవంతురాలుగా ఉండాలనే సిద్ధాంతాన్ని అనుసరించి సుగుణమణి పాత్రను సృష్టికరించడ మయింది. ఇటువంటి పరిస్థితులలో ఆ సంసారం పడే ఇక్కట్లు ఈ నవలలోని కథావస్తువు. ఉన్నంతలో రచన బాగానే నడిచింది.

'రవి'

* * *

గీతాప్రతిభ

రచన: శ్రీ బులుసు సూర్యప్రకాశ శాస్త్రి, సాధన గ్రంథమండలి, తెనాలి. వెల రూ. 0-12-0

మన దేశపు మతసంప్రదాయంలో భగవద్గీతకు ప్రధాన స్థానం ఇచ్చారు. ఆ గ్రంథంలోని ఉపదేశాలు ఉపనిషత్తుల సారాన్ని సూచించడమేగాక ఐహికజీవితానికి మార్గదర్శిగా ఆమోదించబడుతున్నవి. భగవద్గీతకు సంబంధించిన పద్మపురాణంలోని అష్టాదశ అధ్యాయాలను పదునెనిమిది కథలుగ ఈ పుస్తకంలో వర్ణించారు. వీటిని పార్వతికి పరమేశ్వరుడు చెప్పినట్లున్నూ, వీటిని విన్నవారికి చదివినవారికి మోక్షప్రాప్తి తప్పదనిన్నీ కొందరి నమ్మకం. శ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారు ఈ పుస్తకంలోని భాషను కేవలం వ్యావహారికమూగాక, గ్రాంథికమూగాక శిష్ట మహాజనుల భాష అని తెల్పినారు. మొత్తము మీద ఒకవిధమైన పురాణ ధోరణిలో కథారచన జరిగింది. ఆధ్యాత్మికచింతవంలో ఆసక్తి ఉన్నవారికి ఈ పుస్తకం నచ్చగలదని చెప్పవచ్చును.

'రవి'

గ్రంథస్వీకారము

శ్రీ వెంకటేశ్వర స్తుతి

తిరుపతి వేంకటేశ్వరునిపైని శార్దూలమాలికా శతకము. రచయిత: జకుంశి వ్యాస చంద్రమౌళి. పబ్లిషర్స్: వెంకటేశ్వర అండ్ కో., గుంటూరు. వెల 0-6-0.

శ్రీ స్వాతంత్ర్యం

రచయిత: శ్రీ తుమ్మల గోపాలకృష్ణయ్య, దేశకవితామండలి, గవర్నరుపేట, బెజవాడ. వెల 0-6-0.

దేవాలయములు: మాహాత్మ్యములు

రచయితలు: దేవిరంగనాథ. కృష్ణభట్టాచార్యులుగారలు, శ్రీ విఖనస గ్రంథమాల, ఎడ్లపల్లి పోస్టు, తెనాలి.

"బ్రాహ్మణసభ" పర్వము

ద్వితీయాశ్వము. సంపాదకుడు: శ్రీ అగ్గిరాల రాఘవచంద్రయ్య, బెజవాడ. వెల 0-10-0.

హిందీ భాషాబోధిని

రచయిత: విద్వాన్ ఎం. విశ్వనాథం, బాల సరస్వతీ బుక్ డిపో, కర్నూలు. వెల 0-8-0.

రాష్ట్రగీతం

శ్రీ ఏడిద కామేశ్వరరావు రచించినది. దుర్గా మోడరన్ బుక్ డిపో, బెజవాడ. వెల 0-3-0

నైజాం దురంతాలు

రచయితలు: నగపాటి విశ్వనాథశాస్త్రి, పండిత నీలకూరి శ్రీరాములుగారలు ఆంధ్ర పబ్లిషింగ్ హౌస్, తెనాలి. వెల 0-6-0.

మార్క్సిజం-రాడికలిజం

రచయిత: రాధాకృష్ణమూర్తి, ప్రజాసాహిత్య పరిషత్తు, తెనాలి. వెల రూపాయి.

సుభాస్‌చంద్రబోసు

రచన: సూర్యం, స్వతంత్రభారత్ పబ్లికేషన్స్, రాజమండ్రి. వెల 0-12-0.

దంపుడు బియ్యము

రచన—శ్రీ కంచాళ సూర్యనారాయణ, ప్రకృతి చికిత్సాసదనము 31, సాగుల్లావీథి, త్యాగరాయనగర్, మద్రాస్. వెల 0-3-0.

ప్రజాశక్తి ప్రచురణలు: బెజవాడ

మావో. త్సేటుంగ్ ఉపదేశాలు

రచన అనా లూయీ స్ట్రాంగ్. అనువాదం: టి. కె. రామస్వామి. వెల 8 అణాలు.

విదేశమంత్రుల సమావేశ వైఫల్యం విషమ ఫలితాలు

(5 వ పేజీ తరువాయి)

వాదులు దూరప్రాచ్యంలోని శమ వలస దేశాలగు ఇండొనేషియా, ఇండొచైనాల పట్ల అనుసరిస్తున్న వైఖరి పెడదారిని బట్టుతున్నది. తమ వైఖరి ఎట్లున్నను అమెరికా, బ్రిటన్‌లు తమను సమర్థించుతారని వారి ఆశ. ఇండొనేషియాలో ఇదివరకున్నండి ఐక్యరాజ్య సమితి సంఘ అధ్యక్ష్యమున జరుగుచున్న శాంతి సంప్రదింపులు విఫలమై పోయినవి. సంప్రదింపులు జరుగుతున్న ఇండొనేషియన్ ప్రధాని డా. షరీఫుద్దీన్ డచ్ వైఖరిని విమర్శిస్తూ, డచ్ విధానము మారునంతవరకు తాము సంప్రదింపులు జరప నిష్ప్రయోజనమని స్పష్ట పరచినాడు. రిపబ్లిక్ ప్రభుత్వమును దుర్బలమొనర్చుటకు డచ్ సామ్రాజ్య వాదులు తామాక్రమించిన పశ్చిమజావాలో ఒక 'కీలుబొమ్మ' ప్రభుత్వమును ఏర్పాటుచేశారు. ఇది ఇట్లుండగా ఇండొనీషియా పరిశ్రమలను అమ్ముటకు డచ్‌వారు అమెరికన్లతో ఒడంబడిక చేసుకున్నారు. ఇండొనీషియా స్వాతంత్ర్యము పట్ల డచ్ వైఖరి పెడసరముగా నన్నదనుటకు ఇంతకన్న వేరు నిదర్శనము అక్కరలేదు.

ఇండొచైనాలో ఫ్రెంచి సామ్రాజ్య వాదులు క్రొత్త ఎత్తులు వేస్తున్నారు. వియట్నాం రాజ్యమును త్యజించి హాంకాంగ్‌లో తలదాచుకొనుచుండిన మాజీ చక్రవర్తి బావ్‌దయిని తిరిగి రంగములోనికి తెచ్చి, అద్వారా డా. హోచ్‌మిన్ ఆధ్వర్యమున నడచుచున్న జాతీయ ప్రభుత్వమును నాశనము చేయవలెనని తీరు పన్నాగం పన్నారు. బావ్‌దయ్ ఇప్పుడు యూరప్ వెడుతున్నాడు. ఫ్రెంచి అధికారులతో ఈయన సమాలోచనలు జరపవచ్చును. కాని స్థానికముగా శాంతిని ఏర్పరచుటకు ఫ్రెంచివారు డా. హోచ్‌మిన్‌తోనే సంప్రదింపులు జరపవలెనని తటస్థపరిశీలకు లందరు భావిస్తున్నారు. ప్రజాస్వాతంత్ర్యసూత్రమునకొరకు పాటుపడెదమని చెప్పెడు అమెరికా, బ్రిటన్‌లు ఆసియా ఖండములోకూడా ప్రజాస్వామ్య సిద్ధాంత వ్యాప్తికి తోడ్పడినగాని ప్రపంచమందంతట ప్రజాస్వామ్యవిధానము వర్థిల్ల జాలదు. ప్రపంచములో ఏ ఒక్కచోట సామ్రాజ్యతత్వము, నిరంకుశత్వము ప్రబలియున్నను, ఇతర ప్రాంతములోని ప్రజాస్వామ్యమునకది ప్రమాదహేతువే నని గుర్తింపవలెను.

గ్రీస్‌లో కమ్యూనిస్టు ప్రేరిత ప్రతి సర్కారు......

అగ్రరాజ్య విభేదాలవలన ఎక్కువగా నష్టపడుచున్నది గ్రీస్. ద్వితీయ సంగ్రామము అంతమై రెండేండ్లుదాటినను గ్రీస్‌లో ఇంతవరకు శాంతి ఏర్పడనేలేదు. జెకోస్లొవేకియా, బల్గేరియా, యుగోస్లేవియా, అల్బేనియా మొదలగు తూర్పు యూరప్ రాజ్యములలో వలె గ్రీస్‌లో కూడ కమ్యూనిస్టుల ప్రాబల్యము విస్తరింపజేసి, తన ఆధ్వర్యమునకు తెచ్చుకొనవలెనని రష్యా ఆదినుండి ఆకాంక్షిస్తూనే వున్నది. గ్రీసులో కమ్యూనిస్టు ప్రభుత్వము ఏర్పడినచో మెడిటరేనియన్ సముద్ర ప్రాంతములో రష్యా ఆటలు సాగవు. ఒక్క గ్రీస్ అయినను రష్యా ఆధ్వర్యమున నున్న టర్కీ, ఇటలీ, ఈజిప్టుల పైనను, బ్రిటిషు సామ్రాజ్యము పైనను రష్యా తన ప్రభావము చూపగలదు. అందువలననే గ్రీస్ పట్ల రష్యా చాల శ్రద్ధ వహిస్తున్నది.

గ్రీస్‌ను నాజీల బారినుండి బ్రిటిష్ సేనలు విముక్తించి ఆక్రమించుకొని వుండి. బ్రిటన్ ఆధ్వర్యమున ఎన్నికలు జరుపబడినవి. ఈ ఎన్నికలలో కమ్యూనిస్టు వ్యతిరేకులే విజయము గాంచిరి. కాని, కమ్యూనిస్టులు ఇ. ఎ. ఎమ్. అను ఒక ప్రతికూలపక్షమును స్థాపించి గ్రీస్ ప్రభుత్వమును పడద్రోయుటకు విద్రోహకచర్యలు ప్రారంభించిరి. చివరకు ఈ చర్యలు గొరిల్లా యుద్ధముగా పరిణమించినవి. గ్రీస్ రాజును తిరిగి సింహాసనము వప్పచెప్పు విషయమై రిఫరెండం జరిగినప్పటినుండి ఈ గొరిల్లాల దాడుల ఉధృతం చాల హెచ్చినది. గ్రీస్ గొరిల్లాలకు ఉత్తర సరిహద్దు రాజ్యములగు అల్బేనియా, యుగోస్లేవియా, బల్గేరియాలనుండి బాగా సహాయము లభిస్తున్నది. ఇట్టి సహాయము జరుగకుండ అరికట్టవలెనని ఐక్యరాజ్యసమితి భద్రతాసంఘముద్వారా అమెరికా జరిపిన ప్రయత్నములు సోవియట్ 'వీటో' వలన విఫలమై పోయినవి. గ్రీస్‌లో కమ్యూనిస్టుల ప్రాబల్యం హెచ్చినచో, గ్రీస్ రష్యాకు అనుబంధరాజ్యమగుట అమెరికాకు యిష్టములేకపోవుట సహజమే. గ్రీస్ ప్రభుత్వము గొరిల్లాలను కమ్యూనిస్టులను నాశనముచేయుటకు తోడ్పడుటకు అమెరికా సంపూర్ణసహాయ మొనర్చుచున్నది. ఈ సహాయము 'ట్రూమన్ సిద్ధాంతము' ననుసరించి జరుగుచున్నది. ఈ మధ్య యుగోస్లేవియా-బల్గేరియాలు చేసుకున్న ఒడంబడికలో, గ్రీస్ ప్రభుత్వమును గుర్తించకూడదని ఒక షరతు పెట్టుకొనబడినది. ఈ విధముగా అగ్రరాజ్యముల విభేదాల మధ్య నలిగిపోతున్న గ్రీస్, విదేశమంత్రుల సమావేశం విఫలమై పోవడంవలన మరింత నష్టపడిపోయినది. గ్రీస్ గొరిల్లాలు ప్రతి సర్కారును స్థాపించారు. గొరిల్లానాయకుడగు జనరల్ మార్కోస్ ఈ ప్రభుత్వమునకు నాయకుడు. ఈ ప్రభుత్వము కమ్యూనిస్టు రాజ్యములగు రష్యా తదితర తూర్పు యూరప్ రాజ్యములచే త్వరలోనే గుర్తింపబడవచ్చును. అందువలన అంతర్జాతీయ రాజకీయములలో ఐక్యరాజ్యసమితికి అతీతమైన ఒక సమస్య ఉద్భవించును. అగ్రరాజ్యాల విభేదాలవలన గ్రీస్ సమస్య విషమిస్తున్నదో, లేక గ్రీస్ పరిస్థితివలన అగ్రరాజ్య విభేదాలు వృద్ధి అవుతున్నవో చెప్పటం చాల కష్టం.

రు. 100. బహుమానము

అద్భుతమైన, శక్తిగల సిద్ధకవచము

చాలా అద్భుత శక్తిగలది. ఎటువంటి అసాధ్యమైనను ఈ కవచముతో జయించవచ్చు. ఈ కవచమును సులభసాధారణముగ ధరించి సుఖము పొందవచ్చును. ఇలాంటి నిర్బంధము లులేవు. దీనిని ధరించుటవల్ల, చెడ్డ నక్షత్రములు, శత్రువులను జయము పొందుటయేగాక అధిక అదృష్టవంతులుగ జేయును. ఎవరైనను ఈ కవచమును మోసమని రూపించువారలకు రూపాయలు 100 బహుమానమియ్యబడును. ధర రాగితో 2/- వెండి 8/- అసలు బంగారము రు. 16/- ఇంగ్లీషులో యీ తరములు వ్రాయుడు.

Mahatma Ashram,
5 C Muktaram Babu St., Calcutta.

నారాయణభట్టు

(౬-వ పేజీ తరువాయి)

అది విని రాయబారములు జరుపువారు అథర్వణుని మాటలే న్యాయ సమ్మతముగా నున్న వని యొత్తిచెప్పిరి. అందుపై చీనాపండితు డంగీకరింపక తప్పినదికాదు.

అంతట మధ్యస్థనిర్ణయములో చిక్కు కలిగెను. పవిత్రులగు బౌద్ధశ్రమణులకు తప్ప ధర్మనిర్ణయముచేయుట కితరుల కధికారము లే దని చీనా పండితుడు వాదించెను. అందుకు అథర్వణుడు బౌద్ధశ్రమణుల ముఖము చూచినచే తమ శాస్త్రప్రకారము దోషము కలుగును గనుక సచేలస్నానము చేయవలె ననియు, అట్టివారు సభామాధ్యస్థ్యమునకు ఎంతమాత్రము ననర్హు లనియు, విజయవాడనుండి గాని, ఉండవల్లినుండి గాని, అవసరమైనచో శ్రవణ బెలుగోలానుండి గాని దిగంబర శ్రావకులగాని, శ్వేతాంబర శ్రావకులగాని పిలిపింపవలె ననియు వారు తప్ప మరి యెవరును మధ్యస్థులుగానుండ వీలులే దనియు నిర్ధారణగా చెప్పెను.

ఇది తేలుటకు బహుప్రయాస కలిగెను. ఉభయుల పట్టుదలలును జూచి ఉభయులు వాదము చేయక తప్పించుకొనుటకు యత్నించుచున్నా రని రాయబారము జరుపువారికి సందేహము కలిగి వారి కది చెప్పివేసిరి. అందుపై వా రుభయులు గట్టిగా నది కానేకా దనియు వాదమునకు సిద్ధ మనియు వారికి తోచినవారిని మధ్యస్థులనుగా పెట్టవచ్చు ననియు చెప్పిరి.

ఆ రాయబారములు జరుపువారు ఆలోచించి రాజాస్థానమునందలి ప్రసిద్ధ మీమాంసకులను మాధ్యస్థ్యము నెరప వేడిరి. చీదమార్యుడు, పంపన భట్టోపాధ్యాయులు ఇత్యాది మహా పండితులందరు నట్టిపని చేయుట కంగీకరించలేదు. వారు బౌద్ధ జైన పండితులిద్దరినుగూర్చి పలికిన పలుకులు రాయబారులకు కర్ణకఠోరముగా నుండుటచే ఆ ప్రయత్నమునుండి విరమించి సభాస్థానములోకూడిన యశేషజనమే మధ్యవర్తిగా నుండవలె నని నిర్ధారణ చేసిరి. దానికి పండితు లిద్దరు నెన్నియో చిక్కులుపెట్టి తుదకు పురమున తమతము బలములుచూచుకొని యంగీకరించిరి.

ఆపైని ప్రమాణనిర్ణయములో వివాద మేర్పడెను. బౌద్ధగ్రంథములే ప్రమాణము లని చీనా వాడుపట్టుపట్టెను. జైనగ్రంథములు తప్ప యితర గ్రంథములు చూడనుగూడ చూడరా దనియు నట్టివి ప్రమాణము లెట్లగుననియు అథర్వణుడు నిష్కర్షగా చెప్పివేసెను. "జైనులు 'నిర్గ్రంథులు'మని తామే చెప్పుకొందురుగదా! వారికి గ్రంథప్రామాణ్య మేమి?" యని చీనాపండితుడు ప్రతిప్రశ్న పంపెను. ఇట్లు ఉత్తరప్రత్యుత్తరములతో ఈవిషయము తెగలేదు.

రాయబారములు జరుపువారు ఎంత ప్రయత్నము చేసినను ఈ విషయములో నెవరును పట్టుదల వదలలేదు. జైనుల గ్రంథముల పేరెత్తినచో చీనాపండితుడు చెవులు మూసికొని జైనులను వారి గ్రంథములను పడదిట్టును. బౌద్ధ గ్రంథముల పేరెత్తినచో నథర్వణుడు వానిని నీచమైన యసహ్యవస్తువులతో నుపమించి యవి చోరులకు ద్రోహులకే సరిపోవు నని దూషించును. ఈ సందర్భమున నుభయులును తిట్లనిఘంటుసర్వస్వమునందును పాండిత్యమును పాటవమును ప్రదర్శించిరి.

అట్టిచో జైన బౌద్ధ మతములకు వాద మెట్లు పొసగును? అథర్వణుడు చెప్పినట్లు తన వాదమునకు జైన గ్రంథములే ప్రమాణము లగుచో బౌద్ధమతముతో వాద మేమిటి? చీనాపండితుడు చెప్పినట్లు బౌద్ధగ్రంథములే ప్రమాణము లగుచో జైనముతోగాని యితరమతములతోగాని వాదావ్వన మేమిటి? సమస్తజనులకును సామాన్యమగు నొక ప్రమాణముతో వా రుభయులు వాదించుట న్యాయము! కాని యందు కుభయులు నొప్పుకొనరు.

ఆ అథర్వణుడొకనాడు అనుష్ఠానదీక్షలో నుండి బయటికి రాలేదు. ఆ యవకాశము తీసికొని చీనాపండితపక్షపాతులు అథర్వణుడు వాదము చేయలేక భయపడి పారిపోయెనని పురమంతట కరపత్రికలు పంచిపెట్టి యట్టి చిత్రములుకూడ చిత్రించి వీథులలో ప్రదర్శించిరి.

ఆ మరునాడే అథర్వణుడు పురమున బహిరంగసభలుచేసి తాను నిర్భయముగా రాజవీథులలో నందరియెదుట సింహగర్జనము చేయుచు తిరుగుచుండగా చీనా పండితుడే దొంగవలె సంఘారామము గోడలమధ్య దాగి యున్నా డనియు, దివాంధమువలె వెలుగు చూచుటకే వెరచుచున్నా డనియు నుపన్యాసములు సాగించెను.

బౌద్ధులును, జైనులును తమతమ మతసిద్ధాంతములు వీథివీథులను, వాడవాడలను, సంతలను, ఉత్సవములను, పగలనక రాత్రియనక యెప్పుడు నెల్లెడల సమస్తజనము తెలిసికొనగల తేటతెలుగున బోధించుచు తమతమ పురాణపురుషుల చరిత్రలు కీర్తించుచు జనసామాన్యములో బహుళ ప్రచారము చేయుచుండిరి. ఈ ప్రచారముతో పాటు వారు కొన్ని మంత్రసాధనలుచేసి అమానుషశక్తులు ప్రదర్శించి ప్రజల నాకర్షించువారు. తేలు, పాము, కుక్క ఇత్యాది విషజంతువుల కాటుకు వారు మంత్రశక్తిచే విషచికిత్సలు చేయుచుండిరి. మరియు బేణుకు, జడుపు, చెలిది, సర్పి, దృష్టి, బాలచేష్టలు ఇత్యాదులకు గూడ మంత్రప్రయోగములచే నుపశాంతి కలిగించువారు. ఆ మంత్రములుగూడ, తెలుగు మాటలు, గురువుల పేర్లతో నుండును. మనుష్యులకే కాక గోవులకు, మహిషములకు, మేకలకు, గొఱ్ఱెలకు, ఉంగిడి పెద్దగుండము ఇత్యాది జాడ్యములకుగూడ మంత్రప్రయోగము చేయువారు. కొంచెము సూక్ష్మబుద్ధిగలవారికి జైనులలో దిగంబరభిక్షువులు 'బట్టబయలు మంత్రము' అను తెలుగుమంత్ర ముపదేశించుచు దానిని మహావాక్యములతోను ఉపనిషత్సూక్తులతోడను సమన్వయించుచుండిరి.

ఇట్టి బోధలు ఉపదేశములు శక్తిప్రదర్శనములవలన జనులు యథాధికారముగా కొందరు జైనులయందును కొందరు బౌద్ధులయందును అభిమానము కలవారగుచుండిరి. కాని వారిలో బుద్ధిసూక్ష్మత కలవారికి ఈ ఉభయమతములలోనను తప్పక సత్యము సత్త్వము నుండుననియు తత్తన్మతానుయాయులు స్వాభిమానమువలన తాము పట్టిన కుందేటి! మూడే కాళ్ళని మొండివాదము చేయుదురు గాని, యుభయుల నేకదేశమున గూర్చినచో నుభయ మతములలోని సారమును నిగ్గును తాము గ్రహింపగలుగుదు మనియు అందువలన లోకోద్ధరణ మగు ననియు విశ్వాసము కలదు. అందుచే నట్టి యవకాశము కలిగినప్పుడెల్ల యత్నములు చేయుచుండిరి. అట్టి బుద్ధిశాలురే ఈ చీనా పండితునికి అథర్వణునకును రాయబారములు నడుపుచుండిరి.

ఈ రాయబారములు జరుపువారిలో ముఖ్యముగా ఉన్నత రాజోద్యోగములు చేసి వృద్ధులై విరమించి ఉపకారభృతు లందువారును, విశేష ధన మార్జించి మరి యార్జింప నోపికలేక పోవుటచే తృష్ణ విరమించిన వర్తకులును కలరు. వారందరు బుద్ధిసూక్ష్మత కలవారు. బహుగ్రంథ ద్రష్టలు. దేశాటనము చేసి విశేషలోకానుభవము సంపాదించినవారు. అట్టివారు తరుణప్రాయమునుండియు లోకచింతామగ్నులై యాత్మచింత వదలియుండిరి. వారికి నిత్యనైమిత్తిక కర్మలు చేయుటకు శ్రద్ధ గాని తీరికగాని లేదు. నిరంతరము పనిచేసిన బుద్ధులు కలవారు. వార్ధక్యముచే నొక్కసారిగా హృదయములో నశాంతి ప్రవేశించును. ఈ లోకయాత్ర చాలించవలసిన సమయము చేరువగుచున్నది. మరియొక లోకములో సౌఖ్యము కలుగు నుపాయ మన్వేషింపనిచో నెట్లు? వారిలో పునర్జన్మ మందుగాని, మరొక లోకమందుగాని విశ్వాసము లేనివారుకూడ, "ఇంతమంది చెప్పునట్లు అవియు నున్నవేమో! ఉన్నచో లాభించు ప్రయత్నములు చేయుట మంచిదికదా!" అని యోచించుచుండిరి.

అట్టివారికి కష్టసాధ్యమగు నాత్మసాధన చేయ నోపికలేదు. అందుచే ఒక్కదర్శనముచే ముక్తి నీయగల మహర్షికై వెదకి పదిమంది మ్రొక్కు మహర్షికి మ్రొక్కుమ్రొక్కి వత్తురు. లేనిచో 'ఆ కాసమాట' యొక్కటియు నుపదేశింపు మని యొకానొక మహానుభావు వర్ణింతురు. మరియొక మహాత్ముని పాదుకలు సంపాదించి గృహమున పెట్టుకొని పూజచేసి వండిన పదార్థము లన్నియు వానికి నివేదనచేసి తామును దారపుత్రాదులును ఆ ప్రసాదము శ్రద్ధగా స్వీకరింతురు. లేక, ఒక గుడికో గోపురమునకో సంఘారామమునకో వసతికో తా మార్జించిన ధనములో లక్షాంశమును—ఎన్నిగా లెక్కలు కట్టి—దానము చేయుదురు వా రందరు నిశిత బుద్ధులు కల వారు. వారికి సూక్ష్మములో మోక్షము కావలెను. మందబుద్ధులు నిత్యనైమిత్తికకర్మలు యజ్ఞయాగాదిక్రతువులు దీర్ఘకాలము బహుప్రయాసపడి, చేయుదురు! ఎంత శ్రమపడి చేసినను వారు పొందగల దనునది స్వర్గాది లోకములలోని తుచ్ఛసౌఖ్యమే! ఈ బుద్ధిమంతులకు మధ్య నంతరువు లనవసరము, కేవలము మోక్షమే దిగి రావలెను. ఈ లోకములో వారు తమ బుద్ధి కుశలతచే ఎన్ని కల్లోలము లణచినారు! ఎంత ధన మార్జించినారు!—అట్టి వారికి మోక్షమొక లెక్కయా!

అట్టి బుద్ధిమంతులే యీ రాయబారములు జరుపుచుండిరి. వారికి రాజమహేంద్రపురిలో ఎక్కువ పలుకుబడి గలదు. ఇట్టి వాదసభలు బహిరంగముగా జరిగినచో కొట్లాటలకు కారణమగునని వానిని రాజపురుషులు నిషేధించుచుండిరి. ఈసభకు గూడ నట్లే నిషేధము వచ్చెను. అంతట ఈ రాయబారు లందరు వజ్జియ ప్రెగ్గడలను దర్శించిరి. వా రెంతయు జంకుచు నీవిషయము ప్రస్తావించిరి. తమ యుద్దేశమును విస్తరించి సర్వ విధముల నిది తమ యాధ్వర్యమున జరుగుచున్నందున నల్లరులు లేకుండ నన్నివిధముల కట్టుబాట్లు చేసెదమని బాస యిచ్చిరి. వజ్జియ శాంతముగా వినెను. ఒక్క ప్రశ్నయు మధ్య వేయలేదు. అంతయు విని భారమంతయు నా రాయబారులపైనుంచి వాదసభకు అనుజ్ఞ యిచ్చి అనుమతిపత్రము వెంటనే కరణముచే వ్రాయించి ముద్రవేసి వారి కొసంగెను. వారందరు ధన్యుల మైతి మని యది యందుకొని తమ తమ మాటలకు తామే గర్వించుచు నీవలకు వచ్చిరి. వజ్జియ యనుమతి పొందుట మోక్షముకంటెను కష్టసాధ్య మని వారి భయము. అట్టిది వారు తమ పలుకుబడిచే సంపాదించిరి!

ఇంత కష్టముమీద వారు అనుమతి సంపాదించిరి. కాని చీనాపండితునియు అథర్వణునియు ప్రమాణనిర్ణయవిషయిక మగు వివాదము చూడగా నుభయులను ఒకరి నొకరు సభాముఖమున నెదుర్కొనకుండగనే అవతలివానిమీద నెపము పెట్టి ఎవరికివారు జయించితి మని ప్రకటించుకొన ప్రయత్నించుచున్నా రనికూడ వారు గ్రహించుకొనిరి.

ఈ పెద్దలే ఒక సందర్భములో నొక యర్థములో నన్నమాటలకు వేర్వేరుగా అర్థముల్ కల్పించి ఇటు చీనాపండితుడును అటు అథర్వణుడును తమ కనుకూలముగా ప్రచారము చేసికొనుచుండిరి. అందుచే తమమాటలు తామే యీ పెద్దలు సమర్థించుకొనవలసివచ్చుచుండెను. ఈ విధముగా బౌద్ధులు జైనులు వారికి రాయబారములు జరుపు పెద్దలు ప్రచురించు పత్రికలతో రాజమహేంద్రవర వీథులు నిండిపోవుచుండెను.

బౌద్ధులలో చిత్రకారు లెక్కువ; కనుక అథర్వణాచార్యులను అపహసించుచు చిత్రచిత్రములుగా దినమున కొక తీరున రంగు రంగుల పటములు చిత్రించి వీథులలో ప్రదర్శించుచుండిరి. జైనులలో శిల్పు లెక్కువ; కనుక వారు రాత్రుల మేల్కొని వికృతాకారములుగలగండారపు బొమ్మలు చీనాపండితు ననుకరించునట్లు చెక్కి వీథులవెంట నూరేగించుచుండిరి. ఒకరికంటె నొకరు అనుదినము ఉపజ్ఞ ప్రదర్శించుకొనుచుండిరి. స్వేచ్ఛగా నుభయపక్షములవారును తిట్టుకొనసాగిరి. అందుకు ఉన్నభాష చాలక క్రొత్తభాషకూడ పుట్టుచుండెను. ఉభయపక్షములను అహింసాధర్మ మాచరణలో కనపడలేదు. మధ్యమధ్య వీథులలో కొట్లాటలుసాగుచుండెను.

ఏమి జరుగుచున్నను రాయబారములు జరుపువారు సమర్థులు; పట్టుదలగలవారు. వారికెట్లైనను ఉభయులను సభాముఖమున సమావేశపరుపవలె నని దీక్ష కలిగినది.

"మేము నిర్ణయించినచోట, కూడిన యశేష సభాజనమే మధ్యవర్తులుగా, కేవలము సర్వసామాన్యమగు హేతువాదమే ప్రమాణముగా మీ మీ మతధర్మము ఉత్తమమైన దని సిద్ధాంతము చేయుట కంగీకరింపుడు. అట్లు కానినాడు మే మందర మేకగ్రీవముగా మీ రిద్దరు కువాదములు చేయుచున్నా రని ప్రకటన చేయుదుము. అంతియకాక పండితులమని లోకమును భ్రమింపజేసి ధనసంపాదన చేయుచున్న మోసగాండ్రని మిమ్ము రాజపురుషుల కప్పగింపవలసికూడ వచ్చును."

ఇట్లా రాయబారు లుభయులకు నిష్కర్షగా చెప్పిరి. అందుపై వా రిద్దరికి నొప్పుకొనక తప్పినదికాదు.

వైశాఖశుద్ధవిదియ శుక్రవారమునాడు మధ్యాహ్నము సరిగా పండ్రెండు గంటలకు గోదావరీతీరమున వెనుక సంత జరిగిన ప్రదేశములో మహాసభ జరుగు నని నిశ్చయించిరి. ఆ విధముగా ప్రకటనలు చేసిరి.


సభాకాలమున కుభయపక్షములవారును అధిక సంఖ్యాకులను ప్రోవుచేసికొనుటకు ప్రయత్నములు సాగించుచుండిరి. వలసకు చేరుచున్న బౌద్ధజనములు నానాటికి పెరిగిపోవుచుండిరి. జైనులు చుట్టుప్రక్కల గ్రామములకును, పట్టణములకును శీఘ్రవార్తాహరులను పంపి జనసమూహములను కూర్చుచుండిరి. గోదావరిపాయలన్నిటిమీదనుగల నావలలో నశేషజనము రాజమహేంద్రవరము చేరుచుండిరి. రాజమార్గములలో సందు దొరకుట లేదు.




అరుణ స్త్రీలకు వరప్రసాదం వంటిది. ఇది స్త్రీలకు కలిగే ఋతుసంబంధ వ్యాధులన్నిటిని పారద్రోలి జీవనమునకు ఆనందమును, మాధుర్యమును, సౌరభమును చేకూర్చును.

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్, మదరాసు 17.

బాంబేలో మౌంటుబాటన్ దంపతులకు స్వాగతం




గ్రేటర్ బాంబే, హోంగార్డ్సు, మౌంటుబాటన్‌కు సైనికస్వాగత మొసగుతూన్న దృశ్యం



హోంగార్డ్సును గవర్నరుజనరల్ పరిశీలిస్తున్న దృశ్యం



రాబర్టు మోనేస్కూల్‌లో, టెక్నికల్ శాఖా భవనానికి శంఖుస్థాపన మొనరిస్తున్న గవర్నరుజనరల్ మౌంటుబాటన్




బొంబాయి మేయరు, ఫిరోజుషామెహతా వనంలో మౌంటుబాటన్ దంపతులకు విందొనరించిన దృశ్యం. లార్డుమౌంటు బాటన్, సర్ జాన్ కాల్విల్లి, మౌంటుబాటన్ సతీమణి, కాల్విల్లి సతీమణి, సభావాలా దంపతులు, మొదలైనవారు చిత్రంలో ఉన్నారు



చెంబూర్ కాందిశీకుల విడిదికి మౌంటుబాటన్ సతీమణి రాక

శ్రీ డి. డి. గిల్డర్, యల్. యమ్. పటేల్‌గార్లతో మౌంటుబాటన్ సతీమణి చెంబూర్ కాందిశీకుల విడిదిని సందర్శించి నప్పటి దృశ్యాలు





Regd. No. M. 4479

1948 జనవరి 2-వ తేదీన

ఆంధ్రదేశమంతటా విడుదల

ఆడజన్మకు ఆదర్శం ఏమిటి?

ఆశామోహాలతో అల్లిబిల్లి గొన్న ఆలితనమేనా?

కాదు——

మహనీయదయా మహితమూ — సేవాశీలమైన మాతృత్వమే అని పార్వతీ పరమేశ్వరుల ఆదేశం — ఆ విధానానికి చూడండి!



భరణీ వారి

రత్నమాల

దర్శకుడు:-రామకృష్ణ.

భానుమతి, డాక్టరు సుబ్బారావు, సి. యస్. ఆర్, నాగేశ్వరరావు, హేమలత, ఆరణి,సూర్యనారాయణ, రాఘవరావు, బేబి సుమిత్ర, సీతారాం, రామనాథశాస్త్రి, తదితరులు.

బెజవాడ, రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం, మచిలీపట్నం, తెనాలి, గుంటూరు, ఏలూరు, కర్నూలు, పట్టణములలో ఒకేనాడు విడుదల.

రచన :	సంగీతం :	స్టూడియో :
సముద్రాల.	సుబ్బరామన్.	న్యూటోన్.

నిర్మాతలు :— భరణీపిక్చర్సు, మద్రాసు 17.

పూర్ణా పిక్చర్సువారి రిలీజు.

....పొంగలికి విడుదల.....



ఆంధ్ర, రాయలసీమ, నైజాము డొమినియనులకు సబ్ డిస్ట్రిబ్యూటర్సు :
చమరియా టాకీ డిస్ట్రిబ్యూటర్సు, బెజవాడ.

కర్త: కళాప్రపూర్ణ

కీ॥ శే॥ కాశీనాధుని నాగేశ్వరరావుగారి

ఉత్కృష్టరచనలు

ఆంధ్రవాఙ్మయ చరిత్ర

నరికొత్తపద్ధతిని, సంగ్రహరూపంలో నడిచిన సమగ్రసమీక్ష.
వెయ్యేండ్ల వాఙ్మయ చరిత్రకు విశుద్ధదర్పణం.
పాతచరిత్రల నన్నిటిని అవలోడనచేసి, సమన్వయించి క్రోడీకరించిన సిసలయిన చరిత్ర.
శాసనాలలోనూ వాటిలోనూ అవ్యక్తస్వరూపంలో ఉండి ఉండి, నన్నయ ధర్మమా అని ఒక్క ఊపున దివ్యాకారంతో బైటపడి, నానాటికి నవనవో జ్వలంగా వికసించిన మన వాఙ్మయం పోయిన పలుపోకడలను పోడిమితో చూపెట్టజాలిన ఉత్తమగ్రంథము.

వెల రు 2-0-0లు, తపాలాఖర్చు ప్రత్యేకము.

ఆంధ్రగ్రంథమాల,

పోస్టుబాక్సు 212, మదరాసు

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., G. T. Madras.
Q. H. M. S. No. 857—10,000 Copies.